
బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జపాన్ రాయబారి సుజుకి హిరోషి.


సంపుటి 07, సంచిక: 193 | శుక్రవారం | 14-06-2024 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00


## ‘మహిళాశక్తి క్యాంటీన్ సర్వీస్’లు

**రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు సిఎస్ శాంతి కుమారి వెల్లడి**



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో ‘మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్’లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నిర్వహించారు. సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే ‘ అన్న క్యాంటీన్’ల పేరుతో కేరళలోనూ, తరువాయి 2లో

## ‘బడ్జెట్’ కసరత్తు షురూ

**ఈనెల 18 నుంచి శాఖల వారీగా సమీక్షలు**

**కేంద్రం కేటాయింపుల ఆధారంగానే తెలంగాణ బడ్జెట్**

**జులై చివరి వారంలో ‘అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ?**



ప్రజాపక్షం/హైదరాబాద్:

పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పనపై ఆర్థిక శాఖ కసరత్తు మొదలు పెట్టింది. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను మొదటిసారి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కూర్పుపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. కేంద్ర ప్రభుత్వ పూర్తి స్థాయి బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నిధులు, కేటాయింపుల ఆధారంగా ‘వాస్తవిక బడ్జెట్’ను రూపకల్పన చేయాలని ఆర్థిక శాఖ భావిస్తోంది. దీనికి సంబంధించి ఇది వరకే కొందరు ఆర్థిక నిపుణులతో చర్చించినట్లు తెలిసింది. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా ఈనెల 18 నుంచి ఆయా శాఖల వారిగా సమీక్ష సమావేశాలను నిర్వహించనున్నారు. శాఖల వారిగా కేటాయింపులు, ప్రభుత్వ ప్రధాన్యతలు, నిధుల సమీకరణ, ఖర్చులకు సంబంధించి ప్రతిపాదిత అంశాలపై ఆర్థిక శాఖ సమీక్ష సమావేశాలను నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సమీక్ష సమావేశాలను ప్రారంభించ నున్నారు. దీనికి తరువాయి 2లో

# 1.20 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు

**పంద్రాగష్టునాటికి అందిస్తాం : మంత్రి భట్టి విక్రమార్క**

సీతారామ పేరిట రీడిజైన్ చేసి ప్రజాధనం దుర్వినియోగం చేసిన కెసిఆర్

రూ.9వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకి కూడా నీళ్ళివ్వలే

ఏన్కూరు లింక్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా నామకరణం

ఇరిగేషన్ సెక్టార్‌ను నాశనం చేసిన కెసిఆర్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అక్రమాలు వెలికితీయాలి : కూనంనేని



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం

పంద్రాగష్టు నాటికి రూ.1లక్ష 20వేల ఎకరాలకు గోదావరి జలాలు అందిస్తామని డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా గురువారం గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులు, పరిస్థితులు, స్థితిగతులను పరిశీలించేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సీతారామ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగారిపల్లి గోదావరి నది వద్ద ఎర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న వారికి జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా తో పాటు, ఎస్‌పి రోహిత్ రాజ్ ఎంఎల్ఏలు పాయం వెంకటేశ్వర్లు, డా.తెల్లం వెంకట్రావు, కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిజి కొత్తూరు వద్ద ఉన్న పంపుహౌస్ వద్దకు చేరుకుని పనులను పరిశీలించి, పూజలు చేసిన భట్టి విద్యుత్ సరఫారను ప్రారంభించారు. అనంతరం కాలువ పనులను, ఫేస్–1,ఫేస్–2, ఫేస్–3 పనులను పరిశీలించారు. ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. కేవలం రూ.2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టులుగా రీ డిజైన్ చేసి రూ.20 వేల కోట్లకు పెంచి గత ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ధ కాలంలో రూ.9వేల కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం ఒక్క ఎకరాకు తరువాయి 2లో

## గొర్రెల కుంభకోణంపై ఇడి విచారణ

**వివరాలు ఇవ్వాలంటూ టిఎస్ఎస్‌జిడిసిఎఫ్ఎల్ ఎండికి లేఖ**

**త్వరలో ఇడి అరెస్టుల పర్వం**



ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ‘గొర్రెల పంపిణీ పథకం’లో భారీ కుంభకోణం జరిగిందని దానిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణ ప్రారంభించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ (టిఎస్ఎస్‌జిడిసిఎఫ్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) హైదరాబాద్ జోనల్ అధికారి మాగిమాయి ఆరోకియరాజ్ ఎలేఖ రాశారు. గొర్రెల పెంపకం అభివృద్ధి పథకం కింద జరిగిన అవకతవకలపై మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) 2002 చట్టం కింద తాము ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. ఈ కేసును ప్రస్తుతం ఎసిబి అధికారులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ కుంభకోణంలో సుమారు రూ.700 కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు ఎసిబి దర్యాప్తులో తేలింది. దీంతో ఇడి ఈ కేసుపై ఫోకస్ పెట్టింది. రెండు కోట్లకు మించి అవకతవకలు జరిగితే ఇడి పరిధిలోకి కేసు వస్తుందని, గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరగడంతో ఇడి ఈ కేసును దర్యాప్తు చేపట్టాలని తరువాయి 2లో

## వారం రోజుల్లో పనులు పూర్తి

**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై నిర్మాణ సంస్థలకు ప్రభుత్వం ఆదేశం**



ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద పాడైన వాటి నిర్మాణ మరమ్మతు పనులు వారం రోజుల్లోనే పూర్తి చే యాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు నిర్మాణ సంస్థలైన ఎల్ అండ్ టి, నవయుగ సంస్థల ప్రతినిధులతో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధియకారులు, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ వర్గాలు తరుచూ చర్చలు జ రుపుతూ వస్తున్నాయి. 20 రోజులు గా పనులు ఆరంభించినా పనులు వేగంగా సాగడం లేదన్న సమాచారం నేపథ్యంలో ఆయ సంస్థలకు వారం రోజుల డెడ్ లైన్ విధించా రు. కనీసం వారం రోజుల్లో పనులు పూర్తి కాక పోయినా పది రోజుల్లోనైనా అవుతాయన్న అంచనాలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే మేడిగడ్డ వద్ద నిర్మాణ పనులు ప్రారంభమై 20 రోజులు కావస్తోంది. ఈ పను లు పూర్తి చేయడానికి మరో నెల రోజులు సమయం తీసుకునే పరిస్థితి ఉన్న క్రమంలో పనులు వేగవంతం చేయించాలని ఇరిగేషన్ శాఖ భావిస్తోంది. కాగా మేడిగడ్డ వద్ద నాలుగు గేట్లు ఎత్తి వేసిన ఇరిగేషన్ శాఖ అధికారులు నేడో రోపో మరో నాలుగు గేట్లు అంటే మొత్తం 8 గేట్లను ఎత్తి వేయనున్నారు. వ ర్షాలంటూ వస్తే మళ్లీ మూస్తారా? లేదా ఇలాగే ఇంచుతారా? అని అటు రైతాంగం ఆశగా నిరీక్షిస్తోం ది. అటు సుందిళ్ల బ్యారేజీ వద్ద కూడా పనులు నిదానంగా సాగుతున్న విషయాన్ని ఇరిగేషన్ అధికారులు రాష్ట్ర మంత్రులకు తెలియజేయడంతో ఇటీవల ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు బ్యారేజీ సందర్శన కార్యక్రమం పెట్టుకుని నిర్మాణ సంస్థలపై ఒత్తిడి తెస్తున్నారు. ఏతా వాతా పనులు వారం తరువాయి 2లో

## 15 రోజుల్లోపు మధ్యంతర నివేదిక ఇవ్వాలి

**హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచన**



ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం అవక తవకలపై కమిషన్ మరింత వేగంగా ముందుకు సాగుతోంది. ప్రతి రోజూ కనీసం రెండు నుంచి మూడు అంశాల వారీగా విచారణ జరుపుతోంది. నిన్న, మొన్న 20 మందితో సమావేశమైన కాళేశ్వరం కమిషన్ ఆ మూడు బ్యారేజీలకు సంబంధించి సమాచారం తెలుసుకున్న జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కమిషన్ గురువారం కాళేశ్వరం హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లను పిలిపించుకుని సమావేశం అయ్యింది. రెండు వారాల లోపునే మధ్యంతర నివేదికను ఇవ్వాలని వీలైతే సాధ్యమైనంత త్వరగానే పూర్తిస్థాయి నివేదికను అందించాలని ఈ రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. కాగా నేడు శుక్రవారం మరికొంతమంది అధికారులను, ఇతర వ్యక్తులను కమిషన్ చీఫ్ పినాకి చంద్ర ఘోష్ విచారణకు పిలిపించనున్నారు. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ దాఖలు చేయాలని నిపుణుల కమిటిలకు కాలేశ్వరం కమిషన్ సూచించింది. ప్రస్తుతం కాళేశ్వరంలో జరుగుతున్న పనులను త్వరలోనే జస్టిస్ చంద్ర ఘోష్ కమిషన్ మరోసారి ఆకస్మికంగా క్షేత్రస్థాయి సందర్శన చేసి జరుగుతున్న పనులను పరిశీలించనుంది. ఈ పనులు కూడా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తెలిపినట్లుగానే చేస్తోందా? లేదా అన్నది క్షేత్రస్థాయి సందర్శనలో తేటతెల్లం కానుంది. ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిగడ్డను సంప్రదించినట్లుగానే కాళేశ్వరం కమిషన్ చీఫ్ పిసి ఘోష్ నేతృత్వంలో అక్కడ సందర్శించి ఎల్ అండ్ టి, ఇతర అధికారులను మరో దఫా కలువనుంది. తద్వారా అక్కడ జరుగుతున్న పనుల్లో పురోగతి వచ్చే అవకాశం ఉంటుందన తరువాయి 2లో

# నీట్–యుజి గ్రేస్ మార్కులు రద్దు

**1,563 మంది విద్యార్థులకు 23న మళ్ళీ పరీక్ష**

**30న ఫలితాలు, జులై 6న యథాతథంగా కౌన్సెలింగ్**

**సుప్రీంకు చెప్పిన కేంద్ర ప్రభుత్వం**




**న్యూఢిల్లీ :** నీట్–యుజి పరీక్షలలో 1,563 మంది అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులు ఉపసంహరిస్తామని, ఆ విద్యార్థులకు ఈ నెల 23న తిరిగి పరీక్ష రాసే అవకాశం ఇస్తామని, ఈ ఫలితాలను వారం రోజుల్లోనే జూన్ 30న ప్రకటిస్తామనీ కేంద్ర ప్రభుత్వం గురువారంనాడు సుప్రీం కోర్టుకు తెలియజేసింది. అదేవిధంగా ఎంబిబిస్, బిడిఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్ణీత ప్రకారం జూలై 6వ తేదీన ప్రారంభం అవుతుందనీ కోర్టుకు చెప్పింది. ఒకవేళ తిరిగి ఈ పరీక్షకు హాజరు కాకూడదని సంబంధిత విద్యార్థులు భావించినట్లయితే గ్రేసు మార్కులు లేకుండా మే 5 తేదీన రాసిన పరీక్షలో వారికి స్వతహాగా వచ్చిన మార్కులతోనే ఫలితాలు వెల్లడి అవుతాయనీ, తిరిగి పరీక్ష రాసిన విద్యార్థులకు తాజా మార్కులే నిర్ణయిస్తామనీ, మే 5 నాటి పరీక్షలో మార్కులు పరిగణనలో ఉండవని కూడా కోర్టుకు తెలియజేసింది. నీట్–యుజిలో అవకతవకలు జరిగాయన్న విషయంపై వారం రోజుల క్రితం కేంద్ర విద్యాశాఖ నియమించిన నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎంబిబిఎస్, బిడిఎస్, తదితర కోర్సుల్లో ప్రవేశాలకు వీలుగా జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయనీ, గ్రేస్ మార్కులవల్ల ఇతర విద్యార్థులకు ప్రవేశాల్లో అన్యాయం జరుగుతుందనీ పేర్కొంటూ కేసు దాఖలు కావడంతో సుప్రీం కోర్టు కేంద్రానికీ, నేషనల్ టెస్టింగ్ ఏజన్సీకి సంజాయిషీ నోటీసులు జారీ చేసింది. కేంద్ర విద్యాశాఖ దీనిపై నియమించిన కమిటీ కూడా నివేదిక ఇచ్చింది.వారంరోజుల్లో విచారణ పూర్తి కావడంతో ఆ నివేదికతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన వేసవికాల ధర్మాసనానికి తన సంజాయిషీని లిఖితపూర్వకంగా తెలియజేసింది. నిర్ణీత ప్రకారం నీట్ యుజి–2024 ప్రవేశాలకు కౌన్సిలింగ్ జులై 6వ తేదీ నుండి ప్రారంభం కానున్నది. ఐతే ఈ ప్రవేశాలను నిలిపివేయాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ఇప్పటికే నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. కాగా గ్రేసు మార్కులు రద్దు చేయాలని, ఆ విద్యార్థులకు తిరిగి పరీక్ష రాసుకునే అవకాశం ఇవ్వాలనీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో న్యాయబద్ధమైనదీ, తరువాయి 3లో

## నీట్‌పై యావత్ భారత్ ఆగ్రహం

**పార్లమెంట్‌లో ప్రతిధ్వనిస్తుంది**

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలి : కాంగ్రెస్**



న్యూఢిల్లీ : నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ మరోసారి డిమాడ్ చేసింది. ఈ అంశంపై యావత్ భారత్ తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతుందని, పార్లమెంట్‌లో కూడా ప్రతిధ్వనిస్తుందని పేర్కొంది. అదే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. నీట్ పరీక్షపై విచారణ జరిపించాలన్న డిమాండ్‌పై బిజెపి ప్రభుత్వ వైఖరి బాధ్యాతారహితంగా ఉందని దుయ్యబట్టింది. గత పదేళ్లల్లో మోదీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీకేజీల ద్వారా కోట్లాది మంది యువత భవిష్యత్తును నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. నీట్ పరీక్షలో గ్రేస్ మార్కుల్లు ఒక్కటే సమస్యకాదన్నారు. రిగ్గింగ్, పేపర్ లీక్, అవినీతి కూడా జరిగిందని ఖర్గే తరువాయి 3లో

## గోడ కూలి ముగ్గురు మృతి



ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం

నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలి ముగ్గురు కూలీలు మృతి చెందగా, మరొక్కరికి తీవ్ర గాయాలైన ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో ప్రహరీ గోడ కూలి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలానికి చెందిన ముగ్గురు కూలీలు మృతి చెందారు. మృతి చెందిన వారిలో శంకర్, హన్మంతు, పోషన్నలుగా గుర్తించారు. కూలీలు సెల్లార్‌లోని ఫిల్లర్ నిర్మాణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో మృత దేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతుల బంధువులు ఆందోళన చేపట్టి అంబులెన్స్‌ను అడ్డుకున్నారు. సంఘటలన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తరువాయి 2లో

# ఏపిలో మెగా డిఎస్‌సి

- 16,347 పోస్టుల దస్త్రంపై సిఎం చంద్రబాబు తొలి సంతకం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలి సంతకం
- జులై నుంచి పెన్షన్లు రూ.4 వేలకు పెంపు
- అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- నైపుణ్యగణన ప్రారంభం
- బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు హామీలపై సంతకాలు



**అమరావతి:** ఎన్నికల హామీల్లో భాగంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారు. కేసరపల్లిలో ప్రజల సమక్షంలో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు...గురువారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో సతీమణి భువనేశ్వరితో కలిసి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు మొత్తం 5 హామీలకు సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేశారు. వాటిలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈ పోస్టులు కేటగిరీల వారీగా ఎస్‌జీటీ 6,371, పీఈటీ 132, స్కూల్ అసిస్టెంట్స్ 7725, టీజీటీ 1781, తరువాయి 2లో

### ‘భూరక్షణ’ రద్దు హర్షణీయం

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి భూరక్షణ పథకాన్ని పాతరేసిన కొత్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడుకు అభినందనలు అని సిపిఐ జాతీ య కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. ‘నా భూమిపై నీ ఫొటో ఏంటని’ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులంతా నిరసన చేసినా జగన్ ఖాతరు చేయలేదన్నారు. చివరికి చంద్రబాబు చేతులతోనే జగన్ జి.ఓ నరకబడిందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన అన్నారు.

## ప్రభుత్వ విధానమేమిటి?

**విద్యార్థి సర్టిఫికెట్లలో కుల, మత ప్రస్తావన లేకుండా రికార్డులు రూపొందించే అంశంపై హైకోర్టు ప్రశ్న**

**హైదరాబాద్ :** పాఠశాల అడ్మిషన్, బదిలీ సర్టిఫికేట్లలో కుల, మత ప్రస్తావన లేకుండా రికార్డులు రూపొందించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ విధానమేమిటో తెలియజేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌంటరు దాఖలుకు మరోసారి గడువు కోరరాదని స్పష్టం చేసింది. మూడు వారాల్లో ఇందుకు సంబంధించిన కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను జులై 2వ తేదీకి వాయిదా వేసింది. పాఠశాల అడ్మిషన్, బదిలీ సర్టిఫికేట్లలో తల్లిదండ్రుల కులం, మతం పేర్కొనాలన్న నిబంధనను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డీవీ రామకృష్ణ మరొకరు 2017లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేయడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె. అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ఇప్పటికే కేంద్రం కౌంటరు దాఖలు చేస్తూ జనాభా గణన సమయంలో కులమతాల వారీగా సేకరించిన గణాంకాలు నిత్యజీవితంలోగానీ, పాఠశాల రికార్డుల్లోగానీ ఎందుకు ఉపయోగపడవని పేర్కొంది. అయితే వాటిని ఉంచాలా లేదా

## కాంగోలో బోటుబోల్తా : 80 మంది మృతి



కిన్సాసా : ఆఫ్రికాదేశం డిఆర్ కాంగో నదిలో పడవ మునిగిపోవడంతో 80 మంది దుర్మరణం చెందారు. ఈ పడవ కిక్కిరిన ప్రయాణికులతో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. కాగో ప్రధానమంత్రిగా తొలి మహిళ సుమిన్వ బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సందడికి ముందుగానే కాంగో మాయిడోంబే రాష్ట్రం ముషై నగరానికి 70 కి.మీ దూరంలో ఉన్న క్వా నదిలో ఈ పడవ ప్రమాదం జరిగింది. పడవలో 275 మంది ప్రయాణిస్తున్నారు. పలువురిని రక్షించి ఆసుపత్రికి తరలించగా, మరో 170 మంది ప్రయాణికులు ఈదుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈ దుర్ఘటన గురించి దేశాధ్యక్షుడు షిసెఖెడి స్వయంగా ప్రకటన చేశారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు ప్రకటించారు. ఈ విధమైన దురదృష్టకర సంఘటనలు భవిష్యత్‌లో తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా దర్యాప్తు అనంతరం ఒక నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాలకు ఆయన తీవ్ర సంతాపం తెలియజేశారు. మృతుల కుంటుంబాలకు తగిన సలహా, సహాయం చేయాలని ఆదేశించారు. రాత్రిపూట చీకట్లో పడవ ప్రయాణం కారణంగానే ఈ ఘటన జరిగిందని మాయిడోంబే రాష్ట్ర గవర్నర్ రిటా బోలా దులా ఒక ప్రకటనలో తెలియజేశారు. డిఆర్ కాంగోలో ఈ విధంగా అత్యంత విషాదకరమైన ఘటనలు జరగడం సర్వసాధారణంగా మారిపోయింది.

## నేటి నుండే హాజ్ సందడి



మక్కా : ముస్లింలకు అతి పవిత్రమైన హాజ్ యాత్ర సందడి శుక్రవారం నుండి ప్రారంభం అవుతున్నది. చంద్ర దర్శనం ప్రాతిపదికపై ఈ ఏడాది ఈద్ అల్ అధాను ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నారు. ముస్లింలు జీవితంలో ఒక్కసారైనా మక్కాకు వెళ్ళి తమ పాపాలకు పరిహారం చేసుకుని దైవానికి దగ్గర కావాలని తహతహలాడుతూ ఉంటారు. ఏటా హాజ్ యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఒకవైపు ఇజ్రాయిల్‌లో భీకర యుద్ధం కొత్త కొత్త పరిణామాలతో మలుపు తీసుకుంటున్న తరుణంలో ప్రతి సంవత్సరం జరిగే ఈ పవిత్రమైన హాజ్ యాత్ర యథాతథంగా ప్రారంభం అవుతున్నది. ప్రతి సంవత్సరం హాజ్ సందడి పది నుండి 12 రోజులు ముందుగా ప్రారంభం అవుతుంది. రాబోయే 31 సంవత్సరాలకుగాను హాజ్ యాత్ర సందడి ఏటా ఏ ఏ తేదీలలో ప్రారంభం అవుతుందనే క్యాలండర్‌ను ముందుగానే సిద్ధం చేసి విడుదల చేశారు. దీని ప్రకారం 2025 జూన్ 4 న హాజ్ సందడి ప్రారంభం అవుతుంది. 2026 మే 25, 2027 లో మే 14 న, 2028 లో మే 3 2029 ఏప్రిల్ 22, 2030లో ఏప్రిల్ 11 న హాజ్ సందడి మొదలవుతుంది. ఈ వరుసలో 2055లో హాజ్ సందడి జులై 5 న ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది 16న వచ్చిన ఈద్ అల్ అధా పర్వదినం ముస్లింలకు రెండవ అతి పెద్ద పండుగ. గత ఏడాది హాజ్‌ను సందర్శించిన 10.85 లక్షలమంది యాత్రికుల్లో 90 శాతం మంది విదేశీయులే కాగా, 1.84 లక్షలమంది సౌదీ అరేబియా వాసులు. ఆసియా దేశాల నుండి 10.05 లక్షలమంది (57 శాతం) హాజ్ యాత్ర చేయగా, ఆరబ్ దేశాల నుండి 3.46 లక్షల మంది, ఆఫ్రికా దేశాల నుండి 2.22 లక్షలమంది, యూరప్ నుండి 28,801 మంది 2023లో హాజ్ యాత్ర చేశారు.

# సంపద సృష్టే లక్ష్యం: లేబర్‌పార్టీ మేనిఫెస్టో



పన్నుభారాలుండవ్,బ్రిటన్‌ను పునర్నిర్మిస్తాం




లండన్ : బ్రిటన్ మూల మూల ప్రాంతాలలోనూ సంపద సృష్టిస్తామనీ లేబర్‌పార్టీ ప్రజలకు భరోసా ఇచ్చింది. జూలై 4వ తేదీ బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా లేబర్‌పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల చేసింది. ''మహోన్నతమైన లక్ష్యాలతో బ్రిటన్‌ను పునర్నిర్మిస్తాం'' అనే నినాదంతో మాంఛెస్టర్‌లో గురువారం ఉదయం లేబర్ పార్టీ 2024–ఎన్నికల ప్రణాళిక విడుదల కార్యక్రమంలో లేబర్‌పార్టీ అధినేత కైర్ స్టార్‌మర్ ప్రకటించారు. వ్యాపార అనుకూల, కార్మిక అనుకకూల, సంపదసృష్టి అనుకూల విధానాలతో పరిపాలన సాగిస్తామన్నారు. బ్రిటన్ మారు మూల మూలలా సంపద పెంచుతామని స్టార్‌మర్ ప్రజలకు హామీ ఇచ్చారు. 16,17 వయసు వారికి అన్ని రకాల ఎన్నికల్లోనూ ఓటు హక్కు కల్పిస్తామని ప్రకటించారు. ''మేం నటించడంలేదు. పన్నులు వసూలు చేస్తాం, అభివృద్ధి చేస్తాం, సంపద సృష్టిస్తాం'' అన్నారాయన. ''మన ఆర్థిక వ్యవస్థ కుంటుబడింది, కన్జర్వేటివ్‌పార్టీ పరిపాలనలో అనేక సంవత్సరాలుగా మంచానపడిన మన ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలు ఎక్కించాలంటే సంపద సృష్టించాలి, తిరిగి జవసత్వాలు కల్పించాలి, దేశంలో ఆర్థిక సంక్షోభానికి కారణం టోరీల పరిపాలనే'' అని ఎన్నికల ప్రణాళిక విడుదల సందర్భంగా చెప్పారు. నేషనల్ వెల్త్ ఫండ్, గ్రేట్ బ్రిటిష్ ఎనర్జీనీ సృష్టిస్తామని, కొత్తగా 15 ఇళ్ళు నిర్మిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. వర్కింగ్ పీపుల్‌కు పన్నుల భారం ఉండదని ఆయన భరోసా ఇచ్చారు. ఆదాయపన్ను, వ్యాట్, ఇన్సూ్యరెన్సు భారాలు వారిపై ఉండబోవని వరాలు కురిపించారు. నేషనల్ హెల్త్ సర్వీసెస్‌ను మెరుగుపరుస్తామని, వెయిటింగ్ లిస్టును తగ్గిస్తామని, వారానికి 40,000 కొత్త అప్పాయింట్‌మెంట్లు వచ్చేట్లు చూస్తామనీ, 6,500 మంది టీచర్లను హైర్ చేస్తామనీ, అసాంఘికశక్తులను అణచివేస్తామని హామీలు ఇచ్చారు. ఐతే ఆయన ప్రసంగిస్తుండగా పర్యావరణ ప్రేమికులు కొందరు ఆయనను గేలిచేయడం ప్రారంభించారు. ఐతే వారి అపోహలు తొలగించేందుకు స్టార్‌మర్ తనదైన శైలిలో సమాధానం చెప్పారు.

**డి–డే తప్పిదంపై నన్ను క్షమించండి**
**రిషి సునాక్ వేడుకోలు**

సమస్యల సునామీలో చిక్కుకున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ బుధవారం రాత్రి జరిగిన టీవీ ఛానల్ డిబేట్‌లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ఎంతో ప్రయత్నించారు. ఐతే ప్రేక్షకుల నుండి రిషి సునాక్ చాలా కఠినమైన ప్రశ్నలు ఎదుర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, నేషనల్ హెల్ స్కీమ్, జీవన వ్యయాల పెరుగుదల, పన్నులు, విదేశీ వలసలు, వీసా ఆమోదాలు వంటి అంశాలపై సంక్లిష్టమైన ప్రశ్నలు రిషి సునాక్‌కు ఎదురయ్యాయి. డి–డే రోజు ఎక్కువ సమయం నార్మండీలో గడపకుండా వెంటనే వచ్చేయడం తన తప్పిదమేననీ, జాతి ప్రజలు తనను క్షమించాలనీ ఆయన బహిరంగంగా వేడుకున్నారు.




దేశప్రజలకు క్షమాపణలు చెప్పారు. జూన్ 6న నార్మం డీ ఘట్టం రెండవ ప్రపంచ యుద్ధపు అతిపెద్ద పరిణామం. 'ఫ్రాన్స్ విముక్తి' జరగడానికి ముందుగా లక్షన్నరమంది సైన్యాన్ని మోహరించి యుద్ధానికి దిగడం, సైన్యం ప్రాణత్యాగాలు, ఫ్రాన్స్ విముక్తి ఘట్టం రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రకూటమి గెలుపునకు బాటలు వేయడం వంటి వాటికి కారణమైన జూన్ 6న 80వ సంస్మరణ దినంనాడు యూరప్, అమెరికా నాయకులు అందరూ అక్కడ గుమిగూడారు. రిషి సునాక్ అక్కడ ఎక్కువ సమయం గడపకుండా వెళ్ళిపోవడంతో బ్రిటన్ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. సార్వత్రిక ఎన్నికల వేళ సునాక్ మెడకు ఇది మరో పెద్ద సమస్యగా చుట్టుకుంది.

**జులై 24 నుండి రువాండా**
**అక్రమ వలస ప్రజలు వెనక్కి**

యూరప్‌లో అతిపెద్ద సమస్యగామారిన అక్రమ వలసల నివారణ ప్రస్తుతం బ్రిటన్ ఎన్నికల్లో ప్రధానాంశంగా తెరమీదకు రావడంతో ప్రధానమంత్రి రిషి సునాక్ రువాండా ప్రణాళికకు తేదీ ఖరారు చేశారు. బ్రిటన్‌లోకి అక్రమంగా ప్రవేశించిన రువాండా ప్రజలను వెనక్కు తీసుకువెళ్ళి దిగబెట్టేందుకు మొదటి విమానం పార్లమెంటు ఎన్నికలు పూర్తయిన మూడు వారాల తర్వాత జులై 24న బయలుదేరుతుంది.ఎన్నికల వేళ ఈ తేదీని ఆయన ఖరారు చేశారు. ఏటా వేలాదిమంది ప్రజలు ప్రధానంగా సెంట్రల్ ఆఫ్రికా దేశం రువాండా నుండి సముద్రమార్గంలో అక్రమంగా బ్రిటన్‌లోకి ప్రవేశిస్తున్నారు. వీరిని వెనక్కు పంపేందుకు 2022లో ఖరారైన ప్రణాళికపై రెండుళ్ళుగా చర్చలతో వాయిదాలు పడుతున్నాయి.

## తోటి విమాన ప్రయాణికులపై హాలీడే మేకర్ దాడి




గ్లాస్గో : విమానంలో ఒక హాలిడే మేకర్ తోటి ప్రయాణికులపై దాడి చేయడంతో వారంతా భయభ్రాంతులకు గురయ్యారు. గ్లాస్గో నుండి బుధవారం సాయంత్రం బయలుదేరి విమానంలో కొద్ది సేపటికే మద్యం మత్తులో ఉన్న పర్యాటకుడు ఒకరు శరీరంపై నిక్కరు తప్ప ఎలాంటి ఆచ్ఛాదనా లేకుండా హడావుడి చేశాడు. తోటి ప్రయాణికులపై దాడి చేశాడు. దీంతో విమాన సిబ్బంది అప్రమత్తమై అతడిని కొట్టి కూర్చోబెట్టి సీటు బెల్టుతో కాళ్ళూ చేతులూ కట్టేసి కూర్చోబెట్టారు. ఈ ఘటనతో పైలట్లు విమానాన్ని ఐర్లాండ్‌కు తరలించి అక్కడే షాన్నన్ విమానాశ్రయంలో దించి ఆ ప్రయాణికుణ్ణి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఇటీవల విమానాల్లో ఇలాంటి ఘటనలు సర్వసాధారణంగా మారిపోవడంతో యూరప్‌లో కొత్త నిబంధనలు అమలులోకి తీసుకురావాలని విమానయాన సంస్థలు, ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయి. గర్దా కౌంటీ అధికారులు క్రిమినల్ చట్టం కింద అతడిపై కేసు నమోదు చేశారు.

## ఆర్మేనియాలో వేలాదిమంది నిరసన ప్రదర్శన : హింస



యెరెవాన్ : పశ్చిమ ఆసియా దేశం ఆర్మేనియాలో పార్లమెంటు వెలుపల గురువారం నాడు వేలాదిమంది నిరసన ప్రదర్శన జరిపారు. పోలీసులు వారిపైదాడి చేశారు. దీంతో ఘర్షణ చెలరేగి ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘర్షణలో 79 మంది ప్రదర్శకులు తీవ్రంగా గాయపడగా, 17 మంది పోలీసు అధికకారులుకూడా గాయపడ్డారు. ఈ ఘటనలో 98 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆర్మేనియా దేశ అధీనంలో ఉన్న బాకు భూభాగాన్ని పొరుగున దాయాది దేశం ఆజర్‌బైజాన్‌కు ఇచ్చేందుకు పార్లమెంటు తీర్మానానికి సిద్ధపడింది. 1990 నుండి బాకు భూభాగం ఆర్మేనియా అధీనంలోనే ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు లోపల ఆర్మేనియా ప్రధామంత్రి నికోల్ పషిన్యాన్ ప్రతిపక్షాలు ఈ సమస్యపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుండగా వెలుపల లాదిమంది నిరసన ప్రదర్శన జరిపారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో హింస చెలరేగింది. కొద్ది నెలలుగా బాకు భూభాగాన్ని అజర్‌బైజాన్‌కు అప్పగించే విషయంపై దేశంలో ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతున్నారు. అజర్‌బైజాన్‌తో శాంతి ఒప్పందం కుదిరేందుకు సర్వం సిద్ధమైందనీ, ఐతే తాము బాకు భూభాగాన్ని అప్పగించేందుకు ఇష్టపడటం ప్రధానమంత్రి చెబుతున్న మాటలకు విశ్వసనీయత లేకపోవడంతో ప్రజలు కొద్ది రోజులుగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. నిరసన ప్రదర్శనలు ఆగకుండా కొనసాగుతున్నాయి.

### అర్జెంటైనాలో సంస్కరణలపై

## వామపక్షాల నిరసన ప్రదర్శన

ఘర్షణల్లో పలువురికి గాయాలు




బ్యూనోస్‌ఐర్స్ : అర్జెంటైనాలో ప్రభుత్వం ప్రజావ్యతిరేక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో ప్రజలు తిరగబడ్డారు. వేలాది మంది ప్రజలు దేశ పార్లమెంటు కాంగ్రెస్ ఎదుట గురువారంనాడు నిరసన ప్రదర్శన జరిపారు. వామపక్షాలు, కార్మిక సంఘాలు, సోషలిస్టులు ఈ మితవాద ఆర్థిక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన ప్రద్శన జరిపారు. లక్షలాదిమంది ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ఆర్థిక సంస్కరణలను పార్లమెంటులో ప్రభుత్వం అతిస్వల్ప ఓటు తేడాతో ఆమోదింకముందే పార్లమెంటు వెలుపల వేలాదిమంది ప్రజలు నిరసన ప్రదర్శన ప్రారంభించారు. ప్రదర్శకులు తీవ్ర ఆగ్రహంతో పెట్రోలు బాంబులు విసిరారు. దేశాధ్యక్షుడు జేవియర్ మిలై ప్రతిపాదించిన ఈ వివాదాస్పద ఆర్థిక ప్యాకేజీకి వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ ఘర్షణలో ఒకవైపు ప్రజలు, మరోవైపు ప్రభుత్వ పోలీసు విభాగం మోహరించడం, తదనంతర హింస ఆ ప్రాంతాన్ని యుద్ధ భూమిని తలపించింది. మితవాద ఆర్థిక విధానాలు అనుసరిస్తున్న దేశాధ్యక్షుడు మిలై పరిపాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయి. ద్రవ్యోల్బణం 300 శాతానికి పెరిగింది. దీంతో అర్జెంటైనాలో మెజారిటీ ప్రజలు పేదరికంలోకి దిగజారిపోయారు. ప్రస్తుతం ఎగువసభలో ఆమోదం పొందిన ఈ బిల్లు తర్వాత తుది దశలో దిగువసభకు త్వరలో ఆమోదానికి ఆనున్నది.

## ఎసిబికి చిక్కిన సిసిఎస్ సిఐ



ప్రజాపక్షం/హైదరాబాద్: ఒక విషయంలో నిందితుడికి సహకరించేందుకు నిందితుడి నుంచి రూ.3 లక్షల నగదు తీసుకుంటున్న సిసిఎస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఇఒడబ్యూ) టీమ్7 ఇన్‌స్పెక్టర్ చామకురి సుధాకర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బోయిన్‌పల్లికి చెందిన రంగస్వామిపై సిసిఎస్‌లో ఒక కేసు నమోదైంది. తనపై నమోదైన కేసు విషయంలో సహాయం చేసేందుకు రూ.5 లక్షల లంచం అడిగాడు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ అడిగాడు. ఈ క్రమంలోనే రంగస్వామి ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే రంగస్వామి నుంచి గురువారం ఇన్‌స్పెక్టర్ సుదాకర్‌కు తన కార్యాలయంలో రూ.3 లక్షలు నగదు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## 'మహిళాశక్తి క్యాంటీన్ సర్వీస్'లు

(మొదటి పేజీ తరువాయి)

అటు దీదీ కా రసోయ్ అనే పేరుతో పశ్చిమ బెంగాల్ లోనూ నడుస్తున్న క్యాంటీన్ ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎస్ వెల్లడించారు. ఈ క్యాంటీన్ ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ ను సి.ఎస్ ఆదేశించారు.

## ఇడి విచారణ (మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించింది. గొర్రెల పంపిణీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసిన గొర్రెల వివరాలు, లబ్ధిదారుల పేర్లు, వారి బ్యాంక్ ఖాతా వివరాలు వెంటనే పంపించాలని ఇడి కోరింది. జిల్లాల వారీగా ఈ పథకానికి ప్రభుత్వం సబ్సిడి వివరాలను సైతం అందించాలని ఆదేశించింది. లబ్ధిదారుల కోసం ఎవరెవరి వద్ద ఎనెన్ని గొర్రెలు ఏఏ ధరలకు ఖరీదు చేశారనే పూర్తి వివరాలను సైతం తెలపాలని కోరింది. అబ్దిదారులకు సంబంధించి వ్యక్తి పేరు, చిరునామా, సంప్రదింపు నంబర్లు, బ్యాంక్ ఖాతా నంబర్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ పేరు వివరాలను సైతం పంపాలని సూచించింది. జిల్లా వారీగా గొర్రెలను కొనుగోలు చేసిన విక్రేతల వివరాలు కూడా పంపాలన్నది. ఇందుకోసం సంప్రదింపులు జరిపిన వివరాలను కూడా తెలపాలన్నారు. లబ్ధిదారుల నుండి స్వీకరించిన నిధుల వివరాలు, లబ్ధిదారులకు గొర్రెలను రవాణా చేయడానికి ఎంపిక చేసిన రవాణా ఏజెన్సీల వివరాలతో పాటు ఆయా జిల్లాల్లో గొర్రెల రవాణా కోసం పేర్కొన్న రవాణా ఏజెన్సీలు ఉపయోగించిన వాహనాల వివరాలతో పాటు రవాణా సంస్థలకు చేసిన అన్ని చెల్లింపుల వివరాలు జిల్లా వారీగా సేకరించి పంపాలని కోరింది. గొర్రెల దాణా సరఫరాదారుల వివరాలు వారి బ్యాంక్ ఖాతాలు తెలపాలని ఇడి కోరింది. ఈ కుంభకోణంలో ఇడి పూర్తి దృష్టి పెట్టి వివరాలు సేకరిస్తుండడంతో పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నేతల్లో గుబులు రేపింది. ఈ కేసులో ఎసిబి అధికారులు ఇప్పటికే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వద్ద ఒఎస్‌డిగా పనిచేస్తున్న కల్యాణ్‌కుమార్‌తో పాటు పశుసంవర్ధక శాఖ సిఇఒ రాంచందర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులను ఎసిబి గుర్తించింది. తాజాగా ఇడి రంగంలోకి దిగడంతో ఎసిబి అరెస్టు చేసిన నిందితులను త్వరలో ఇడి అధికారులు కోర్టు అనుమతితో విచారణ చేపట్టనున్నారు.

## గోదావరి జలాలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా నీరందిం చలేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ఎన్ఎస్‌పిఎల్ కెనాల్‌కు లింకు చేసేందుకు 9కిమీ. ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్‌ను పూర్తి చేయడానికి రూ.72 కోట్లు మంజూరు చేశామన్నారు. పంపులు ట్రైల్ రన్ చేసేందుకు కావాల్సిన విద్యుత్ సరఫరా కోసం నిధులు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్కూర్ లింక్ కె నాల్‌ను రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తున్నామని వెల్లడించారు. సీతారామ ఎత్తిపోతల పథకం పుంపు హౌజ్ 1,2,3 సరఫరాప్యాకేజీ పనులనుత్వరితగతిన మొదలు పెడతామన్నారు.

ఇరిగేషన్ సెక్టార్‌ను సర్వనాశనం చేసిన కెసిఆర్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్‌ను గత ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వనాశనం చేసి రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టాన్ని తెచ్చిపెట్టారని సాగునీటి పారుదలశాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.90,4000 కోట్లు ఖర్చుపెట్టి కేవలం 9,30,00 ఎకరాలకు కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోనికి తెచ్చారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.27వేల కోట్లు ఖర్చుచేసిన గత పాలకులు ఒక్క ఎకరా కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. తక్కువ సమయం, తగిన ఖర్చుతో ఎక్కువ సమయంలో సాగునీరు ఇచ్చేందుకు ఇరిగేషన్ శాఖ ప్రణాళికలు తయారు చేసిందన్నారు. సీతారామా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కెనాల్ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు మేలు జరిగే విధంగా భారీ,మధ్య, చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తి చేసి తీరుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.




అక్రమాలు వెలికితీయాలి : ఎంఎల్ఏ కూనంనేని

సీతారామ ఎత్తిపోతల పథకం పనుల్లో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చాయని, ఆ అక్రమాలను ప్రభుత్వం వెలికి తీయాలని కొత్తగూడెం ఎంఎల్ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుమారు రూ.20 వేల కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని, ఇప్పటికే రూ.9 వేల కోట్లను ఖర్చు చేశారని చెప్పారు. ఇంత మొ త్తంలో డబ్బులు దారపోసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీ రందించలేదని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ని ర్మాణంతో పాటు ఖర్చులో అవకతవకలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోందని, ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గోదావరినదిపై అమ్మగాలిపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నప్పటికీఈ పథకం ద్వారా జిల్లాలోని భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, ఈ ప్రాంతం నీటిని తీసుకెళ్లి వేరే ప్రాంతాలను తడిపి సస్యశ్యాలమం చేస్తామంటే సరిపోదని, వెంటనే ప్రాజెక్టు డిజైన్ మార్చి అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎంఎల్ఏలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, డా.తెల్లం వెంకట్రావు, జారే ఆదిన్నారాయణ, మట్టా రాగమయి, తదితరులున్నారు.

## శాప్ ఎండీపై కోర్టు ధిక్కరణ కేసు

ప్రజాపక్షం/హైదరాబాద్: శాఖాపరమైన విచారణ పేరుతో 18 ఏళ్లుగా నిలిపివేసిన పెన్షన్ బకాయిలను చెల్లించాలనే గత ఉత్తర్వులను అమలు చేయలేదనే కోర్టుధిక్కరణ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును వాయిదా వేసింది.

స్పోర్ట్స్ అథారిటీ వీసీ, ఎండీ శైలజా రామయ్యర్ ఉద్యోగి శామీర్‌పేట చెందిన కె దొరారెడ్డి వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ జస్టిస్ ఎస్ నంద విచారణ పూర్తి చేశారు. గత 18 ఏండ్లగా పెన్షన్ బకాయిలను పిటిషనర్‌కు చెల్లించలేదని పిటిషనర్ లాయర్ చెప్పారు. గత ఏడాది హైకోర్టు ఆదేశించినా చెల్లించలేదన్నారు. దీనిపై శాప్ న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ ప్రభుత్వ ఉద్యోగి. పెన్షన్ను చెల్లించాల్సింది శాప్ కాదని చెప్పారు వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

### రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ నియామకంపై పిటిషన్

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. ఇదే వ్యవహారంపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలంది. హైకోర్టు న్యాయమూర్తిగా చేసిన వ్యక్తికి పరీక్ష అవసరంలేదని సుప్రీంకోర్టు చెప్పిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలంది.

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి పోస్టును భర్తీ చేయకపోవడంపై న్యాయవాది బగ్లేకర్ ఆకాష్‌కుమార్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## 'బడ్జెట్' కసరత్తు షురూ

(మొదటి పేజీ తరువాయి)

దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలుపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనుంది. వీటిని అమలుచేసే ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు జరిగేలా ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిసింది. ఆగస్టు 15వరకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చే స్తామని ఇది వర కే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దీనికి సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నారు. ఈ స్కీమును దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖ బడ్జెట్ ప్రతిపాదనలు ఉండనున్నాయి. కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలను నిర్వహించింది. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ట్‌కు బదులుగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాయి. కాగాఆగస్టు నుంచి మార్చి వరకు అవసరమైన నిధుల కేటాయింపు కోసం పూర్తిస్థాయి బడ్జెట్ అమల్లోకి రావాల్సి ఉంది. రైతుభరోసా,కౌలు రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం ఇలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యాక్రమాలు, పథఖాలకు బడ్జెట్‌లో కేటాయింపు చేయనున్నారు. కేంద్రం కేటాయింపుల ఆధారంగానే తెలంగాణ బడ్జెట్ ఈ నెల 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు, ప్రధాన్యతల ఆధారంగా ఆయా శాఖలకు ప్రతిపాదనలను రూపొందించాలని ఆర్థికశాఖ భావిస్తోంది. అయితే ఈ నెల 15లోపు వెబ్‌పోర్టల్‌లో ఆయా శాఖలు ప్రతిపాదనలు పొందపర్చాలని సూచించింది. జులై నెలాఖరు వరకు పూర్తి స్థాయి బడ్జెట్‌ను అమలులోనికి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగానే జులై చివరి వారంలో శాసనసభ బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు. 18 నుంచి శాఖల వారీగా సమీక్షలు: తొలుత వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల నుంచి ఆర్థిక శాఖ సమీక్ష సమావేశాలు ప్రారంభించనున్నది. ఈ నెల 18న వ్యవసాయ మార్కెటింగ్,సహకార శాఖలు, 21న రెవెన్యూ, పంచాయతీరాజ్, గృహనిర్మాణ, వైద్య శాఖలు, 22న ఆర్అండ్‌బి, ఐటి, పరిశ్రమలు, 26న నీటి పారుదల ,దేవాదాయ అటవీ శాఖ, 27న రవాణ బిసి సంక్షేమ, తదితర శాఖల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడిడ వద్ద ఉన్న ఆయా శాఖలపై ఈ నెల 28 నుంచి జులై 1 వరకు సమీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

## ఎపిలో మెగా డిఎస్‌సి (మొదటి పేజీ తరువాయి)

పీజీటీ 286, ప్రిన్సిపల్స్ 52 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్‌పై రెండో సంతకం చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 సంవత్సరాలకే సామాజిక పింఛన్లు నెలకు రూ.4 వేలకు పెంచుతామని చెప్పిన హామీ అమలుకు సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం పెట్టారు. ప్రస్తుతం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు 3 వేలు పెన్షన్ చెల్లిస్తున్నారు. వికలాంగులకు రూ.3,500 ఇస్తున్నారు. ఎన్నికల సందర్భంగా...టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నెల నుంచే 4 వేలు చెల్లిస్తామని, జులైలో 4వేలతో మూడు నెలల బకాయి కలిపి మొత్తం రూ.7 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగులకు నెలకు 6 వేలు చెల్లించనున్నారు. వారికి కూడా మూడు నెలల బకాయి కలిపి చెల్లించనున్నారు. నాల్గవ సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎస్.సవిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల పలువురు నేతలు ఘనస్వాగతం పలికారు.

## 15 రోజుల్లోపు మధ్యంతర నివేదిక ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ భావిస్తోంది.

**బహిరంగ విచారణకు ..ధ్దమవుతున్న కాళేశ్వరం కమిషన్..!!**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కూలిన నిర్మాణ పనులపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వర కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వచ్చిన ఆరోపణల్లో నిజమెంత? నిర్మాణ సంస్థలపై ఉన్న ఒత్తిడి ఏంటి? అన్న దానిపై ఇప్పటికే అఫిడవిట్ రూపంలో వివరాలు ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ విచారణ కమిషన్ కోరిన విషయం తెలిసిందే. తప్పుడు వివరాలు ఇస్తే తెలిసిపోతుందంటూ కూడా కమిషన్ వెల్లడిస్తోంది. నిజంగా తప్పుడు సమచారం ఇస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కూడా హెచ్చరిస్తోంది. ఈ విచారణలో భాగంగా కమిషన్ ముందు కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఎల్ అండ్ టి , నవయుగ, అఫ్కాన్ వరుసగా మూడో రోజు హాజరయ్యాయి. నిర్దిష్ట గడువులోగా పూర్తి చే యాలన్న ఆదేశాల మేరకు పనులు చేశామని ఇప్పటికే నిర్మాణ సంస్థల ప్రతినిధులు చెప్పగా, డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ ఇలా అన్ని అంశాలను ప్రస్తావిస్తూ అఫిడవిట్ దాఖలు చేయమని కాళేశ్వరం కమిషన్ ఆదేశించింది. ఆ అఫిడవిట్లు అన్ని పరిశీలించాక అవసరమైన వారిని విచారణకు పిలువనున్న కమిషన్ ఆఫిడవిట్లు దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలోనూ భాగస్వామ్యం చేయనుంది. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించినా ఇప్పటికీ కమిషన్‌కు విజిలెన్స్ రిపోర్ట్ చేరలేదు. విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వానికి, విజిలెన్స్ శాఖకు కాళేశ్వరం కమిషన్ లేఖ రాయనుంది. మొత్తంగా టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాతనే ఆర్థికపరమైన అంశాల మీద కమిషన్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం .

## ప్రభుత్వ విధానమేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

అన్నదానిపై ప్రభుత్వాలు తీసుకోవాల్సిన విధాన నిర్ణయమని తెలిపింది. దీనిపై కౌంటరు దాఖలు చేయడానికి గడువు కావాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరారు. వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఇప్పటికే జాప్యం జరిగిందని తెలిపింది.

మరోసారి గడువు కోరకుండా కుల, మత ప్రస్తావన లేకుండా పాఠశాల రికార్డులను రూపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమేమిటో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను జులై 2వ తేదీకి వాయిదా వేసింది

## గోడ కూలి ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వారంలో రోజుల్లో పనులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పదిరోజుల్లోనే పూర్తి చేయించాలని భావిస్తున్నారు. పనులు సవ్యంగా సాగితే త్వరలోనే పూర్తి అవుతాయని.. అలా కాకుండా నిదానంగా సాగితే మాత్రం నెల రోజుల సమయం తీసుకుంటుందని స్థానిక అధికార వర్గాలు పేర్కొంటుండడం గమనార్హం .

## తెలుగు పాఠ్యపుస్తకాలు వెనక్కి

### ముందుమాటలో మాజీ సిఎం, మంత్రి పేరు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఒకటి నుంచి పదోతరగతి వరకు తెలుగు పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేర కు డిఇవోలను ఆదేశించింది. తెలుగు పాఠ్యపుస్తకాల ముందుమాటలో విద్యా శాఖమంత్రిగా సబితా ఇంద్రారెడ్డి, ముఖ్యమంత్రిగా మాజీ సిఎం కెసిఆర్ పేర్లను ముద్రించారు. ముందుమాటలో తప్పులు దొర్లి వివాదాస్పదంగా మారడంతో పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని డిఇఒలను విద్యాశాఖ ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసింది. తెలుగుపుస్తకం ముందుమాటలో ముఖ్యమంత్రి సహా గతంలో పనిచేసిన మాజీమంత్రి, విద్యాశాఖ అధికారుల పేర్లు ప్రచురించడం వివాదాస్పదంగా మారింది. దీంతో తక్షణమే తెలుగు పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు పుస్తకాలు జాగ్రత్తగా ఉంచాలని డిఇఒలను విద్యాశాఖ ఆదేశించింది.

## రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో మరో మూడురోజులు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ నెల 5న మహబూబ్ నగర్ నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాయని తెలిపారు. రాగల 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం ఉమ్మడి నల్ల గొండ, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసినట్లు తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గురువారం, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శుక్రవారం వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పారు.

## శాంతియుతంగా బక్రీద్ : సిపి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బక్రీదు పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారని పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు, మౌల్వీలు, ఖురేషీలు, ఉలేమాలతో కలిసి గురువారం సాలార్జంగ్ మ్యూజియం ఆడిటోరియంలో జరిగిన సమన్వయ సమావేశంలో కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..నియమాలు, నిబంధనలు పాటిస్తామని, చట్టాన్ని ఎవరు తమ చేతుల్లోకి తీసుకోవడానికి అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పాతబస్తీలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సిసికెమెరాల ద్వారా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. విద్యుత్, వాటర్, సానిటరీ, జిహెచ్ఎంసి, పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా బక్రీద్ పండుగకు కావాల్సిన ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు సిపి విక్రమ్‌సింగ్ మాన్, వి.సత్యనారాయణ, జిహెచ్ఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఆమ్రపాలితో పాటు విద్యుత్, వాటర్ వర్క్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతాంగానికి ఉపయోగపడేలా పంటల బీమా : సిపిఐ(ఎం) డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎన్నికల ప్రణాళికలో పొందపర్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు, మహిళలకు ఆర్థిక సహాయం చేయాలని, కౌలు రైతులకు ఈ వానాకాలం నుండే రైతు భరోసా అమలు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పంటల బీమా పథకాన్ని రైతాంగానికి ఉపయోగపడేలా బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించి, అమలు చేయాలని, ధరణి సమస్యలను పరిష్కరించాలని, రూ.2లక్షలలోపు రుణమాఫీ అమలు చేయాలని కోరింది. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లోని ఎం.బి భవన్‌లో గురువారం జరిగింది. సమావేశానికి సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు హాజరై,పార్లమెంట్ ఎన్నికలు, దేశ రాజకీయ పరిణామాలను వివరించారు. అనంతరం ఈ సమావేశం పలు తీర్మాణాలు చేశారు. ప్రభుత్వ హామి మేరకు ధాన్యానికి, ఇతర పంటలకు బోనస్ ఇవ్వాలని, వ్యవసాయ ప్రణాళిక వెంటనే ప్రకటించాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్స్ బకాయిలను విడుదల చేయాలని కోరింది. నిరుద్యోగభృతి ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైనవారందరికీ హక్కు పత్రాలివ్వాలని,ఉద్యోగుల అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ధరణి సమస్యలపైన ఇప్పటికే క్షేత్రస్థాయి విచారణ పూర్తయిన నేపథ్యంలో తక్షణమే ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని,సమస్యను పరిష్కరించాలని సమావేశంలో తీర్మానం చేశారు. తక్షణమే వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలని, ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించేలా పంటల బీమాను అమలు చేయాలని, సన్నదాన్యంతో పాటు దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని సమావేశం పేర్కొంది. కనీస వేతనాల డ్రాఫ్ట్ జారీలో జరిగిన లోపాలను సరిదిద్ది, పెరుగుతున్న ధరలకను గుణంగా జీతాలను సవరించాలని, రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది.

## పక్కదారి పట్టిన పిడిఎస్ బియ్యం

### 50 క్వింటాళ్లు స్వాధీనం : తొమ్మిది మంది అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పేద ప్రజలకు ప్రజాపంపిణి వ్యవస్థ ద్వారా సరఫరా కావాల్సిన పిడిఎస్ బియ్యం స్మగ్లింగ్ ముఠాకు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు చెక్‌పెట్టారు. గురువారం జరిపిన దాడుల్లో 46 క్వింటాళ్ల బియ్యం, 4 క్వింటాళ్ల గోదులను పట్టుబడగా తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి ఎస్.రష్మీ పెరుమాల్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అత్తాపూర్‌కు చెందిన డ్రైవర్ విశాల్ యాదవ్ (22), ముషీరాబాద్‌కు చెందిన కూలీ మహ్మద్ నసీర్ (28), వారాసిగూడకు చెందిన స్క్రాప్ వ్యాపారి ఎండి షోయబ్ (20), వెల్డర్ ఎండి జహంగీర్ (28), వ్యాపారి ఎండి షాహబాజ్ (28), సరూర్‌నగర్‌కు చెందిన ఇడ్లీ వ్యాపారి రాజు (24), పటేల్‌నగర్‌కు చెందిన డ్రైవర్ సయ్యద్ రహీం (25), బేకరీ వ్యాపారి సయ్యద్ నజీమ్ (24), వ్యాపారి మహ్మద మజర్ (28)లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. రేషన్ షాప్‌లో పేదలకు సరఫరా కావాల్సిన పిడిఎస్ బియ్యాన్ని వీరు అక్రమంగా సేకరించి కోళ్ళ ఫారాలు, ఇతర బీరు కంపెనీలకు సరఫరా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎ.శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు ఈస్ట్,సౌత్, సౌత్ అండ్ ఈస్ట్ జోన్‌ల ఇన్‌స్పెక్టర్లు ఎస్.బాలస్వామి, డి.వెంకట్‌రెడ్డి, ఎ.నాగార్జునలు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించి, వారి నుంచి 46క్వింటాళ్ల బియ్యం, నాలుగు క్వింటాళ్ల గోదుమలు, ద్విచక్రవాహనం, అశోక్ లెలాండ్ వాహనం స్వాధీనం చేసుకుని తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశారు.

# అతుల్‌కుమార్ అంజాన్‌కు నివాళి

### ఎంఎస్‌పికి చట్టబద్ధత, రైతు రుణవిమోచన చట్టం సాధించడమే



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పెరుగుతున్న ధరల సూచికకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)లకు చట్టబద్ధతతో పాటు రైతు రుణ విమోచన చట్టాలను సాధించడమే అవిశ్రాంత రైతు ఉద్యమ నాయకులు, ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్‌కుమార్ అంజాన్‌కు ఘన నివాళి అని రైతులు సంఘాల నాయకులు, వ్యవసాయరంగ శాస్త్రవేత్తలు అన్నారు. కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్లా చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఐక్య ఉద్యమంలో, స్వామీపాథన్ కమిషన్‌లో సభ్యుడిగా అతుల్‌కుమార్ అంజాన్ పోషించిన క్రియాశీల చిరస్మరణీయమని వారు కొనియాడారు. చేసిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అతుల్‌కుమార్ అంజాన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాగంహేమంత్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు సోమ మర్ల, దొంతి నర్సింహ్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ ప్రసంగించారు. రావుల వెంకయ్య మాట్లాడుతూ రైతు ఉద్యమ నాయకులు అతుల్‌కుమార్ అంజాన్ మరణం భారత రైతాంగంతో పాటు ఎఐకెఎస్‌కు తీరని లోటు అన్నారు. ఔరంగబాద్‌లో జరిగిన ఎఐకెఎస్ జాతీయ సభల సందర్భంగా అప్పటి అధ్యక్షులు చంద్రప్పను, ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ నేతృత్వంలో భారతదేశంలో ఎఐకెఎస్‌కు దేశ వ్యాప్తంగా కోటి మంది రైతుల సభ్యత్వంతో లక్ష గ్రామాల్లో శాఖల ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారని, మహానాయకులు చేసిన ఈ ఆలోచనను ఎఐకెఎస్ సభ్యులందరం కలిసి కట్టుగా కృషి చేసి సాధించుకుందామని పిలుపునిచ్చారు. సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను తేట తెల్లంగా పరిష్కరించడంతో, ఆందుకు కావాల్సిన కార్యాచరణను రూపొందించడంలో అతుల్ కుమార్ అంజాన్‌కు మించిన నాయకుడు లేడని కొనియాడారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన రైతు నల్లా చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతుల ఐక్య ఉద్యమంలో అతుల్‌కుమార్ అంజాన్ పోషించిన క్రీయాశీలపాత్ర మరవలేనిదన్నారు. దొంతి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్‌లో సభ్యుల్లో ఒకరైన అతుల్‌కుమార్ అంజాన్ ఆ కమిటీ నివేదిక తయారీలో పోషించిన భూమిక కారణంగా రైతులకు ఎంతో మేలు చేసే అంశాలు పొందుపర్చబడ్డాయని చెప్పారు. పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా పాలకులు కిసాన్ సమ్మాన్ నిధి, రైతుబంధు, రైతు భరోసాల పేరుతో రైతులను మభ్యపెడుతూ వారి అప్పుల పాలు చేస్తున్నరన్నారు. సోమమర్ల మాట్లాడుతూ పెరిగిన ధరల సూచికలకు అనుగుణంగా రైతులకు ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధర లభించినప్పుడే వారి జీవితాలు బాగుపడుతాయని, వీటిని సాధించేందుకు ఎఐకెఎస్ నాయకులు అతుల్‌కుమార్ అంజాన్ తన జీవితాంతం అవిశ్రాంతంగా ఉద్యమించారన్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలు జరిపిన పోరాటాల కారణంగా చిన్న రైతులకు కొంత భూమి దక్కిందని, భూ సంస్కరణలు పరిపూర్ణమైనప్పుడే భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పశ్యపద్మ మాట్లాడతూ అతుల్ కుమార్ అంజాన్ విద్యార్థి, రైతు ఉద్యమ నేతగా, తన జీవితాంతం అనేక పోరాటాల్లో కీలక భూమిక నిర్వహించిన మహా నాయకుడు అని కొనియాడారు. అతుల్ కుమార్ అంజాన్ భౌతికంగా మన నుంచి దూరమైనప్పటికీ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ఎఐకెఎస్ ప్రతి నాయకుడు మరో అతుల్‌కుమార్ అంజాన్‌లా తయారు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్య నారాయణ, తెలంగాణరాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, ప్రభులింగం, దొండపాటి రమేష్, కార్యదర్శులు గోవింద్, దేవిదాస్, వార్ల వెంకటయ్య, రామకృష్ణరెడ్డి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మంద సదాలక్ష్మి తో పాటు ఎఐకెఎస్ వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి 2024....25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఉచిత వసతితో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, ములుగు ఎంపిపి గంద్రకోట శ్రీదేవి, డిఈఓ పాణిని, డిఎస్‌పి రవీందర్, మోడల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఎంఈఓలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రూప్1' ప్రాథమిక 'కీ' విడుదల

### ఈనెల 17 వరకు అభ్యంతరాల స్వీకరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక 'కీ'టిజి పిఎస్‌సి గురువారం విడుదల చేసింది. ఈ నెల 17 సాయంత్రం 5 గంటల వరకు ప్రాథమికి 'కీ'పై ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామని టిజిపిఎస్‌సి తెలిపింది. ఇందుకు తొలుత టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో ప్రత్యేక లింక్ ద్వారా వ్యక్తిగత వివరాలను ధ్రువీకరించి, అభ్యంతరాలను ఆంగ్లంలో నమోదు చేయాలని సూచించింది. దీనికి తగిన రుజువులు, పుస్తక రచయిత పేరు, పుస్తకంలో పేజీ నంబర్, పత్రిక ఎడిషన్, పేజీ నంబర్, పబ్లిషర్ పేరు వెబ్‌సైట్ యూఆర్‌ఎల్ వివరాలను ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈమెయిల్, వ్యక్తిగత విజ్ఞాపనలు, ఇతర పద్ధతుల్లో వచ్చేవాటిని, గడువు ముగిసిన తర్వాత వచ్చే అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని టిజిపిఎస్‌సి వెల్లడించింది.

### లాసెట్‌లో 72.66 శాతం ఉత్తీర్ణత

'టిజి లాసెట్, పిజిఎల్ సెట్ 2024 ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఒయు ఇన్‌చార్జ్ వైస్‌ఛాన్స్‌లర్ దాన కిశోర్‌తో కలిసి బుధవారం లాసెట్ ఫలితాలను విడుదల చేశారు. లాసెట్, పిజిఎల్ సెట్ మొత్తం 50,684 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఎల్ఎల్‌బిలో 20510 మంది, ఐదు సంవత్సరాల కోర్సులో 5478 మంది, పిజి సెట్‌లో 3270 మంది అర్హత సాధించారు.

## కేంద్రమంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రిగా జి.కిషన్ రెడ్డి, కేంద్రం హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని శాస్త్రీభవన్‌లోని కార్యాలయంలో కిషన్‌రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. అంతకు ముందు తెలంగాణ భవన్‌లో కిషన్‌రెడ్డి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. నార్త్ బ్లాక్‌లోని హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలను చేపట్టారు.

### బొగ్గు కొరత అధిగమించాం : కిషన్‌రెడ్డి

పరిశ్రమలు, వ్యవసాయం, పారిశ్రామిక ఐటి రంగాలు మొదలు ప్రజల జీవితాలు కరెంట్‌తో పెనవేసుకుని ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. కరెంట్ ఉత్పత్తికి ప్రధాన వనరు అయిన బొగ్గు కొరత కారణంగా కరెంట్ కోతలతో గతంలో ఈ రంగాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నాయని తెలిపారు. ముఖ్యంగా కరెంట్ లేక పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారని, అయితే మోదీ ప్రధాని అయిన ఈ పదేళ్ల కాలంలో బొగ్గు పూర్తిగా పరిష్కరించారని మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ కొతలకు అడ్డుకట్ట వేయడానికి బొగ్గు, గనుల శాఖ మంత్రిగా తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## ఎమ్మెల్సీలుగా మల్లన్న, నవీన్‌రెడ్డి ప్రమాణస్వీకారం





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీలుగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న, నవీన్ రెడ్డి శాసనమండలిలో గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నుంచి గెలుపొందిన నవీన్‌రెడ్డి, నల్లగొండవరంగల్‌ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్నతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, టిపిసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి తదితరులు హాజరయ్యారు. అలాగే నవీన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

### బాధ్యతగా ఉంటా : తీన్మార్ మల్లన్న

ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం తర్వాతీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తాను వార్డు సభ్యునిగా కూడా గెలువలేదని, మొదటిసారిగా శాసనమండలి సభ్యునిగా ప్రజలు ఆశీర్వదించారన్నారు. పట్టభద్రుల ఆశయాలను నిలబెట్టేందుకు, వారి ప్రతినిధిగా ఉంటానని హామీనిచ్చారు. తన విజయానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సిపిఐ, సిపిఐ(ఎం), టిజెఎస్, ఉపాధ్యాయ, ప్రజా, ఉద్యోగ సంఘాలతోపాటు ఎఐసిసి ప్రధాన దీపాదాస్‌మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులుచ కార్యకర్తలకు తీన్మార్ మల్లన్న ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీగా బాధ్యతగా ఉంటానన్నారు.

## నీట్‌పై యావత్ భారత్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. మోదీ ప్రభుత్వ చర్య వల్ల నీట్ పరీక్ష రాసిన 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. పరీక్షాకేంద్రం, కోచింగ్ కేం ద్రాలకు మధ్య అనుబంధం ఏర్పడిందని, అక్కడ 'డబ్బు చెల్లించండి, పేపర్ పొందండి' అనే ఆట ఆడుతున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకునే బాధ్యతలను ఎన్‌టిఎ భుజస్తంధాలపై వేసి మోదీ ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోజాలదన్నారు. మొత్తం నీట్ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలన్నారు. మోదీ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిద్ధంగా లేకుంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పక్షపాతంగా విచారణ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే సామాజిక మాధ్యమంపై పేర్కొన్నా రు. విచారణ అనంతరం దోషులను కఠినంగా శిక్షించాలని, లక్షలాది మంది విద్యార్థులకు నష్టపరిహారం అందించి వారి సంవత్సరం వృథా కాకుండా కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ కూడా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నీట్ వివాదం, కుంభకోణం నుండి బయటపడటానికి 'మూడవ వంతు పధాన్ మంత్రి' ప్రభుత్వం ప్రయత్నించిందని ఎద్దేవా చేశారు. 1563 మంది విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తామని సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చిందని, అయితే గ్రేస్ మార్కులను ఎందుకు మొదటి స్థానంలో పెట్టారని నిలదీశారు. పేపర్‌లో ఒక భౌతికశాస్త్ర ప్రశ్నకు నాలుగు ఆప్షన్‌లు ఇవ్వడమే ప్రాథమిక కారణంగా కనిపిస్తుందన్నారు. కొత్త ఎన్‌సిఇఆర్‌టి 12వ తరగతి పాఠ్యపుస్తకం ప్రకారం నాలుగింటిలో ఒకటి సరైనదని, అయితే పాత పాఠ్యపుస్తకం ఆధారంగా మరొకటి ఎంపిక చేసుకుంటే ఇదికూడా సరైనదిగా పరిగణించవచ్చని అని ఆయన చెప్పారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆరోగ్య మంత్రి జెపి నడ్డాకు రమేష్ ప్రశ్నలు సంధించారు. 2019 నుండి, దేశంలోని అన్ని ఎంబిబిఎస్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఏకైక గేట్‌వే అయిన నీట్ యుజిలో సంవత్సరంలోనైనా ముగ్గురు కంటే ఎక్కువ టాపర్లు లేరని రమేష్ గుర్తుచేశారు. '2019, 2020లో ఒక్కొక్కరు టాపర్‌గా నిల్వగా, 2021లో ముగ్గురు, 2022లో ఒకరు, గతేడాది ఇద్దరు టాపర్‌లుగా విజయం సాధించారు. అయితే ఈ ఏడాది ఒకరిద్దరు కాదు ఏకంగా 67మంది విద్యార్థులు 720కి పర్ఫెక్ట్ స్కోర్ ఎలా సాధించారని నిలదీశారు. వారిలో 44 మంది గ్రేస్‌మార్కుల నుండి ప్రయోజనం పొందగా, 23 మంది టాపర్‌గా నిలిచారన్నారు. కాగా, ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ కూడా ఈఅంశంపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 24 లక్షలమంది విద్యార్థులను ప్రభావితం చేసిన ఈ మొత్తం కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. నీట్ స్కామ్‌పై దృష్టి పెట్టకుండా.. ప్రమాణ స్వీకారోత్సవాలకు హాజరుకావడం, విదేశీ పర్యటనలకు వెళ్లడం వంటి పనుల్లో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల కోసం ఎదురుచూస్తున్నామని, దేశంలోని 24 లక్షల మంది యువత సమస్యను పార్లమెంట్‌లో ఉద్ధృతం చేస్తామని, దేశంలో నీట్ పరీక్షపై ఆగ్రహావేశాలు పార్లమెంటులో కూడా ప్రతిధ్వనిస్తాయన్నారు.

## నీట్–యుజి గ్రేస్ మార్కులు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమంజసమైనదీ అని ప్రశంసించింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ దేశంలో వైద్యవిద్యా కోర్సులో చేరడానికి విద్యార్థుల అర్హతలు నిర్ణయించడంకోసం ముందస్తు పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎ తరపున న్యాయవాది కానూ అగర్వాల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట హాజరయ్యారు. ఈనెల 12వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ విద్యార్థుల్లో నెలకున్న భయాలన్నింటినీ పారద్రోలేవిధంగా నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ విద్యార్థులకు ఇచ్చిన గ్రేసు మార్కులు తీసేసి వారికి ఈనెల 23న తిరిగి పరీక్ష రాసుకునే అవకాశం ఇచ్చామన్నారు. ఈ మేరకు ఒక నోటిఫికేషన్ కూడా విడుదల చేశామని చెప్పారు.

## బ్లడ్‌బ్యాంకుల్లో రక్తనిల్వలు పెంచుకోవాలి



### మంత్రి దామోదర రాజనర్సింహ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో ఉన్న బ్లడ్‌బ్యాంకులలో రక్త నిల్వలను పెంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ ఆదేశించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన పనితీరును కలిగిన 14 బ్లడ్ బ్యాంకులను కంపోనెంట్ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకుల పనితీరు ,నిర్వహణ, బలోపేతం అంశంపైన మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్ లోని సచివాలయంలో గురువారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకుల (63) పనితీరు, నిర్వాహణ తదితర అంశాలను ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శుక్రవారం (జూన్ 14 న) జరిగే ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాన ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్త నిల్వలను పెంచుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఐపిఎమ్ డైరెక్టర్ డాక్టర్ శివలీల, మెడికల్ అండ్ హెల్త్ అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. .

**నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించిన విశ్వవిద్యాలయం)
పంజాగుట్ట, హైదరాబాద్ – 500082, తెలంగాణ.
ఫోన్: 040-23489000/9244, 040-23396552,
ఫ్యాక్స్: 040-23310076

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
Rc.No. LBS/182B/ST/2023, తేది:12.06.2024

ల్యాబ్ కిట్లు & రియాజెంట్ల కోసం సీల్డ్ టెండర్లను ఆహ్వానించడమైనది. పూర్తి వివరాలను నిమ్స్ వెబ్‌సైట్ అనగా (www.nims.edu.in)లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తేది: 29.06.2024న మ.3.00గం.ల లోపు సీల్డ్ టెండర్ ల్యాబ్ స్టోర్ కార్యాలయానికి చేరాలి.

సం/– మెడికల్ సూపరింటెండెంట్
DIPR R.O. No. : 64-DP/CL/ADVT/1/2024-25 Date: 13-06-2024

**శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానము**
గూడెం గ్రామము, దండేపల్లి మండలము, మంచిర్యాల జిల్లా.

Rc.No.SSSD/138/2024. బహిరంగ వేలము ప్రకటన – 2 తేది: 13.06.2024.

ఇందుమూలముగా యావన్మందికి మరియు వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా మంచిర్యాల జిల్లా, దండేపల్లి మం॥, గూడెం గ్రామము యందలి శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానము వద్ద ఈ క్రింద తెలిపిన వేలము తేది:17.06.2024 సోమవారం రోజున ఉదయం గం॥ 10:00ల నుండి దేవాదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మరియు హాజరు సభ్యుల సమక్షములో దేవాలయ కార్యనిర్వహణాధికారిచే దేవస్థాన కార్యాలయమునందు బహిరంగ వేలము నిర్వహించబడును.

| క్ర.సం. | బహిరంగ వేలము వివరములు | ధరావత్తు సొమ్ము | కాల పరిమితి |
|---|---|---|---|
| 1. | టెంకాయలు అమ్ముకొను హక్కు | రూ॥ 1,00,000/- | తేది: 18-06-2024 నుండి |
| 2. | కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొను హక్కు | రూ. 50,000/- | తేది: 17-06-2025 వరకు |

కావున ఆసక్తి గల వారు ధరావత్తు చెల్లించి ఆధార్ కార్డు ఇచ్చి బహిరంగ వేలము పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను. ఇట్టి వేలము పాట షరతులు వేలము పాటకు ముందు చదివి వినిపించబడును. ఇతర వివరములకు కార్యాలయము నందు సంప్రదించగలరు.

DIPR R.O. No. : 593-PP/CL/ADVT/1/2024-25 Date: 13-06-2024
సం/– కార్యనిర్వహణాధికారి

ప్రజాపక్షం
శుక్రవారం, జూన్ 14

## పెరుగుతున్న నీటి సంక్షోభం

బెంగళూరు.. ముంబయి.. ఢిల్లీ... క్రమంగా ఒక్కో నగరం తాగు నీటి సంక్షోభంలో చిక్కుకుంటున్నది. దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి అత్యంత సమస్యాత్మకంగా ఉండగా, యమునా నది నీటి వాటాల అంశంపై సుప్రీం కోర్టులో వాదోపవాదాలు కొనసాగుతున్నాయి. తాగునీటి అవసరాల కోసం నీటి విడుదలకు సుప్రీం కోర్టులో అంగీకరించిన హిమాచల్‌ప్రదేశ్ అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడం సరికొత్త పరిణామం. తాగు నీటికి అల్లాడిపోవడం కేవలం ఢిల్లీకో లేక బెంగళూరుకో లేక ముంబయికో పరిమితం కాలేదు. ప్రస్తుతానికి ఈ సమస్య ఎక్కువగా లేకపోయినప్పటికీ, దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు కూడా నీటి ఎద్దడి తప్పదని ఐక్యరాజ్య సమితి ప్రపంచ నీటి అభివృద్ధి నివేదిక ఇది వరకే స్పష్టం చేసింది. కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదు. రానురాను పరిస్థితి తీవ్రమవుతున్నా సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. కేంద్ర వైఖరి కారణంగానే సమస్య సుప్రీం కోర్టు వరకూ వెళ్లింది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం, ప్రవాహాలు, సరస్సులు, జలాశయాలు, మానవ నిర్మిత రిజర్వాయర్ల నుండి మంచినీటిని ఎక్కువగా వాడుకుంటుండగా, వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. మితిమీరిన పట్టణీకరణతో ఎన్నో జలాశయాలు మాయమయ్యాయి. వర్షం నీరు చేరే మార్గాలు మూసుకుపోయి, లెక్కలేనన్ని జలాశయాలు మురికిగుంటలుగా మారిపోయాయి. ఉన్న జలాశయాలను కూడా సక్రమంగా వాడుకోవడం లేదు. సంరక్షణ చర్యలు అసలే లేవు. ప్రపంచ జనాభాలో దాదాపు 17 శాతం మన దేశంలో ఉండగా, మంచినీటి వనరులలో మన వాటా కేవలం 4 శాతం మాత్రమే. న్యాయబద్ధమైన వినియోగం, సమర్థవంతమైన నీటి నిర్వహణ లేవని ఈ వ్యత్యాసం స్పష్టం చేస్తున్నది. నీటి కొరత, నీటి ఒత్తిడి, నీటి సంక్షోభం, వరదలు, నీటి మౌలిక సదుపాయాల క్షీణత, కరువు వంటి నీటి సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి మన దేశంలో సరైన విధానం గానీ, యంత్రాంగంగానీ లేవు. బావులు తవ్వి... బోర్లు వేసి.. ఇష్టానుసారంగా భూగర్భ జలాలను వెలికితీస్తున్నారు. ఇందుకు సంబంధించి పటిష్టమైన విధానాలు ఏవీ లేవు. ఉన్న అరకొరా నిబంధనలను ఎవరూ పట్టించుకోరు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, లంచగొండితనం, రాజకీయ జోక్యం వేళ్లూనుకున్నంత వరకూ చట్టాలు కాగితాలకే పరిమితమవుతాయి. ముంచుకొస్తున్న నీటి ఎద్దడి ఇందుకు నిదర్శనం. వెలికితీస్తున్న భూగర్భ జలాల్లో 8 శాతం మాత్రమే తాగడానికి ఉపయోగిస్తుండగా, 80 శాతం నీటిని సాగు అవసరాలకు వాడుతున్నారు. మిగతా 12 శాతం పరిశ్రమలకు వెళుతున్నది. 2030 నాటికి దేశంలో నీటి డిమాండ్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సరఫరా కంటే రెండింతలు ఉంటుందని అంచనా. తాగు నీరు దొరక్క మనుషులు అల్లాడిపోతారని నివేదికలు తేల్చిచెప్పున్నప్పటికీ, ప్రభుత్వాలు చలించకపోవడం దుర్మార్గం. మనిషి మనుగడకు నీరు ప్రాథమిక అవసరం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో పొందుపరచిన 'జీవించే హక్కు'లో ఒక భాగం. ప్రజా ప్రయోజనాల కోసం పార్లమెంటు నిర్ణయించిన మేరకు అంతర్రాష్ట్ర నదులు, నదీ లోయలను కేంద్ర జాబితాలోని 56వ అధికరణ కింద భారత ప్రభుత్వం నియంత్రించాలి. అభివృద్ధి చేయాలి. రాష్ట్ర జాబితాలోని 17వ ఎంట్రీలో నీటి సరఫరా, నీటిపారుదల, కాలువలు, డ్రైనేజీ, కట్టలు, నీటి నిల్వ, నీటి శక్తి వంటి అంశాలు చేర్చారు. సాగు, తాగు నీటి విషయంలో రాజ్యాంగ నిర్దేశాలు ఏనాడో మార్గదర్శకం చేసినా, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఫలితంగా ఇప్పటికే ఢిల్లీ సహా పలు నగరాల్లో తాగునీటి కటకట ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గాఢ నిద్ర నుంచి మేల్కోవాలి. యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఎద్దడి నివారణకు చర్యలు మొదలు పెట్టాలి. 'దాహం చావులు' పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి.

# 'నీట్'లో లోపించిన పారదర్శకత

దేశంలో వివిధ విద్యా కోర్సుల ప్రవేశానికి అర్హతను నిర్ధారించే పరీక్షలే 'అర్హత' కోల్పోతున్నాయి. పేపర్ లీక్‌లు, మూల్యాంకనంలో తప్పులు విద్యార్థుల జీవితాలతో ఆటాడుకుంటున్నాయి. సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి, జాతీయ పరీక్షా ఏజెన్సీ (ఎన్‌టిఎ)కు సుప్రీం కోర్టు నోటీసులు పంపడం పరిస్థితి తీవ్రతను నిదర్శనం. అర్హతా పరీక్షల ప్రహసనం ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడానికి నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యుజి) పరీక్షే కారణం. ఈ ఏడాది నీట్ ఫలితాలు దుమారాన్ని రేపాయి. పేపర్ లీక్ నుంచి మార్కులను పెంచడం వరకూ.. అడుగడుగునా క్రమరాహిత్యమే. అంతటా అంతులేని నిర్లక్ష్యమే. 67 మందికి జాతీయ స్థాయిలో నెంబర్ వన్ ర్యాంక్ రావడం విమర్శలకు ప్రధాన కారణం. పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు విద్యార్థుల అసంతృప్తికి ఆజ్యం పోశాయి. ఒకే కేంద్రం నుంచి పరీక్షకు హాజరైన వారిలో ఏకంగా ఎనిమిది మంది విద్యార్థులు ఒకే మార్కులు సాధించడం ఎలా సాధ్యం? కొంత మంది విద్యార్థులకు అనుచితంగా ప్రయోజనం కల్పించారని, పేపర్‌ను ముందుగానే లీక్ చేశారని ఆరోపిస్తూ కొంత మంది విద్యార్థులు, తల్లిదండ్రులు కోర్టులను ఆశ్రయించారు. మెడికల్ ప్రవేశ పరీక్షను తిరిగి మూల్యాంకనం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. నీట్ పేపర్ లీకేజీ వల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)ను విద్యార్థులు కోల్పోయారని అందులో పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకల కారణంగా కొంత మంది లబ్ధిపొందగా, లక్షలాదిమంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. నీట్ పరీక్షా పత్రాలను తిరిగి మూల్యాంకనం చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. ఇలావుంటే, సుప్రీం కోర్టుతోపాటు, వివిధ కోర్టుల్లో పిటిషన్లు దాఖలకు ముందే ఈ అంశాన్ని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రస్తావించింది. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే నీట్ అవకతవకలపై దర్యాప్తు జరిపిస్తామని సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. సమాధానాలు ఉన్న 'కీ'లో రెండు సరైన సమాధానాలు ఉండడం ఆశ్చర్యకరం. విద్యార్థులు గందరగోళపడతారని, ఈ రెండుసుమాధానాలను ప్రయత్నించిన వారితోపాటు, ప్రయత్నించని వారికి కూడా మార్కులు వేయాలని కోరుతూ దాకలైన పిటిషన్‌ను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్‌టిఎను ఆదేశించింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉంటే, ఒకదానిని ఎంపిక చేయాలని కోరడాన్ని ప్రశ్నించింది. నీట్ వివాదానికి ఎన్‌సిఇఆర్‌టి ప్రమేయం కూడా ఉంది. కొత్తగా ఒక పుస్తకాన్ని తీసుకురాగా, చాలా మంది పాత పుస్తకం ఆధారంగానే భౌతిక శాస్త్ర ప్రశ్నలకు తప్పుగా సమాధానమిచ్చారు. 2024 మే 29న ఆన్సర్ కీ విడుదలైనప్పుడు, 13,000 మందికి పైగా విద్యార్థులు తాము తప్పు సమాధానాన్ని రాసినట్టు గుర్తించారు. పాత పుస్తకంలో ఉన్న సమాధానమే రాసినప్పటికీ, కొత్త పుస్తకం ప్రకారం అది తప్పు అంటే, తాము ఎలా బాధ్యులమవుతామని విద్యార్థులు నిలదీస్తున్నారు. కాగా, నెగెటివ్ మార్కుల భయంతో, అలాంటి ప్రశ్నలకు సమాదానం ఇవ్వలేకపోయామని కొంత మంది అభ్యర్థులు వాపోతున్నారు. రెండు సరైన సమాధానాల్లో, దేనిని రాసినా మార్కులు వేసినట్టు ఎన్‌టిఎ చేసిన ప్రకటన వివాదాన్ని మరింతగా రాజేసింది. హర్యానాలోని ఝజ్జర్‌లో, ఒకే సెంటర్‌కు చెందిన ఎనిమిది మంది టాప్ ర్యాంక్‌లో నిలవడం మరో వివాదానికి కారణం. ఎన్నో రకాలుగా వివాదాల్లో చిక్కుకున్న నీట్‌ను రద్దు చేసి, మరోసారి పరీక్ష నిర్వహించాలన్న డిమాండ్ కూడా వానిపిస్తున్నది. అయితే, నీట్‌కు దాదాపు 23 లక్షల మంది హాజరయ్యారు. వారిలో, ఆరు కేంద్రాలకు చెందిన 1,600 మంది అభ్యర్థులే ప్రభావితమయ్యారు కాబట్టి, మిగతా వారిని ఇబ్బంది పెట్టడం ఏమిటనే వాదన కూడా వినిపిస్తున్నది. మొత్తానికి నీట్ యుజి ఫలితాల్లో గందరగోళం చోటు చేసుకోవడం విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నది. పేపర్ లీక్ ఆరోపణలు దేశ విద్యావ్యవస్థ డొల్లతనాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది పెంచిన మార్కులు రాబోయే విద్యా సంవత్సరంలో, తమ ప్రవేశ ప్రక్రియను కష్టతరం చేస్తుందని వైద్య విద్యను ఆకాంక్షిస్తున్న విద్యార్థులు భయపడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబిబిఎస్, బిడిఎస్ వంటి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులతోపాటు, ఎండి, ఎంఎస్ వంటి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరడానికి ప్రామాణికమైన నీట్‌లోనే పొరపాట్లు జరగడం ఆందోళనకరం. దేశంలోని ఉన్నత విద్యా సంస్థల ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను తీసుకున్న ఎన్‌టిఎ పొరపాటు చేసిందా లేక నీట్ పరీక్షల కోసం పుస్తకాలను ముద్రించిన ఎన్‌సిఇఆర్‌టి తప్పు చేసిందా అనే ప్రశ్నకు సమాధానం లభంచాలి. దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణను పాదర్శకంగా నిర్వహించడం, క్రబద్ధీకరించడం అనేవి, స్వయంప్రతిపత్తి గల ఎన్‌టిఎ కీలక విధులు. అంతేగాక, వైద్య కోర్సుల్లో ప్రమాణాలను స్థిరీకరించడానికి వీలుగా, సమర్థులైన వారిని మాత్రమే ఎంపిక చేసే బాధ్యత కూడా ఎన్‌టిఎదే. ఎంతో కీలకంగా వ్యవహరించాల్సిన ఈ సంస్థ దేశం వెలుపల 14 కేంద్రాలుసహా, మొత్తం 571 నగరాల్లో నీట్ యుజి పరీక్షను నిర్వహించగా, 24 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దేశంలో 700 కంటే ఎక్కువగా ఉన్న వైద్య కళాశాల్లో, అందుబాటులో ఉన్న 1,08,940 ఎంబిబిఎస్ సీట్లను భర్తీ చేయడమే లక్ష్యం. 2023లో హాజరైన అభ్యర్థుల సంఖ్య 20,38,596 కాగా, 2024 నాటికి 23,33,297కి పెరిగింది. అయితే, 67 మంది అభ్యర్థులు 720కిగాను 720 మార్కులను పొంది, జాతీయ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానాన్ని ఆక్రమించడంతో అనుమానాలు ప్రారంభమయ్యాయి. అదే విధంగా, పలువురు విద్యార్థులు 718 లేదా 719 మార్కులను సంపాదించడంతో అనుమానాలు బలపడ్డాయి. పేపర్ లీక్ అయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. హర్యానాలోని ఒకే విద్యా పరీక్షా కేంద్రంలో నీట్ రాసిన ఎనిమిది మంది విద్యార్థులకు దేశ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానం లభించడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవకతవకలు జరిగాయని, పేపర్ లీక్ అయిందని విమర్శలు వచ్చాయి. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీతోసహా పలువురు ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఎన్‌సిఇఆర్‌టి కొత్త పాఠ్య పుస్తకం ఆధారంగా ప్రశ్నా పత్రాన్ని సిద్ధం చేసినట్టు ఎన్‌టిఎ అధికారులు అంటున్నారు. అయితే, కొంత మంది విద్యార్థులు ఎన్‌సిఇఆర్‌టి పాత పాఠ్యపుస్తకాన్ని చదువుకున్నారని, దీని కారణంగా, అభ్యర్థులందరికీ తలా ఐదు మార్కులు చొప్పున కలపాల్సి వచ్చిందని చెప్తున్నారు. వారి వాదన ప్రకారం ఈ ఐదు మార్కుల కారణంగానే 44 మంది విద్యార్థులకు వచ్చిన మార్కులు 715 నుంచి 720కి పెరిగింది. అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఇదే కారణమని ఎన్‌టిఎ పేర్కొంది. ఇలావుంటే, విశ్వవిద్యాలయాలలో బోధన, పరీక్ష, పరిశోధనా ప్రమాణాలను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిర్దేశిస్తుంది. పర్యవేక్షిస్తుంది. విశ్వవిద్యాలయలకు సంబంధించిన ఎలాంటి పరీక్షలనైనా సమీక్షించడం లేదా రద్దు చేయడం వంటి అధికారాలు యుజిసికి ఉంటాయి. కానీ, నీట్ విషయంలో ఇప్పటి వరకూ ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. సమగ్ర దర్యాప్తు జరిపితేగానీ, దోషులు ఎవరో బయటపడరు. విద్యార్థులకు న్యాయం జరగదు. నీట్ అవకతవకలతోపాటు, ఇతరత్రా ప్రవేశ పరీక్షల్లోనూ నిత్యం దొర్లుతున్న వైఫల్యాలపైనా దృష్టి సారించాలి. పేపర్ లీక్ అనేది భారత విద్యా వ్యవస్థను వేధిస్తున్న మహమ్మారి. ప్రైవేటు విద్యా సంస్థల మధ్య వేళ్లానుకుంటున్న మితిమీరిన పోటీతత్వమే అకృత్యాలకు, అరాచకాలకు, అక్రమాలకు కారణం. ఎన్‌టిఎ నిర్లక్ష్యం, లంచగొండితనం జత కలిసింది. 'నీట్ పరీక్షను రద్దు చేయడం సులభం కాదు' అని సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు గమనార్హం. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాన్ని తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా అమ్ముడుపోయి వక్రమార్గాలను అనుసరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే, దేశ విద్యా రంగ పతనం తప్పదు. మెడిసిన్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ కొనసాగుతుందని సుప్రీం కోర్టు ప్రకటించడంతో, నీట్ పరీక్షను రద్దుచేసి, మరోసారి నిర్వహించే అవకాశం లేదని స్పష్టమవుతున్నది. అదే సమయంలో, వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్‌టిఎను, కేంద్ర విద్యాశాఖను ఆదేశించడం ప్రవేశ పరీక్షల తీరుతెన్నులను మార్చడానికి, మరింత పాదర్శకంగా జరపడానికి అవసరమైన మార్గదర్శకాలు ఇస్తుందనే ఆశలు చిగురిస్తున్నాయి. కొందరు కొత్త... మరికొందరు పాత పుస్తకాలు చదివి నీట్ రాసినందువల్ల, ఐదు గ్రేస్ మార్కులు కలిపడం హాస్యాస్పదం. విద్యార్థులకు సరైన మార్గదర్శకం చేయకపోవడం దుర్మార్గం. ఏదైనా ప్రశ్నకు పాత, కొత్త పుస్తకాల్లో వేర్వేరు సమాధానాలు ఉన్నాయనే విషయాన్ని నీట్ పూర్తయ్యే వరకూ గమనించకపోవడం ఎన్‌సిఇఆర్‌టి తప్పిదం. అటు ఎన్‌టిఎ, ఇటు ఇన్‌సిఇఆర్‌టి కలిసి విద్యార్థులను ఇబ్బందుల్లోకి నెట్టాయన్నది నిజం. వైద్య పరీక్షలో మోసం వల్ల కలిగే ప్రమాదాలను గమనించకపోవడాన్ని మించిన దారుణం ఏముంటుంది? వైద్య రంగానికి శాస్త్రీయ అవగాహన, పరిజ్ఞానం అత్యవసరం. ఇలాంటి కీలక కోర్సుల్లో అన్యాయాలకు, అక్రమాలకు, మోసాలకు స్థానం ఉండకూడదు. పేపర్లు లీక్ చేసి, పరీక్షా కేంద్రాల్లో సిబ్బందికి ఆశలు చూపి లేదా భయపెట్టి, తమ విద్యార్థులను ప్రవేశ పరీక్షల్లో నెగ్గేలా చూస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సందర్భాలు దాదాపుగా లేవు. అందుకే, పేపర్ లీక్‌లు... పరీక్షా కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌లు ఆనవాయితీగా మారాయి. నీట్ నిర్వహణలో పారదర్శకత లోపించింది. అధికారుల్లో చిత్తశుద్ధి కరవైంది. ప్రైవేటు యాజమాన్యాల అరాచకం పెచ్చరిల్లింది. పేపర్ లీగ్ వంటి మోసాలతో అర్హులైన వారు అవకాశం రాక నిరాశతో కుంగిపోతుంటే, అనర్హులు రాజ్యమేలుతున్నారు. ఇలాంటి వారంతా డాక్టర్లు, ఇంజనీర్లుగా చెలామణి అయితే, దేశ భవిష్యత్తు ఏమిటి? ప్రపంచ దేశాల ముందు తల దించుకునే పరిస్థితుల నుంచి భారత్‌ను సుప్రీం కోర్టు రక్షిస్తుందని ఆశిద్దాం. దోషులకు సరైన శిక్షలు విధించడం ద్వారా ప్రవేశ పరీక్షల్లో అవతవకలకు కళ్లెం వేయాలని కోరుకుందాం. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, దోషులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌కు మద్దతిద్దాం.

**బిఎల్**

> నీట్ యుజి పరీక్షలో 1,563 మంది విద్యార్థులకు అనుమతించిన గ్రేస్ మార్కులను రద్దు చేసి, వారికి ఈనెల 23న పరీక్షను నిర్వహిస్తామని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రతిపాదనకు సుప్రీం సానుకూలంగా స్పందించింది. మే 5న వచ్చిన మార్కులను పరిగణలోకి తీసుకోబోరని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు నుంచి ఆమోదం లభించిన వెంటనే, నీట్ యుజి పునఃపరీక్షకు ఎన్‌టిఎ నోటిఫికేషన్‌ను సిద్ధం చేసింది. కాగా, నీట్ పరీక్షా ఫలితాల గందరగోళానికి కారణమైనవారిపై చర్యలు తీసుకుంటామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు రీటెస్టు నిర్వహించి, ఫలితాలను జూన్ 30వ తేదీలోగా విడుదల చేస్తామని అన్నారు.

# జిడిపిపై అధిక ఉష్ణోగ్రతల ప్రభావం

గతంలో ఎన్నడూ లేని రీతిలో, దేశ వ్యాప్తంగా 2023లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. దేశ వ్యాప్తంగా ఉష్ణతాపం ప్రజలను బెంబేలెత్తించింది. ఎంతో మందిని ఆసుపత్రుల పాలుచేసింది. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 50 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈ మార్పు ప్రభావం ప్రత్యక్షంగా మనుషుల పైన, పరోక్షంగా స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)పైనా పడుతుంది. కొత్త అధ్యనాలను అనుసరించి, ఒక స్థాయి దాటిన తర్వాత, ప్రతి ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరుగుద ప్రపంచ జిడిపిని సుమారు 12 శాతం తగ్గిస్తుంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలలో మార్పులను మరింత ఖచ్చితంగా ప్రతిబింబించే కొత్త డేటాసెట్లను ఉపయోగించడం వల్ల, ఉష్ణోగ్రతల ప్రభావ కొత్త అంచనాలు మునుపటి వాటి కంటే ఎక్కువగా ఉన్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల గతంలో ఊహించిన దాని కంటే ఎక్కువ స్థాయిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ముప్పు వాటిల్లుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. ప్రతి డిగ్రీ అధిక ఉష్ణోగ్రత వల్ల, మునుపటి అంచనాల కంటే ఆరు రెట్లు ఎక్కువ నష్టం సంభవిస్తుందని తేల్చిచెప్పింది. పర్యావరణ మార్పులే ఈ సమస్యకు ప్రధాన కారణమని కూడా పేర్కొంది. హార్వర్డ్ యూనివర్శిటీకి చెందిన ఆడ్రియన్ బిలాల్, నార్త్‌వెస్టర్న్ యూనివర్శిటీకి చెందిన డియెగో కన్జిగ్ నిర్వహించిన అధ్యయనంలో ఈ విస్తుబోయే ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ శతాబ్దాంతానికి భూగోళంపై ఉష్ణోగ్రతలు సగటున మూ డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయి. ఇప్పటి నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టకపోతే, ఉష్ణోగ్రతలు మనిషి భరించే శక్తి కంటే ఎక్కువగానే ఉంటాయి. ఫలితంగా ఉత్పాదకాలు, మూలధనం, వినియోగంలో క్షీణత తప్పదు. ప్రసుతత సగటు ఉష్ణోగ్రతకు ఒక్క డిగ్రీ ఎక్కువగా నమోదైనా, ప్రపంచ జిడిపి తగ్గిపోతుంది. ఆరు సంవత్సరాల్లో ఈ పతనం గరిష్ట స్థాయికి చేరుతుంది. పారిశ్రామిక విప్లవానికి ముందు, అంటే 1850 దశకం ప్రారంభం నుంచి 1900 వరకూ గల మధ్యకాలాన్ని పరిశీలిస్తే, సగటు ఉష్ణోగ్రత ఒక శాతం పెరిగింది. ఉష్ణోగ్రతలలో మార్పులను మరింత ఖచ్చితంగా ప్రతిబింబించే కొత్త డేటాసెట్లను ఉపయోగించడం వల్ల, నష్టం అంచనాలు మునుపటి వాటి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నొక్కి చెప్పారు. మునుపటి అధ్యయనాలు ప్రధానంగా గ్లోబల్ పెరుగుదల కంటే దేశస్థాయి ఉష్ణోగ్రత మార్పులపై దృష్టి సారించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో గ్లోబల్ వార్మింగ్ అనేది నిరంతర ప్రక్రియగా మారింది. పర్యావరణ కాలుష్యమే ఈ పరిస్థితిని సృష్టించింది. వ్యక్తుల నుంచి సమాజం వరకూ, పరిశ్రమల నుంచి అంతర్జాతీయ ఒప్పందాల వరకూ, ప్రతి అంశం ఈ మార్పులకు కారణమవుతున్నాయి. ఈ అంశంపై అంతర్జాతీయ స్థాయిలో క్రమం తప్పకుండా చర్చలు జరుగుతునే ఉన్నాయి. తీర్మానాలు చేస్తునే ఉన్నారు. కానీ, ఏ ఒక్కటి సక్రమంగా అమలుకావడం లేదు. గ్రీన్‌హౌస్ ఉద్గారాలు తగ్గడం లేదు. భూగోళమే ప్రమాదం అంచున నిలబడినప్పటికీ, మనిషి మారడం లేదు. వాతావరణ కాలుష్య పర్యవసనాలు ఇప్పటికే వివిధ రూపాల్లో బయటపడుతున్న నేపథ్యంలో, సత్వరమే స్పందించకుంటే, భవిష్యత్తు ప్రశ్నార్థకమే.



## 'తాత స్కామ్'తో జాగ్రత్త!



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ కొరియర్ సంస్థ 'ఫెడెక్స్' పేరుతో సైబర్ నేరగాళ్లు భారీగా సొమ్ము దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్న తరుణంలోనే, మరో కొత్త స్కామ్ తెరపైకి వచ్చింది. 'గ్రాండ్‌పేరెంట్స్' (తాతలు/ నాయనమ్మలు/ అమ్మమ్మలు) స్కామ్‌గా దీనిని పేర్కొంటున్నారు. సూక్ష్మంగా 'గ్రాండ్‌ఫాదర్ స్కామ్' లేదా 'తాత స్కామ్'గా పిలుస్తున్నా. ఇది ఒక రకమైన సామాజిక ఇంజనీరింగ్ మోసం. మనుమలు, మనుమరాళ్లపై తాతలు, నాయనమ్మలు, అమ్మమ్మలకు ఎంతో ప్రేమ ఉంటుంది. వారి కోసం ఏం చేయడానికైనా సిద్ధమవుతారు. ఈ అపారమైన ప్రేమను ఆయుధంగా మార్చుకొని సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారు. వారి మనుమడు లేదా మనుమరాలు ప్రమాదంలో ఉన్నారనే భయాన్ని కలిగిస్తారు. ఆ తర్వాత వారిని బ్లాక్‌మెయిల్ చేస్తారు. అందినకాడికి దోచుకుంటారు. బాధితుడిని స్కామర్ సాధారణంగా ఫోన్ ద్వారా సంప్రదిస్తాడు, మనవడు లేదా ఇతర బంధువు వలె నటిస్తూ ఉంటాడు. స్కామర్ ఇబ్బందుల్లో ఉండటం, అత్యవసరంగా డబ్బు అవసరం అనే కథనాన్ని రూపొందించాడు. సాధారణ దృశ్యాలలో కారు ప్రమాదాలు, విదేశాలలో అరెస్టులు లేదా వైద్య అత్యవసర పరిస్థితులు వంటి సినిమాటిక్ అంశాలన్నీ ఉంటాయి. స్కామర్ వారి మనుమడి పట్ల తాతగారి ప్రేమ, శ్రద్ధను ఆసరగా తీసుకొని బ్లాక్‌మెయిలింగ్‌కు దిగుతాడు. బాధితుడిని మరింత ఒంటరిగా చేసి, పరిస్థితి గురించి మరెవరికీ చెప్పవద్దని సూచిస్తారు. ఒకవేళ విషయం బయటకు పొక్కితే వారి మనుమడు లేదా మనుమరాలికి సమస్యలు తప్పవని, ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితి రావచ్చనీ హెచ్చరిస్తారు. డబ్బును వైర్ చేయమని లేదా డిజిటల్ పేమెంట్ రూపంలో పంపమని డిమాండ్ చేస్తారు. బ్యాంక్ ఖాతా సమాచారం వంటి వ్యక్తిగత వివరాలను అడుగుతారు. ఇలాంటి సమాచారంతో ఫోన్లు వచ్చినప్పుడు, మరింత అప్రమత్తం కావాలి. ఎవరైతే తమ వద్ద ఉన్నారని గానీ, ప్రమాదంలో చిక్కుకున్నారనిగానీ చెప్తారో, వారితో మాట్లాడే ప్రయత్నం చేయాలి. నిజంగానే మనుమడు లేదా మనుమరాలు ప్రమాదంలో చిక్కుకున్నదీ, లేనిదీ స్థిరపరచుకోవాలి. తక్షణ ఆర్థికావసరాల గురించి స్కామర్లు చెప్తున్నది నిజమేనా అని నిర్ధారించుకోవాలి. ఉదాహరణకు, ఫలానా బాలుడు లేదా బాలిక ప్రమాదంలో చిక్కున్నారనిగానీ, ఆసుపత్రిలో చేర్చాలనిగానీ ఫోన్ వస్తే, కంగారు పడకుండా, వివరాలు తెలుసుకోవాలి. ఫోన్ ద్వారా సంప్రదించిన వ్యక్తి చెప్పే ఆసుపత్రి లేదా ఇతరత్రా ప్రాంతాల వివరాలు తీసుకోవాలి. వీలను బట్టి, ఆయా ప్రాంతాల్లో ఉన్న స్నేహితులు, సన్నిహితులను సంప్రదించాలి. నేరుగా పిల్లలకు ఫోను చేయడం మరింత శ్రేయస్కరం. వారు ఫోన్లో మాట్లాడితే, ప్రమాదం లేదనే కదా అర్థం.



అంతేకాదు.. తమతమ పిల్లలతో మాట్లాడి, తద్వారా మనుమలు లేదా మనుమరాళ్లు ఎక్కడ ఉన్నదీ ఆరా తీయాలి. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడకుండా, నేరుగా రంగంలోకి దిగడం శ్రేయస్కరం కాదు. సహజంగా స్కామర్లు లావాదేవీలను వేగంగా, క్షణాల్లో చేయాల్సిందిగా ఒత్తిడి చేస్తారు. అలాంటి ఒత్తిళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగకూడదు. ఇతర కుటుంబ సభ్యులతో పరిస్థితిని ధ్రువీకరించుకోవడానికి లేదా వారిని సంప్రదించడానికి కూడా అవకాశం ఇవ్వకుండా హడావుడి చేస్తారు. కానీ, వారు చెప్పే ప్రతి మాటను నమ్మాల్సిన అవసరం లేదని గ్రహించాలి. అన్నిటి కంటే ముందు, తెలియని నంబర్ నుండి, ముఖ్యంగా వేరే ఏరియా కోడ్‌తో కాల్ వస్తే, అనుమానించాలి. తాత స్కామ్ నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి: ఏదైనా డబ్బు పంపే ముందు మనవడు లేదా మరొక సన్నిహిత కుటుంబ సభ్యునితో నేరుగా పరిస్థితిని ధ్రువీకరించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించావి/ బ్యాంక్ ఖాతా నంబర్లు లేదా సామాజిక భద్రతా నంబర్ల వంటి వ్యక్తిగత వివరాలను ఫోన్‌లో, ముఖ్యంగా అయాచిత కాలర్లతో ఎప్పుడూ పంచుకోవద్దు. స్కామ్ ప్రయత్నాన్ని అనుమానించినట్లయితే, వెంటనే అధికారులకు తెలియజేయాలి. కుటుంబంలోని ఇతర వ్యక్తులకు కూడా సమాచారం ఇవ్వాలి. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే, ఇలాంటి స్కామ్‌ల వలలో పడే అవకాశం ఉండదు.

## భారత్‌కు భద్రతా మండలిలో చోటు దక్కేనా?



ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని అత్యంత శక్తివంతమైన భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రారంభంలో ఐదు శాశ్వత, ఆరు తాత్కాలిక సభ్య దేశాలతో సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పడింది. ఇందులోని ఐదు శాశ్వత సభ్య దేశాలైన చైనా, ఫ్రాన్స్, రష్యా సమాఖ్య, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికాలకు 'వీటో' పవర్ ఉంటుంది. అంటే, మిగతా సభ్యదేశాలన్నీ ఒక తీర్మానాన్ని అంగీకరించినప్పటికీ, వీటో ద్వారా అది అమలుకాకుండా అడ్డుకునే అవకాశం ఉంది. 1963లో యుఎన్ చార్టర్‌కు జరిపిన సవరణలో తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను 6 నుంచి 10కి పెంచారు. ఐక్యరాజ్య సమితిలోని 193 సభ్య దేశాల్లో కనీసం 129 ఓట్లు సంపాదించిన దేశానికే భద్రతా మండలిలో రెండేళ్ల కాలానికి చోటు దక్కుతుంది. ఇలావుంటే, ఈక్వెడార్, జపాన్, మాల్టా, మొజాంబిక్, స్విట్జర్లాండ్ దేశాల సభ్యత్వం ముగిసినందున, ఇటీవలే, ఆ ఐదు దేశాల స్థానాల్లో పాకిస్తాన్, సోమాలియా, డెన్మార్క్ , గ్రీస్, పనామా దేశాలను ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ఎన్నుకుంది. పాకిస్తాన్ సెక్యూరిటీ కౌన్సిల్‌కు ఎన్నిక కావడం ఇది 8వ సారి. కాగా, భారత్ సార్వత్రిక ఎన్నికలు ముగిసి, నరేంద్ర మోదీ నాయకత్వాన ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ పూర్తికావడంతో, భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం అంశం మళ్లీ చర్చకు వస్తున్నది. ఎక్కువ సంఖ్యలో దేశాలు భారత్‌కు శాశ్వత సభ్యత్వాన్ని ఇవ్వాలనే కోరుతున్నాయని కేంద్ర మంత్రి జైశంకర్ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. దీనిపై చాలాసార్లు విస్తృతంగా చర్చ జరిగింది. చైనా వంటి దేశాలు వ్యతిరేకించడంతో ఈ ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఇప్పుడైనా ఈ అంశం ముందుకు వెళుతుందని ఆశిద్దాం.

## విప్లవకారుడు చేగువేరా ఒక పోరాట చిహ్నం

(జూన్ 14 చేగువేరా జయంతి సందర్భంగా)

గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజలకోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా. అన్యాయానికి, అక్రమాలకు, దోపిడీకి గురైన వారి కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన విప్లవ యోధుడు చేగువేరా. ఆయన మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి అతని పేరు ఒక నినాదం. అతని జీవితం ఒక పాఠం, పోరాటం నేర్పిన గురువు చేగువేరా. ఏర్నెస్టో 'చే' గువేరా ఒక అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతవేత్త, క్యూబా విప్లవంలో ప్రముఖ వ్యక్తి. 1928లో జన్మించిన గువేరా, యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతటా పర్యటించి, అక్కడి దేశాలలో ఉన్న అసమానతలు, పేదరికం చూసి కదిలిపోయాడు. లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిథ్యం అసమానతులను చూసి చలించి పోయాడు. ఈ అనుభవాలు అతనిలో విప్లవ భావాలను రగిలించాయి. ఈ ఆర్థిక అసమానతులకు, ఏక స్వామియే పెట్టుబడిదారీ వ్యవస్థకు, నూతన వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి ఒకే ఒక్క పరిష్కారం అది ప్రపంచ విప్లవమని భావించి క్యూబా విప్లవ ఉద్యమ నాయకుడుగా ఉదయించాడు చేగువేరా. గువేరా తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో ఫిడేల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొన్నాడు. ఈ విప్లవం విజయవంతమై, 1959లో క్యూబాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం స్థాపనకు దారితీసింది. గువేరా కొత్త ప్రభుత్వంలో పలు ఉన్నత పదవులు నిర్వహించాడు, వీటిలో పరిశ్రమల మంత్రి, నేషనల్ బ్యాంక్ అధ్యక్షుడు, సైనిక నాయకుడు కూడా ఉన్నారు. క్యూబా విప్లవం తరువాత, చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. 1965లో అతను బొలీవియాకు వెళ్లి అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం ప్రారంభించాడు. కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్ లో తిరుగుబాటుకు న్యాయకత్వం వహించడానికి బయలుదేరాడు. అక్కడ అతని ప్రయత్నం విఫలమైంది. కానీ 1967లో బొలీవియా సైనిక దళాలకు చిక్కి, కాల్చి చంపబడ్డాడు. చేగువేరా ఒక వైద్యుడు, కానీ తన వృత్తిని వదిలి ప్రపంచలో వివిధ దేశాలలో విప్లవాలకి నాంది పలికి అతను క్యూబా విప్లవంలో ఒక ప్రధాన నాయకుడుగా ఎదిగి లాటిన్ అమెరికా ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. అతను ప్రపంచవ్యాప్తంగా విప్లవం న్యాయం సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారాడు. చేగువేరా మరణం తరువాత, అతను ప్రపంచవ్యాప్తంగా ఒక చిహ్నంగా మారాడు. అతని చిత్రం, ముఖ్యంగా అతని బెరెట్ ధరించిన చిత్రం, ప్రపంచవ్యాప్తంగా విప్లవం, న్యాయం, సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారింది. అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూనే ఉన్నాయి. చేగువేరా ఒక సంక్లిష్టమైన మరియు వివాదాస్పదమైన వ్యక్తి, అతని జీవితం మరియు వారసత్వం గురించి చాలా చర్చ జరిగింది. అతని అభిమానులు అతని ధైర్యవంతుడు, నిబద్ధత కలిగిన విప్లవకారుడుగా చూపిస్తారు. అయితే అతనే విమర్శకులు అతన్ని నియంత ఆత్మ కుడిగా చెప్తారు. ఏమైనాప్పటికీ చేగువేరా చిత్రం ఒక ప్రపంచ వ్యాప్త చిహ్నంగా మారింది. స్వేచ్ఛ సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి అతను ఒక స్ఫూర్తిగా నిలిచాడు. అతని చిత్రం టీ షర్ట్ లు, పోస్టర్లు, కళాకృతులపై ముద్రించబడింది, ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాల్లో అతని విగ్రహాలు ఉన్నాయి.

**పూసపాటి వేదాద్రి**
9912197694

## పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజాపక్షం/దేవరకొండ: నియోజకవర్గంలోని కాంట్రాక్ట్ పనులు చేసే కాంట్రాక్టర్లు అడ్డగోలుగా గుంతలు తవ్వి రోడ్లను వేయకుండానే వదిలేస్తున్నారని అట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ అధికారులతో, కాంట్రాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టు చేసే కాంట్రాక్టర్లు టెండర్లు వేసి సిసి రోడ్లు మాత్రమే వేసి మిగతా బీటి రోడ్లను వదిలేస్తున్నారని ఎవరైతే ముందుగా బీటి రోడ్డుకు టెండర్లు వేస్తారో బిటి రోడ్డు అయిన తర్వాతే సిసి రోడ్లు వేసే కార్యక్రమం చేపట్టే విధంగా అధికారులు కాంట్రాక్టర్‌కు సూచించాలని ఎంఎల్ఏ తెలిపారు. ఇక ముందు కాంట్రాక్టర్లు అడ్డగోలుగా టెండ్లరు వేసే కాంట్రాక్టర్లు తప్పనిసరిగా పనులు చేస్తామని ధీమా ఉంటేనే టెండర్లు వేయాలని లేకుంటే మానుకోవాలని కాంట్రాక్టర్లను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి జాన్‌యాదవ్, బిక్కునాయక్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, గోవింద్, సురేష్‌గౌడ్, ఆర్అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ఎస్‌సి, ఈఈ, డిఈ, ఏఈ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాసీం సాహెబ్ సేవలు మరువలేనివి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లీశ్వరీ



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఉద్యోగిగా, సిపిఐ సానుభూతిపరుడిగా ఖాసీంసాహెబ్ సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లీశ్వరీ అన్నారు. గురువారం ఆకస్మీకంగా మృతి చెందిన ఖాసీంసాహెబ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిపిఐకి, పేదప్రజలకు ఖాసీంసాహెబ్ ఎనలేని సేవలందించారన్నారు. ఖాసీం సాహెబ్ మృతికి సంతాపం తెలిపి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్, ఇందిరాల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, దేవరం సుజాత,సోమగాని సైదులు, సోమగాని లక్ష్మి ,షేక్ రసూల్, చింతకుంట్ల విజయ, జెనిగ వెంకటేశ్వర్లు, రవీందర్, రేపాకుల వెంకయ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



ప్రజాపక్షం/బీబీనగర్ : మండల రెవెన్యూ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే గురువారం తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కరించాలని తహసిల్దార్‌ను కోరారు. ఆయన వెంట నాయబ్ తహసిల్దార్ భగత్, ఆర్ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులను పూర్తిచేయాలి



బొమ్మలరామారం : పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. మండలంలోని గురువారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కార పనులను పరిశీలించారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను సరిచేయాలని, పెండింగ్ లేకుండా ఎలాంటి తప్పులు లేకుండా వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ విజయ రామారావు, కంప్యూటర్ ఆపరేటర్ బాలు సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలపక్ష కమిటీ చొరవతో పనులు ప్రారంభం



ప్రజాపక్షం/అయిజ : ఎంతో కాలంగా పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణపు పనులు ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ మద్య సమన్వయ లోపంతో ఆగిపోవడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు బాధలను చూసి గత రెండు నెలలుగా బిడ్జి నిర్మాణ అప్రోచ్ పనులు పూర్తి చేయాలని నిరంతం పోరాడుతున్న విషయం తెలిసిందే అఖిల పక్ష కమిటీ పోరాటం మొదలు పెట్టిన తర్వాత విధ్యుత్ శాఖ వారు దారికి అడ్డంగా ఉన్న కరెంట్ స్తంబాలను తొలగించారు. అయినా అలస్యం కావడంతో ఆందోళనలు వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లను, అధికారులను అనేక మార్లు సంప్రదించింది. ఎట్టాకేలకు పనుల ప్రారంబించారు. బ్రిడ్జి నిర్మాణపు పనుల నిమిత్తం పోరాటానికి సహకరించిన అన్నీ పార్టీలకు, ప్రజా సంఘాలకు మిత్రులకు అఖిల పక్ష కమిటి నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాల పనుల పురోగతిపై సమీక్ష

అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



ప్రజాపక్షం/నల్లగొండ : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై నల్లగొండ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించా టరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పనాలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, ఆ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం అమలుపై అలసత్వం వహించరాదని, ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా, పనులను పూర్తి చేయడంలో జాప్యం కలుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మెప్మా పిడి కరుణాకర్, మండల విద్యాశాఖ అధికారిని అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య

ఎమ్మెల్యే వేముల వీరేశం



ప్రజాపక్షం/రామన్నపేట/నార్కట్ పల్లి : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అ న్నారు. గురువారం మండలంలోని దుబ్బాక గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫాం, అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే నాణ్యమైన కార్పోరేట్ విద్య అందిస్తుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధికి కృషి చేస్తూ తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయుల కొరత ఉన్నందున సొంత ఖర్చులతో నియమిస్తానని, పాఠశాలలో ఆవరణలో ఉన్న ఫైర్ స్టేషన్ వేరే చోటుకు తరలిస్తామని పాఠశాలల అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పూసబాలమని బాలనర్సయ్య, జడ్పీటీసీ పున్నా లక్ష్మి జగన్మోహన్, తహసీల్దార్ లాల్‌బహాదూర్, ఎంపీడీవో యాకుబ్‌నాయక్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, భిక్షంరెడ్డి, ఎంపిటిసిలు మాడూరి జ్యోతి, వనం హర్షిణిచంద్రశేఖర్, ఎండి.రేహాన్, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, గోదాసు పృద్వీరాజ్, సాల్వేరు లింగం, గంగుల రాజిరెడ్డి, అక్రమ్, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి బడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఈ కార్యక్రమంను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకువాలని నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంకు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఉమేష్ చారి, మండల విద్యాధికారి కుకూట్ల నర్సింహా, హై స్కూల్ హెడ్ మాస్టర్ రాములు, నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్తయ్య, నాయకులు సట్టు సత్తయ్య, పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, రాధారపు బిక్షపతి,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమ్మద్, ఇడుకుల్లా సంపత్,మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సిపిఐ శిక్షణా తరగతులు

పాల్వంచలో ప్రారంభించనున్న కూనంనేని

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 14, 15 తేదీలలో 150 మంది పార్టీ కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తొలి రోజు శిక్షణా తరగతులు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని ప్రసాద్ తెలిపారు. తొలి రోజు నూతన లేబర్ కోడ్స్ కార్మిక వర్గం పై ప్రభావం అనే అంశాన్ని ఎండి యూసఫ్ బోధిస్తారని ఆ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను యుగల్ రాయలు బోధిస్తారని ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కులం, మతం వర్గ పోరాటాలు అనే అంశాన్ని ప్రొ।। కాశీం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనే అంశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. సాంబశివరావు బోధిస్తారని పార్టీ నిర్మాణం నూతన సవాళ్లు అనే అంశాన్ని బాగం హేమంతరావు ఈనెల 15న ఉదయం 10 గంటలకు జరిగే తరగతుల్లో బోధిస్తారని ఆయన తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నూతన ఆర్థిక విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశాన్ని యుగల్ రాయలు బోధిస్తారని ఆయన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కౌన్సిల్ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

పాల్వంచలో : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణా తరగతులు పాల్వంచ లో జరగనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తెలిపారు. పాల్వంచ పట్టణంలోని దమ్మపేట రోడ్డులో గల సాయితేజ ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారన్నారు. ప్రొ।। కాశీం, యుగల్ రాయలు, ఏఐటియుసి అధ్యక్షులు ఎండి యుసఫ్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు శిక్షణా తరగతుల్లో వివిధ అంశాలు బోధించనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు : వెంకట్రావ్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: ప్రభుత్వ అధికారి, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఉద్యోగులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని చెప్పారు. సక్రమంగా పని చేసే వారని ప్రోత్సహిస్తామని, విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విధులకు హాజరు కావడంలేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడైందని ఆ శాఖకు సంబంధించిన అధికారికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైన అధికారులు తమ పనితీరును మార్చుకోని విధుల పట్ల బాధ్యతయుతంగా పని చేయాలన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

కలెక్టర్ దాసరి హరిచందన



ప్రజాపక్షం/నల్లగొండ : పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన ఛాంబర్ నుండి జిల్లాలోని ఆర్‌డిఓలు, తహసీల్దార్లతో ధరణి, సిఎం ప్రజావాణి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధరణిలో టిఎం33లోకి దరఖాస్తులు రాగానే తక్షణమే నోటీసు జారీ చేయాలని చెప్పారు. ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ తర్వాత పరిష్కరించే వాటికి క్షేత్రస్థాయికి వెళ్లి తప్పనిసరిగా తనిఖీ చేసి పరిష్కరించాలని చెప్పారు. తహశీల్దారుల లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంలో ఆర్‌డిఒలు పర్యవేక్షించాలని, తహశీల్దారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిఎం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై ఆమె సమీక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన 15 రోజుల్లోగా పరిష్కరించాలని, ఆన్‌లైన్‌లో వీటన్నిటిని పూర్తిచేయాలని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దినపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలపై రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్‌డిఓలు, తహశీల్దారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి

ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/తిరుమలగిరి: తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పంజ చాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఎన్నికల కోడ్‌తో నిలిచిన పనులను పరిశీలించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేసేలా పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాలు, పంజాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ఎస్ఈ, ఈఈ, డిఈ, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి



ప్రజాపక్షం/వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం చిత్తాపురం గ్రామంలో హత్యకు గురైన కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ చేగూరి పాపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొన్నారు. గ్రామంలో నర్సిరెడ్డి స్థూపం వద్ద ఎర్రజెండా ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ నర్సిరెడ్డిని హత్య చేసిన హంతకులకు తగిన శిక్ష విధించాల్సిన అవసరం ఉందని అకారణంగా హత్య చేశారని అన్నారు. నర్సిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరి రెడ్డి అనుచరులుగా ఉండి రైతులకు ట్రాన్స్ఫార్మర్లు, నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు. మోడీ మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని పలు రాష్ట్రాలలో ఆర్ఎస్ఎస్, బిజెపి కార్యకర్తలు సామాజిక కార్యకర్తలపై దాడులు, హత్యలు, మానభంగాలు జరుగుచున్నప్పటికీ చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం నర్సిరెడ్డి అంకితభావంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, నర్సిరెడ్డి భార్య కుమారులు ఇందిర, శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ళ యాదిరెడ్డి, ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,సల్వాద్రి రవీందర్,నరీగే యాదయ్య, మచ్చ లక్ష్మీ నారాయణ, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, రాచమల్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో తాగునీటి కష్టాలు

నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం

పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/నందికొండ : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజ్ మించి దాటిపోవడంతో నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ, పైలాన్ కాలనీలో ప్రతిరోజు తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దానితో కాలనీ వాసుల కష్టాలు అంతా ఇంతా కాదు. నిత్యం నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని సంబంధిత అధికారులను వివరణ కోరగా వారు రిజర్వాయర్లో నీటి నిల్వ సామర్థం అనేది పూర్తిగా అడుగుకు చేరుకుందని దానితో కాలనీల్లోకి పంపింగ్ చేసే మోటార్లకు నీరు అందటం లేదని రోజు పంపింగ్ మోటార్ల ద్వారా నీటిని పూర్తిగా ట్యాంకుల్లోకి నింపి ఆ తర్వాత కాలనీలోకి నీరు విడుదల చేయడం జరుగుతుందని ప్రస్తుత పరిస్థితిలో రిజర్వాయర్‌లో నీరు అడుగుకు చేరుకొని ఉండటంతో పంపింగ్ మోటార్లకు నీరు అందక కొద్ది నీటిని మాత్రమే ట్యాంకుల్లోకి నింపటం సాధ్యపడుతుందని అందువలన ఆ కొద్ది నీరు కొన్ని ప్రాంతాలకే సరిపోతుందని తర్వాత మళ్లీ కొంత నీటిని ట్యాంకుల్లోకి నింపి మళ్లీ కొన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నామని ఇలా కొద్ది, కొద్దిగా ట్యాంకులను నింపి ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా చేయవలసి వస్తుందని ట్యాంకులు పూర్తిగా నిండితే అన్ని ప్రాంతాలకు ఒకేసారి నీటి సరఫరా చేయొచ్చని కానీ రిజర్వాయర్‌లో నీరు అడుగుకు చేరుకొని ఉండటంతో అది సాధ్యపడటం లేదని అందుకే నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం, ఏర్పడుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నుండి హైదరాబాద్ వరకు, అదేవిధంగా రిజర్వాయర్ పరిసర ప్రాంతాలలో ఉన్న పట్టణాలు గ్రామాలకు మోటార్ల ద్వారా నీటి సరఫరా అనేది ఎటువంటి అంతరాయం లేకుండా సక్రమంగా జరుగుతుంటే స్థానికంగా ఉన్న మోటార్లకు నీరు అందకపోవటం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందని పక్క ఊళ్లకు పంపింగ్ చేసే మోటార్లకు నీరు అందినప్పుడు స్థానిక మోటార్లకు నీరు ఎందుకు అందటం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా రిజర్వాయర్ ఉండి కూడా నిత్యం ఇలా నీటి కష్టాలను ఎదుర్కోవడం ఏంటని అందుకు పాలకులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనిలో నీటి సరఫరాలో అంతరాయం జరగకుండా దానికి సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# ఫిట్‌నెస్ లేని బస్సులపై ఆర్‌టిఎ ఫోకస్

ప్రైవేట్ స్కూల్, కాలేజీల 201 బస్సుల గుర్తింపు

రెండు రోజులుగా కొనసాగుతున్న దాడులు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ స్కూల్, కళాశాలలకు చెందిన ఫిట్‌నెస్ లేని బస్సులపై ఆర్టీఏ అధికారులు ప్రత్యేక ఫోకస్ చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఆర్టీఏ అధికారులు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌లో ఫిట్‌నెస్ లేని 15 బస్సులను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. గడువు దాటి నెల రోజులైనా ఫిట్‌నెస్ టెస్టులకు రాని 201 బస్సులున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో కొన్ని పాఠశాలలు, కాలేజీల బస్సులు ఫిట్‌నెస్ టెస్టులు చేయించుకోకుండానే రోడ్డెక్కుతున్నాయి. దీంతో ఆర్టీఏ అఫీసర్లు రంగంలోకి దిగి ఎక్కడికక్కడ బస్సులను చెక్ చేస్తూ సరైన పత్రాలు లేని బస్సులను సీజ్ చేస్తున్నారు. రెండు రోజుల్లో ఫిట్ నెస్ లేకుండా రోడ్డెక్కిన 15 బస్సులను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అలాగే ట్యాక్స్ చెల్లించకుండా నడుపుతున్న 19 బస్సులపై కేసులు నమోదు చేశారు. రెండు రోజులుగా దాడులు నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ టెస్టులకు ఇంకా 201 బస్సులు రాకపోవడం గమనార్హం.

### గడువు దాటి నెల రోజులు

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో కలిపి 786 బస్సులు ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యాసంవత్సరం ప్రారంభం కావడానికి ముందు జూన్ 10 వరకు 786 బస్సుల్లో 495 మాత్రమే ఫిట్ నెస్ పరీక్షలను పూర్తి చేసుకున్నాయి. మంగళ, బుధవారం మరో 90 బస్సుల వరకు ఫిట్‌నెస్ టెస్టులకు వచ్చాయి. మొత్తంగా 585 బస్సుల ఫిట్‌నెస్ పూర్తి కాగా ఇంకా 201 బస్సులను స్కూల్, కాలేజీ యాజమాన్యాలు ఆర్టీఏ ఆఫీసుకు తీసుకురాలేదు. వాస్తవానికి మే 15తోనే జిల్లాలోని అన్ని బస్సుల ఫిట్‌నెస్ గడువు ముగిసింది. గడువు ముగిసి నెల రోజులు కావొస్తున్నా కొన్ని స్కూల్, కాలేజీల మేనేజ్‌మెంట్లు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




### నిరంతరం డ్రైవ్ నిర్వహిస్తాం : పెద్దింటి పురుషోత్తం, డిటిసి, కరీంనగర్



ఫిట్‌నెస్ టెస్టుల కోసం విద్యాసంస్థల యజమానుల ప్రతిబస్సును తీసుకురావాల్సిందే మేం నిరంతరం డ్రైవ్ నిర్వహిస్తాం. ఫిట్‌నెస్ టెస్టులకు రాని బస్సులను గుర్తించి ఆయా యాజమాన్యాలకు నోటీసులు పంపిస్తాం. ఇప్పటి వరకు 201 బస్సుల టెస్టులకు రావాల్సి ఉంది. ఇందులో కొన్ని 15 ఏళ్లు పూర్తయినవి కూడా ఉండొచ్చు. ఇలాంటివి ఉంటే మా దృష్టికి తీసుకురావాలి. ఫిట్‌నెస్ లేకుండా రోడ్డెక్కి అనుకోని ప్రమాదం జరిగితే అందుకు యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. తమ పిల్లలను పంపే బస్సులు, ఇతర వాహనాల విషయంలో ఏమైనా లోపాలుంటే తల్లిదండ్రులు కూడా ఫిర్యాదు చేయొచ్చు.

## బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చిలికి చిలికి గాలివానలా మారుతుంది



ప్రజాపక్షం/గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో కొంకల గ్రామంలో బి.సి కమ్యూనిటీ హాల్ కోసం గ్రామస్తులు తీర్మానం చేశారు. అనంతరం బి.సి కమ్యూనిటీ హాల్ కోసం 2021 సంవత్సరంలో 5 లక్షల ప్రొసిడింగ్ కాపీని ఇచ్చారు దాంతో నిర్మాణం మొదలు పెట్టారు కానీ అట్టి నిధులు సరిపోకపోవడంతో మద్యలోనే నిర్మాణపు పనులు ఆగిపోయాయి కానీ ఇప్పుడు ఆ నిర్మాణంపైనే ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అని టెండర్ పిలవడం జరిగింది ఏంటి ఈ అన్యాయం అని కాంగ్రెస్ నాయకుడు ఎనుముల నాగరాజు మండి పడ్డారు. దీనిపై ఎంపిడిఓకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చినా వర్కు జరగడం ఏంటని దీనిపై ఉన్నత అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎంపిటిసి చంద్రగౌడు కుట్రతోనే ఇటా చేశాడని ఇందుకు కారణం గ్రామంలో ముదిరాజ్ (తెలుగు) కులానికి చెందిన వారు ఎక్కువగా ఉండడమే అందుకు కారణం ఓటు హక్కుకోసమే ఇలా చేశాడని మందిపడ్డారు. బిసి కమ్యూనిటీ హాల్ అంటే అందరికి వర్తింస్తుంది కేవలం ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ఒక్క కులానికే అవుతుందని గ్రామస్తులు అంటున్నారు.ఏది ఏమైనా బి.సి.కమ్యూనిటీ హాల్ పేరు మీదనే నిర్మాణం కావాలంటూ కొన్ని కులాలు పట్టు బడుతున్నారు. ముదిరాజ్‌లపై, ఎంపిటిసి చంద్రగౌడ్‌పై కోపంతో ఊగిపోతున్నారు. చివరికి చిలికి చిలికి గాలివానలా మారక ముందే ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని నిర్మాణాన్ని ఆపాలని గ్రామస్తులు మాజీ సర్పంచు బతుకన్న, క్రిష్ణ, వెంకట నాయుడు, అంజనేయులు గౌడు, మద్దిలేటి ,గోపాల్ తదితరులు కోరుతున్నారు.

## నీట్ లీకేజీ పట్టదా!



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై తక్షణమే విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. గురువారం వరంగల్ శివనగర్‌లోని అండర్ బ్రిడ్జి జీవుల దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీట్ జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్లేకార్డులతో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షణాధి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జర్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు శివ, అభిరామ్, రాజు, సంతోష్, రమేష్, ప్రభాష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా..



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.మంత్రి సురేఖ మాట్లాడుతూ.. మొన్నటి దాకా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించే అవకాశం లేకపోయిందని, అయితే గురువారం మంత్రి ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తుండటంతో ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న మంత్రి సురేఖ సాధ్యమైనంత వరకు సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లోమాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు.

## మిషన్ భగీరథ సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మిషన్ భగీరథ నల్లా ఇంటింటి సర్వేను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలో గురువారం మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల పై ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ కనెక్షన్లు ఏర్పాటు చేసిన తర్వాత కుటుంబ సభ్యులు పెరగడంతో, తాగు నీటి అవసరాలు అనుగుణంగా ఏర్పాటు కోసం పది రోజులపాటు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మంచినీటి కనెక్షన్లు కుటుంబ సభ్యుల వివరాలు, నీటి అవసరాలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ అభివృద్ధి చేసిన ప్రత్యేక యాప్ లో నమోదును స్వయంగా పరిశీలించి నమోదు చేశారు. పెరిగిన కుటుంబాలకు అనుగుణంగా కావలసిన నీటి అవసరాలు గుర్తించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రత్యేక యాప్ సర్వే వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రాంతాలకు మరలండి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** వర్షాకాలం సమీపిస్తుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ముప్పు గ్రామాలను గురువారం తమ సిబ్బందితో సందర్శించారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో జంపన్న వాగు ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతాల గ్రామాలకు వరద నీరు వచ్చే ప్రమాదం ఉండడంతో గ్రామంలో ఉన్న గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం అందజేయాలని తెలిపారు. తాడ్వాయి మండలంలోని ఊరట్టం, ఎల్బక లోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించి వరదల సమయంలో తీసుకోవాల్సిన వివిధ జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. వాతావరణ శాఖ మరియు పోలీస్ శాఖ వారి సూచనలు మేరకు నడుచుకోవాలని ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఉండే విషయంలో పోలీసు వారికి సహకరించాలని తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్షం/రామాయంపేట:** కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు.గురువారం మండల పరిదిలోని తొనిగండ్ల గేటు వద్ద చోటుచేసుకుంది. రామాయంపేట వైపు నుండి మెదక్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహానాన్ని ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి హవేళి ఘన్‌పూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన చాకలి రాజయ్యగా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## ధరణి దరఖాస్తులపై శ్రద్ధ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సంబంధిత మండల తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకై ధరణిలో వివిధ స్టేజీ లలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. వివిధ మాడ్యులల్లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలు అందజేయాలని, పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ నరసింహరావు, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధికి బీజం వేసింది ఎడ్ల గురువారెడ్డి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి





**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ సాయుధ పోరాట యోదుడు , స్వాతంత్ర్య సమర యోధుడు, సిద్దిపేట నియోజక వర్గం తొలి శాసన సభ్యుడు ఎడ్ల గురువారెడ్డిసేవలు, అభివృద్ధి మరువలేనివని చిరస్మరణీయంగా గుర్తిండిపోతాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంఎల్ఏ చాడవెంకట్‌రెడ్డి. మున్సిపల్ చైర్మన్ కడవేరుగు మంజుల అన్నారు. గురువారం ఎడ్ల గురువారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంత అభివృద్ధికి మొదట బీజం వేసిందిఎడ్ల గురువారెడ్డిఅన్నారు. ఆయన మొట్ట మొదటి ఎంఎల్ఏగా ఎన్నికైన తర్వాత సిద్దిపేటకు విద్యుత్ తీసుకొచ్చారని,అదే విధంగా పేదవిద్యార్థులు, మారుమూల గ్రామాల వారికి ఉన్నత విద్య అందాలని సిద్దిపేట డిగ్రీ కళాశాల మంజూరు చేశారన్నారు. ఎంఎల్ఏగా,ఎంఎల్సిగా పనిచేసినప్పటికి సాధసీద జీవితాన్ని గడిపారాన్నారు. అలాగే తనకు వచ్చిన వేతనాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇచ్చేవారన్నారు. తన పదవి దిగిన తర్వాత వచ్చిన పింఛన్‌ను భారత కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చే వారన్నారు. ప్రజల కోసం, సిద్దిపేట ప్రాంత కోసం నిరంతరం ఆలోచించిన గొప్ప నాయకులు ఎడ్ల గురువారెడ్డి అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గురువారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకపోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట మొట్టమొదటి ఎంఎల్ఏ గురువారెడ్డి నేటి యువతరానికి మార్గదర్శి అన్నారు. గురువారెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. సిద్దిపేటలో డిగ్రీకళాశాలను ఏర్పాటు చేసి ఏంతో మందికి విద్యావంతులను తీర్చిదిద్దిన ఘనత గురువారెడ్డిది అని కొనియాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, టియుడబ్లుజే జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి, సిపిఐ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకట్రామ్‌రెడ్డి, మాజీ జెఎసి చైర్మన్ పాపయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూమయ్య, పిట్ల మల్లేశం, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్,నాయకులు బెక్కంటి సంపత్, బిక్షపతి, ప్రసన్నకుమార్, సుధాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐకి బాలమల్లు సేవలు అపూర్వం

**కొహెడ:** సిపిఐకి బాలమల్లు చేసిన సేవలు మరవలేనివని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.కొహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వేల్పుల బాలమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి పరామర్శించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వేల్పుల బాలమల్లు కొహెడ ప్రాంతంలో ప్రజా సమస్యలపై 30 ఏళ్లుగా సుదీర్ఘంగా పోరాటాలు నిర్వహించారని, పార్టీ నిర్మాణం కోసం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసారని, చిన్నతనం నుండే ఉద్యమాల వైపు ఆకర్షితులై నమ్ముకున్న సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు.బాలమల్లు అకాల మరణం చాలా బాధాకరం, తాను లేకపోవడంతీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి సీపీఐ తోడుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాకార్యవర్గసభ్యులు కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, మండల కార్యదర్శి ముంజ గోపి, జేరిపోతుల జనార్దన్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, తాళ్లపల్లి ఎల్లయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకుతో నష్టాలెన్నో..



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** నిషేదిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిర్మూలించడానికి కమిషనర్ ఆఫ్ పోలీసు అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో గురువారం టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ సూచనలతో వరంగల్ ప్రాంతంలో నిషేదిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెగడపల్లి డబ్బాలు నందు గల పీఎం కిరాణంలో కేయూసీ పోలీసుల సాయంతో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 1.77 విలువైన నిషేదిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను స్థానిక దుకాణాలకు విక్రయించేందుకు డంప్ చేసి ఉంచినట్లు ఒప్పుకొన్న నిందితుడైన గోవిందుల విష్ణును పోలీసులు విచారణ నిమిత్తం అప్పగించారు. నిషేదిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రవి కుమార్, దయాకర్, ఎస్సై శరత్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది,హెడ్‌కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుళ్లు సురేష్, కె. సాంబరాజు, ఎన్. సాంబరాజు, కేయూసీ పీఎస్ సిబ్బందిని సీపీ అభినందించారు.

## అధునాతన పద్ధతుల్లో విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషషేక్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల సమస్యలు పరిష్కరించడంతో పాటు అధునాతన పద్ధతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. గురువారం ఆయన స్టేషన్‌ఘనపూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని యూపిఎస్ పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, చిన్న చిన్న పనులకు మరమ్మత్తు చేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత, బోధనపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. నోట్ పుస్తకాలు, యూనిఫాం అందాయా, మధ్యాహ్న భోజనం అమలవుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్య పుస్తకాలు ఇవ్వడంతో పాటు యూనిఫాంలు ఇచ్చారని విద్యార్థులు తెలపడంతో సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొమురయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతో డిస్నీల్యాండ్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** దామెర మండలంలోని ఒగ్లాపూర్‌లోని డిస్నీల్యాండ్ విద్యార్థులు ప్రతీ ఏటా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ఎస్సెస్సీ ఫలితాలలో ప్రతి సంవత్సరం ముందంజలో నిలుస్తూ పేరు తీసుకు వస్తున్నారు. గత నెలలో విడుదలైన టెన్త్ ఫలితాలలో కూడా డిస్నీల్యాండ్ ఇ టెక్నో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. టెన్త్ ఫలితాలలో నాలుగు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగుర వేశారు. పరీక్షకు హాజరైన మొత్తం 122మంది విద్యార్థులలో 10/10 జిపిఏ ర్యాంకులు సాధించిన విద్యార్థులు నలుగురు మట్ట ప్రణీత్ యాదవ్,భూమ యశ్వంత్, మిట్టపల్లి శ్రీకాంత్, జాడి భవ్య ఉన్నారు. అలాగే 6గురు విద్యారులు 9.8 జిపిఎ, 10మంది విద్యారులు 9.7 జిపిఎ, 11మంది విద్యారులు 9.5 జిపిఎ, 8 మంది విద్యారులు 9.3 జిపిఎ, 16 మంది 9.2 జిపిఎతో 12 మంది 9.0 జిపిఎతో విద్యారులు ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య,డి.సదయ్య, బి. లక్ష్మి నివాసం, కరస్పాండెంట్ బి.శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేష్ భాను,డి.దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. కాగా డిస్నీల్యాండ్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో నాలుగు రాష్ట్ర ర్యాంకులతో విజయకేతనం ఎగురవేయగా హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా విద్యార్థులు, యాజమాన్యాన్ని అభినందించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, పాఠశాల యాజమాన్యాన్ని, తల్లిదండ్రులను రాధిక గుప్తా అభినందించారు.

## 15 నుండి సిపిఐ తరగతులు



**ప్రజాపక్షం/దామెర :** ఈ నెల 15,16 తేదీలలో ధర్మసాగర్‌లో జరుగనున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి కోరారు. గురువారం సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి అంబి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. కొట్టెపాక రవి మాట్లాడుతూ సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. జిల్లా సమితి సభ్యులు కండె నర్సయ్య, మండల కార్యదర్శి అంబి సాంబయ్య, నాయకులు చంద్రయ్య, శివ, అరుణ,సుజాత పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్ 2024 గురువారం ఘనంగా ప్రారంభమైంది.తొలుత హన్మకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుండి 3కే రన్ కార్యక్రమాన్ని వరంగల్ ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మజీ మేయర్, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగాప్రారంభించారు. హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు కొనసాగిన ఈ 3కే రన్‌లో వందలాది మంది నగర జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జర్నలిస్టులతో 3కే రన్ విజయవంతమైంది. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలను అతిథులు ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా వరంగల్ ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటీపడుతూ పని చేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆట విడుపు అని అన్నారు. జర్నలిస్టు సమస్యలను తన దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకుసిద్ధంగాఉన్నానన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని, సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జర్నలిస్టుల క్రీడలకు తమ ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి జాగాలను ఇప్పించేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోనాలుగు రోజులు జరుగనున్న జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్ 2024కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, 143 జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గాప్రసాద్, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధకర్, బూర్ల నరేందర్, పొడిశెట్టి విష్ణు వర్దన్, ఈసి మెంబర్‌లు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 18 నుండి రాజకీయ శిక్షణా తరగతులు

### డిహెచ్‌పిఎస్ నాయకులు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూ పాలపల్లి పట్టణంలో స్థానిక కొమురయ్యభవన్‌లోడిహెచ్‌పిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష, మరాఠీ కాంతారావు, రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ తరతరాల అణిచివేత అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష స్వామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించింది దళిత హక్కుల పోరాట సమితి అని అన్నారు. సమాజంలో తరతరాలుగా అంటరానితనమని అవమానియా దురాచారానికి అత్యంత దారుణంగాబలైపోతున్న దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, అణిచివేతలను ఎదురించి, సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యం చేయుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు 2024 జూన్ 18,19,20 తేదీల్లో లక్ష్మి నరసింహస్వామి ఫంక్షన్ హాల్, యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లా జరుగుతున్నాయని తెలియజేశారు. కావున పెద్ద ఎత్తున ఈ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను దళితులు, మేధావులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో దళితుల ఆర్థిక,రాజకీయ,సామాజిక,హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ని మరింత బలోపేతం చేయాలని, దళితులకు కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా, స్వయం ఉపాధి పథకాల అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్. పి.ఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసఫ్, పీక రవికాంత్, పెద్దమాముల సంధ్య, చిట్యాల పద్మ, చల్లూరి రక్షిత, రేవెల్లి రాధిక, ఆముదాపురం వైష్ణవి, చల్లూరి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపేట కాలనీవాసులకు న్యాయం చేస్తాం

### ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గుర్రంపేట ఎస్సి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలాచూస్తామనిజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు లోని ఎస్సి కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గుర్రంపేట గ్రామ ఎస్సి కాలనీకి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ లో బాంబు పేలుళ్ళు సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు,ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఈ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుంది. ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగిలి పోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, పెద్ద పెద్ద బొగ్గు పెల్లలు పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయి కదా నిజమా కాదా చెప్పాలని సింగరేణి అధికారులకు సూచించారు. సింగరేణి అధికారులు డేంజర్ మార్కు కు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్ళు వస్తున్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ ఉపరితల గానీ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డి గాని పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఇళ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. నిర్దేశిత కొలతల ప్రకారం గడ్డి గాని పల్లి గ్రామస్థులకు నష్టపరిహారం అందించి ఆర్ అండ్ అర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నాడు రాజస్థాన్ వలస కార్మికుడు పురోహిత్, ముడుపుగల్ కార్మికుడు భూముల వీరన్న లు నాటి మాజీ ఎమ్మెల్యే ఇంటిపై పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణిస్తే అతనికి ఆ ఇంటి యజమాని మాజీ ఎమ్మెల్యే న్యాయం చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తే అక్రమంగా కేసులు కేసులు పెట్టారు. కేసులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు. పెరుగుకుమార్, రేషపల్లి నవీన్ మాట్లాడుతూ పెయింటింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు పెడతారా అన్నారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే నాడు నాయకులు ప్రజలపై అక్రమంగా లాఠీ చార్జ్ చేశారన్నారు అప్పటి కేసులలో భాగంగా కార్మికులకు న్యాయం కోసం పోరాడిన నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు.అక్రమకేసులు ఎత్తివేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, తండ పెద్దులు ఇంద్రారెడ్డి భూముల బిక్షపతి, రాందాస్,చంద్రమౌళి,యాసమధు,బొడ్డుపెల్లియాకయ్యరాజు ఉన్నారు.



## కాగజ్‌నగర్‌లో కొత్త రకం మోసం






**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో కొంతమంది దుండగులు కొత్త రకం మోసాలకు తెర తీశారు. జైశ్రీరామ్ బియ్యం తక్కువ ధరకు అమ్ముతామని నమ్మించి రేషన్ బియ్యం అంటగట్టారు. మోసపోయిన మహిళల తెలిపిన వివరాల ప్రకారం. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడకు కారులో వచ్చిన ఇద్దరు యువకులు తక్కువ ధరకు జై శ్రీరామ్ బియ్యం అమ్ముతామని మహిళలను నమ్మించారు. క్వింటాళుకు కేవలం రూ. 5000 చొప్పున నాణ్యమైన జైశ్రీరాం బియ్యాన్ని అమ్మకం చేయడం జరుగుతుందని చెప్పి ఒక సంచిలో ఉన్న సన్న బియ్యాన్ని చూపించి మోసానికి పాల్పడ్డారు. తక్కువ ధరకు జైశ్రీరాం బియ్యం రావడంతో పట్టణానికి చెందిన నలుగురు మహిళలు బియ్యాన్ని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన వారు ఇంటికి వెళ్ళి బియ్యం సంచులను తెరిచి చూడగా అందులో రేషన్ బియ్యం, పురుగులతో ఉండటంతో మోసపోయామని గ్రహించారు.

## జులై 1నుండి అమలు కానున్న నూతన చట్టాలు

ఎస్పి జానకీ షర్మిల



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** జిల్లా ఎస్పి చొరవతో రిటైర్డ్ పీపీ రాములు కొత్త చట్టాల శిక్షణ ఆన్లైన్ తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా నందు గల 59 పోలీసు అధికారులు హాజరైనారు,గురువారం రోజు అందరూ అధికారులకు,సిబ్బందికి రాములు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత గురుంచి కూలంకషంగా వివరించారు.మారిన సెక్షన్స్,చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరిస్తూ..గత సెక్షన్లతో పోల్చినపుడే తొందరగా అవగతం అవుతాయని అన్నారు.కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరం అని,అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి,ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి,స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు,చార్జీషీట్ ఎలా తయారు చేయాలి.నిందితులకు శిక్షలు ఖరారు చేయడంతో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి,తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పుల గురించి వివరించారు.సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాదానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి,సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.జులై 1వ తేది నుండి దేశ వ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన(1) భారతీయ న్యాయ సంహిత,(2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,(3) భారతీయ సాక్ష్యా అధినియం.2023.వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం అని,కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని ఎస్పీ వివరించారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు.అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కొరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** జల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమ నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు.119 వయస్సు గల పిల్లలు జిల్లాలో 1,92,000 మంది ఉన్నారని,ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలను అందించాలని సూచించారు.నులిపురుగుల వలన పిల్లలలో కలిగే నష్టాలు,మాత్రలను వేసుకోవడం వలన కలిగే లాభాలను పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలు,కళాశాలలు,పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.విద్య,వైద్య,పంచాయతీ,శిశు సంక్షేమం,డిఆర్డిఓ శాఖల సమన్వయంతో నులిపురుగుల నియంత్రణకు వందశాతం పిల్లలకు మాత్రలను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ధన్‌రాజ్,జడ్పి సీఈఓ గోవింద్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి,డిడబ్ల్యూఓ నాగమణి,అదికారలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను నడుపుతూ పట్టుబడ్డ 60 మంది మైనర్లు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో దాదాపు 60 మంది మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డారని టౌన్ ఏసిపి నరేందర్ తెలిపారు. పట్టుబడిన మైనర్ల నుంచి వాహనాలు స్వాధీన పరుచుకున్నామని గురువారం వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మైనర్లు ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించామన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి గురించి ఉదహరించారు. పట్టుబడ్డ వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెడుతున్నామని, మరోసారి పట్టుబడితే మైనర్లకు వాహనాలిచ్చే యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఏసిపితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్, స్వామి, ఎస్సైలు ఇషాక్, శనిగల శ్రీకాంత్‌లతో పాటు ఇతర అధికారులున్నారు.

# గుర్తింపు పత్రం ఇవ్వండి : ఏఐటియుసి




రాజకీయ జోక్యాన్ని అరికట్టండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటికీ గెలిచిన కార్మిక సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వలేదని, వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు జరుపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా గెలిచిన సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యం తో అడ్డుకుటుందని ఆయన ఆరోపించారు. గెలిచిన సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలను చర్చించేందుకు జరిగే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు జరుగడంలేదని ఆయన ఆరోపించారు. సింగరేణి లో గత ప్రభుత్వం మరియు గుర్తింపు సంఘం తప్పుడు నిర్ణయాల వల్ల కార్మికులు చాలా నష్టపోయారని, కొత్త గనులు తీసుకరాకపోవడం వల్ల సంస్థ అభివృద్ధి వెనుకబడిందని ఆయన అన్నారు. సింగరేణి లో గతంలో జరిగిన విధానాలను వ్యతిరేకిస్తూ మొన్న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ని గెలిపించారని, ఏఐటియుసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తో గాని, యాజమాన్యం తో గాని పోరాటాలు చేసి సాధిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని విడనాడి గుర్తింపు పత్రం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కి దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, కొత్త గనులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో కొత్త గనులు ప్రైవేటు వారికి ఇవ్వకుండా కంపెనికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రస్తుతం ఉన్న యంత్రాలు అన్ని చెడిపోయాయని, దీని వల్ల కార్మికులు బొగ్గు ఉత్పత్తిలో ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే కొత్త యంత్రాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యం ను డిమాండ్ చేశారు. సింగరేణి లో అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను అధికారులకు చెల్లిస్తున్నారని, కార్మికుల కు చెల్లించడం లేదని కనుక వారికి కూడా ఆదాయపు పన్ను చెల్లించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగం కోసం 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని గత మూడు నెలల క్రితం ఏఐటియుసి చేసిన విజ్ఞప్తి మేరకు యాజమాన్యం వయసు పెంపు ను అంగీకరిస్తూ సర్క్యులర్ జారీ చేసిందని ఆయన తెలిపారు, దీని వల్ల ఇప్పటికే 35 సంవత్సరాలు దాటి 40 సంవత్సరాలు గల డిపెండెంట్ లు దాదాపు 600 పైగా ఉన్నారని వారందరికీ సింగరేణి లో ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు స్వంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలాన్ని ఇచ్చి, 25 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పై నిరంతరం ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, నాయకులు ఎల్ ప్రకాశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, మహేందర్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, నేరెళ్ళ తిరుపతి, పి.రమేష్ గౌడ్, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మి నారాయణ, బండారి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, చెప్యాల మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగీ నిర్దిష్టమైన ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండాలి



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా నిర్దిష్టమైన ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. రిటైర్మెంట్ ప్రణాళిక రూప కల్పన, భీమా వల్ల ఉపయోగాలు, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు, ఆర్థిక అంశాల్లో మహిళల పాత్ర వంటి పలు అంశాలను జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషికి వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక ఉండాలని, పటిష్టమైన ఆర్థిక ప్రణాళిక ఉండటం వల్ల మన జీవనం మెరుగవుతుందని, మన జీవితంలో వచ్చే ఖర్చులను ముందుగా అంచనా వేసి దాని ప్రకారం అవసరమైన ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఆర్థికంగా పటిష్టంగా ఉండటం వల్ల మనకు మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఆపద సమయంలో ఉపయోగ పడతాయని, భవిష్యత్తులో వచ్చే పిల్లల చదువు, పెళ్ళిలు వంటి ఖర్చులకు వినియోగించుకోవచ్చని,మన ఆదాయంలో కొంత భాగం భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని, చిన్న మొత్తంతో నైనా ఆదా చేయడం ప్రారంభించాలని, అవసరం లేనప్పుడు మనం డబ్బును ఆదా చేస్తే, అవసరం వచ్చినప్పుడు ఆదా చేసిన నగదు మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రతి ఉద్యోగి కాంపౌండింగ్ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు కోసం మనం ఆదా చేసే సొమ్ము మార్కెట్‌లో పెట్టుబడిగా పెడితే మంచి రిటర్న్ వస్తాయని, ఎంత సమయం మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే అంత అధికంగా లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. రిటైర్మెంట్ సమయానికి మన అవసరాలు, బాధ్యతలు తీరిపోయి, రిటైర్మెంట్ జీవితం సాఫీగా ప్రశాంతంగా గడిపేలా ఆర్థిక ప్రణాళిక ఉండాలని, మన దగ్గర ఉన్న నగదును చాలా ఆలోచనతో సరిగ్గా పెట్టుబడులు పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎల్ఐసిఎస్‌బిఐ లైఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్స్, ఎస్.బి.ఐ బ్యాంకు నుంచి వచ్చిన ఆర్థిక నిపుణులు వివిధ పాలసీలను వివరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి




ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజాపక్షం/కడెం :** గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మవ బొజ్జు పటేల్ అన్నారు.కడం మండలంలోని ఎంపీడిఓ కార్యాలయం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కారింస్తామన్నారు.కడం ప్రాజెక్టుకు దాదాపుగా మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయన్నారు.రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని,త్వరలో రైతులు కష్టాలు తిరుతాయాని పేర్కొన్నారు.గ్రామాల్లో కరెంటు కోతలు లేకుండా కరెంటు శాఖ అధికారులు చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి స్థానిక డాక్టర్లు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహనా కల్పించాలన్నారు.ఫారెస్ట్ అధికారులు పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు ఇబ్బంది పెట్టొద్దని అన్నారు.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు పూర్తి కాకముందే ప్రజలు అందులో ఉంటున్నారని,అది మంచి పద్ధతి కాదని,ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలనీ కోరారు.నిజమైన నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికీ ఇండ్లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ.ఎంపీడీఓ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్



జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి
ఎస్ పి అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. అనంతరం ప్రభుత్వ విప్ అది. శ్రీనివాస్ మాట్లాడారు. డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువత ఉద్యోగ అవకాశాలని.అందిపుచుకోవాలని, కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కదుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలి




పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సమాజంలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలలో బాధితులకు న్యాయం జరుగుతుందనే నిజమైన నమ్మకాన్ని పోలీసులు కల్పించాలని పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు రిసెప్షనిస్ట్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పిదప సిబ్బంది వివరాలు, పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏరియాలో అధికంగా జరుగుతున్న నేరాలు, వాటిని ఏ విధంగా నియంత్రణ చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో మర్యాదగా ప్రవర్తిస్తూ ఆలస్యం చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పోలీసు సిబ్బంది బాధ్యతతో ప్రవర్తిస్తూ క్రమశిక్షణగా విధులను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఫ్రీ ఫెయిర్, ప్రశాంతంగా ఎన్నికల ముందు ప్రచార కార్యక్రమాలు, ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ లను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పోలీసు అధికారులు సాధారణ విధుల పైన దృష్టి పెట్టడంతో పాటు నేరాలకు సంబంధించిన వివరాలు, లా అండ్ ఆర్డర్ సంబంధిత పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జూలై 12024 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు2024 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం చట్టాలు అమలవుతున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. సమాజంలో జరిగే నేరాల నియంత్రణ కొరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దానికి అనుగుణంగా ప్రతి పోలీసు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ మోహన్, ఎస్ఐ మేకల సంతోష్, ప్రసన్నలు తదితరులు పాల్గోన్నారు.

## అమ్మ ఆదర్శపాఠశాలతో విద్యకు కొత్తరూపు



ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యాబోధన
కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యాబోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. గురువారం కరీంనగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదే విధంగా వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబి రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్‌లో పెట్టవద్దని పేర్కొన్నారు. జులైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల వివరాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ హెచ్‌ఎంను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్‌రావు, ఎంఈవో మధుసూధనాచారి తదితరులు పాల్గోన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతు పనుల పరిశీలన



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కోనరావుపేట మండలం కొలనూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎం? బడి బాటలో కొత్తగా ఎన్ని ప్రవేశాలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోనరావుపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లాలు, ఇతర పనులను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అక్కడి నుంచి ధర్మారం రాంనగర్ లోని స్కూళ్ళో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు.

### మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఆరా

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కొనసాగుతుండగా, ధర్మారంలో సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి? ఇప్పటిదాకా ఎన్ని పూర్తి అయ్యాయో తెలుసుకున్నారు. ఆ వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై కలెక్టర్ స్థానిక మహిళలతో మాట్లాడి, రోజు ఎన్ని గంటలు నీళ్ళు వస్తున్నాయో వివరాలు సేకరించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ పాల్గొన్నారు.



SHRIRAM Finance
**వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS25T 4502 | MAHINDRA BOLERO-P | RAJASHEKHAR KONDAGURLA | 2019 |
| 2 | TS25 9211 | JOHN DEERE 5310 HARVESTER | BHASKAR PALLA | 2017 |
| 3 | TS32T 8026 | TATA VISTA DIESEL -P | KUMAR RAPAKA | 2015 |
| 4 | AP07TD 4459 | AL 3718 IL FBT | SRINIVAS ANAPARTHI | 2013 |
| 5 | TS12UD 1870 | AL E COMET 1214 FBT | RAJENDER RENUKUNTLA | 2018 |

AUCTION DATE : 15-06-2024
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED
1st Floor, H.No. 6-159, Above DCC Bank, Reddy Colony, Bhupalpally Jayashnakar Bhupalpally 506169,
Cell : 9885526200, 9347435666

# రాజ్యాంగ హక్కుల రక్షణకు పోరాడుదాం

## డిహెచ్‌పిఎస్ నేతలు ఏసురత్నం, అనిల్‌కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజ్యాంగ కల్పించిన హక్కుల రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) గౌరవ అధ్యక్షులు కె.ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు అన్నిరంగాలలో వెనుబడిఉన్నారని, సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి, కులనిర్మూలన కాగితాలకే పరిమితమైనదన్నారు. ఈనెల 18, 19, 20వ తేదీలలో యాదగిరిగుట్టలో జరగనున్న డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను హైదరాబాద్ హిమాయత్ నగర్ మగ్దూం భవన్‌లో రాజ్‌బహదూర్ గౌడ్ హాల్‌లో గురువారం విడుదల చేశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఏసురత్నం, అనిల్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎ.సహదేవ్, సహాయకార్యదర్శి జె.కుమార్, నరేందర్, రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసురత్నం, అనిల్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత, గిరిజన, బలహీనవర్గాల హక్కుల కోసం అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక, ప్రైవేటీకరణ విధానాలతో అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. కొత్తగా ప్రభుత్వరంగ పరిశ్రమలను స్థాపించకపోగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడంతో దశలవారీగా రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ద్వారా ప్రైవేటీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి అనేక రాయితీలను పొందుతున్న ప్రైవేట్‌సంస్థలు రిజర్వేషన్‌లను పక్కన పెడుతున్నాయన్నారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించాల్సిన ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్‌లు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తు న్న విధానాలు రిజర్వేషన్‌ల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించాల్సిన 15 శాతం శాతం నిధులను ఏనాడు కేటాయించలేదన్నారు. కేటాయించిన కొద్దిపాటి నిధులను కూడా దళితుల అభివృద్ధికి ఉపయోగించకుండా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నిరంగాల్లో వెనుకబడిన దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయంగా చైతన్యం తీసుకొచ్చేందుకు రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఏసురత్నం, అనిల్ కుమార్ తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 15న విజేత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఈనెల 15న పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లింగ్ ఆఫ్ రియాక్టర్, సెంట్రీఫ్యూజ్, డ్రైయర్స్, పౌడర్ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్‌లో ఉద్యోగాలకై 26 ఏండ్లు వయస్సు కలిగి బీఎస్సీ కెమిస్ట్రీలో 2020 నుంచి 2024 వరకు పాసైన వారు అర్హులని, టెక్నికల్ ట్రైనీ, సెల్ఫ్ డ్రైవెన్ టీమ్స్‌లో 20 ఏండ్ల వయస్సు కలిఇ 60 శాతం మార్కులతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన వారు అర్హులని వివరాలకు 7993319545 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.







## బయ్యారం ఉక్కు ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

### కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు, కార్యకర్తలు



**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి :** బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా వామపక్షనేతలపై అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కేసులుపెట్టిన నేపథ్యంలో గురువారం వామపక్ష పార్టీల నేతలు కార్యకర్తలు మహబూబాద్ జిల్లా కోర్టుకు హాజరయ్యారు ఈసందర్భంగా సిపిఐ, సిపిఐఎం నేతలు బి.విజయసారథి ఆకుల రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంతో మాట్లాడి వామపక్షనేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. హాజరైన వారిలో వామపక్ష నేతలు సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ సమ్మెట రాజమౌళి సామ పాపయ్య వరిపెల్లి వెంకన్న చింతకుంట్ల వెంకన్న పోగుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్, మేక వీరన్న తండ మాధవి కనకం పద్మ ఉన్నారు.









## కొత్తగనుల ఏర్పాటుకు కృషి

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. గురువారం కేటీకే 5ఇంక్లైన్‌లో రాజ్ కుమార్, కేటీకే1 ఇంక్లైన్ రమేష్ ద్వారా సమావేశం (గేట్ మీటింగ్)లో వారు పాల్గొన్నారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండీ అసిఫ్ ఫాష, పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గంగసారపు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్, రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కార్మికులకు డిపెండెంట్ వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు చేయించిన ఘనత ఎఐటియుసిదేనన్నారు. సింగరేణి ఎన్నికల సందర్భంగా మెనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను ఎఐటియుసి నాయకత్వంలో తప్పకుండా నెరవేర్చే విధంగా చూస్తామన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్మికులకు రావలసిన లాభాల వాటా త్వరలోనే రావడానికి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్మికులకు సొంత ఇంటి కలను తప్పకుండా ఇప్పించి తీరుతామన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణిని సమస్యల పరిష్కారానికి పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, నాగేంద్ర బాబు, రాజేందర్, తుమ్మల పెల్లి శ్రీనివాస్, సమ్మిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, చుక్కయ్య, ఎస్.తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్, సుధాకర్, రమేష్ రెడ్డి, సిసిందర్, రామక్రిష్ణ, శ్రీధర్, కేటీకే 1 ఇంక్లైన్లో బ్రాంచ్ నాయకులు ఎండి రాజు మహమ్మద్, నూకల చంద్రమౌళి, టెక్నీషియన్ ఫిట్ సెక్రటరీ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, షిఫ్ట్ ఇన్చార్జిలు, మైనింగ్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



















Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## గ్రేటర్ హైదరాబాద్‌లో భారీవర్షం..

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమై భారీ వర్షం కురిసింది. వర్షం పడుతుండటంతో ప్రజలు ఉపశమనం పొందారు. నగరంలోని మలక్‌పేట్, చాదర్ఘాట్, మాదన్నపేట, సైదాబాద్, సంతోష్ నగర్, ఎల్‌బి నగర్, నాగోల్, వనస్థలిపురం, బిఎన్ రెడ్డి నగర్, హయత్‌నగర్, మీర్‌పేట్‌లలో భారీవర్షం కురిసింది. వర్షం కురువడంతో వరదనీరు రోడ్లపైకి చేరడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈదురుగాలుల ధాటికి చాలా చోట్ల చెట్టకొమ్మలు విరిగిపడ్డాయి. జిహెచ్‌ఎంసి విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. విరిగిపడిన చెట్లను తొలగించారు. వరదనీరు తొలగింపునకు ఈవిడిఎం యంత్రాంగం ముమ్మరంగా చర్యలు చేపట్టింది.

## గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి మెయిల్ హ్యాకింగ్

### మెయిల్స్ వస్తే ప్రతిస్పందించవద్దు : అధికారులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా, బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పేరుతో ఉన్న sriburravenkatesham@gmail.com హ్యాకింగ్‌కు గురైందని అధికారులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. హ్యాకింగ్‌కు గురైన జి మెయిల్ నుంచి వచ్చే మెయిల్స్, వాట్సాప్ సందేశాలకు ప్రతిస్పందించవద్దని, హ్యాకర్స్ ఆ మెయిల్‌తో ఎవరినైనా సంప్రదించడానికి ప్రయత్నిస్తే ఆ ఖాతాను బ్లాక్ చేయాలని అధికారులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ఆ హ్యాకర్‌ను, నేరస్థుడిని గుర్తించగలిగితే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# పేదల హక్కుల కోసం పోరాటం చేసేది సిపిఐ

### పల్లా వెంకట్‌రెడ్డి




**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ :** పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది సిపిఐ మాత్రమేనని పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిపిఐ కౌన్సిల్ కార్యవర్గ సమావేశానికి పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో పేదల పక్షాణ నిరంతరం పోరాటం చేసి వారి హక్కులను సాధించిన ఘనత సిపిఐది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ ప్రభుత్వంపై పోరాటం చేసి వేలాది మంది కమ్యూనిస్టులు బలిదానం చేశారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిందన్నారు. గ్రామాలలో పనులు లేక నగరాలకు వలస వచ్చి గూడులేక ఇంటి అద్దెలు చెల్లించలేని పేద ప్రజలకు గుడిసెలు వేయించి ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐకి ఉందన్నారు. దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను బిజెపి కార్పొరేట్‌లకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో కలసి పోటీ చేసినప్పటికీ ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి గ్రామ శాఖలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ ఆర్‌కేనగర్‌లో సిపిఐ అధ్వర్యంలో జరిగిన ప్రజా బహిరంగసభలో పల్లా వెంకట్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో రాజకీయాలు ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు గుర్తించాల న్నారు. దేశంలో బిజెపి ధర్మంపేరు చెప్పి హిందువులకు అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను తనకు అనుకూలంగా ఉన్నా అదాని, అంబానిలకు దారదత్తం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో కమునిస్టులు బలం పెరిగితే తప్పా పేదలకు న్యాయం జరగదన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆదోజు రవీంద్రచారి, మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, యాదగిరి, నర్సింహ్మా, ప్రసాద్, నవనీత, నారాయణరెడ్డి, వేణుగోపాల్ చారి, మల్లయ్య, జమీల, బారత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వండి : పర్వతాలు




**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కోరారు. గురువారం శేరిలింగంపల్లి సిపిఐ నియోజకవర్గ కమిటీ సమావేశం మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ సిపిఐ కార్యలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి పర్వతాలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణచారి, సిపిఐ శేరిలింగంపల్లి మండలకార్యదర్శి రామకృష్ణ, దళిత పోరాట సంఘం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు కాసిం, నాయకులు కొండలయ్య, నారాయణ, చంద్రమ్మ, వెంకటేష్, దేవేందర్, సుధాక పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/కొత్తూరు:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభ్యమవుతుందని కొత్తూరు ఎంపిపి పిస్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్య అభ్యసించాలని పేర్కొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** బడి బాట కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి ఇంజాపూర్ గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, కాపీలు తుర్కయంజాల్ మున్సిపాలిటి 14వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డితో కలిసి వైస్ చైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగాకృష్ణగౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటి మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, ఆపిల్ కాలనీ అధ్యక్షులు నాయిని చెన్నారెడ్డి, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు జయత్ రామ్ పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా ఉంటా..

**ప్రజాపక్షం/షాబాద్ :** బిఆర్‌ఎస్ కార్యకర్తకు అండగా ఉంటామని జడ్‌పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త ఈగ సురేందర్‌రెడ్డి రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. అతడి కుటుంబానికి అప్పనహస్తంగా రూ. 3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ప్రమాదం జరిగినప్పుడు రెండు లక్షలు ఇవ్వాలని బిఆర్‌ఎస్ నిర్ణయిందన్నారు. నావంతు సహయంగా రూ. లక్ష రూపాయాలు మొత్తం కలిపి మూడు లక్షలు అందజేశామ్మన్నారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, మధుసుదన్ రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోయ్‌లుక్కాస్ షోరూమ్ ప్రారంభం




**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** గచ్చిబౌలిలోని కొండాపూర్‌లో జోయ్‌లుక్కాస్ షోరూం ఏర్పాటు చేశారు. షోరూమ్‌ను సినీ నటీ దివివదిత్య, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మేన్ జోయ్ అలూక్కాస్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడీ గాంధీ హాజరై ప్రారంభించారు. సినీ నటీ దివివదిత్య మాట్లాడుతూ షోరూంలో నాణ్యతతో అభరణాలు అందుబాటులో ఏర్పాటు చేశారని, మహిళలకు ఈ షోరూమ్ చక్కని వేదిక అని తెలిపారు. జోయ్‌లుక్కాస్ చైర్మేన్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ గచ్చిబౌలిలోని కొండాపూర్‌లో జోయ్‌లుక్కాస్ రెండవ షోరూమ్‌ను ఏర్పాటు చేస్తున్నామ ని, కష్టమర్ల అభిరుచికి అనుగుణంగా లక్షలాది డిజైన్స్, కలక్షన్స్‌లను కష్టమర్లకు కావలసిన రీతిలో అందించాడానికి ముందుకు వచ్చామని తెలిపారు.

## బిగ్ 'సి'లో శాంసంగ్ గెలాక్సీ ఎ వన్ సూపర్ సేల్




**హైదరాబాద్ :** మొబైల్ ఫోన్ల రంగంలో దిగ్గజ సంస్థ శాంసంగ్‌కు చెందిన గెలాక్సీ ఎ వన్ సిరీస్ మొబైల్స్ సూపర్ సేల్ తమ సంస్థ షోరూమ్ లలో జూన్ 14 తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలుగు రాష్ట్రాలలో నెంబర్ వన్ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి' ఫౌండర్ సీఎం డి శ్రీ బాలు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంసంగ్ అత్యాధునిక గెలాక్సీ ఎ వన్ సిరీస్ మొబైల్ ఫోన్ల సూపర్ సేల్ తెలుగు రాష్ట్రాలలోని తమ షోరూమ్లన్నింట్లోనూ ఈనెల 14వ తేదీ నుంచి విక్రయించనున్నట్లు తెలిపారు. అత్యంత అధునాతనమైన ఫీచర్లతో కూడిన ఈ ఎవన్ సిరీస్ మొబైల్స్ ప్రారంభపు ధర రూ. 39,999 గా ఉందని ఆయన తెలిపారు. అధునాతనమైన ఈ శాంసంగ్ గెలాక్సీ ఎ వన్ సిరీస్ స్మార్ట్ ఫోన్లు అద్భుతమైన సాంకేతికతకు ప్రతిరూపాలని పేర్కొన్నారు.

## అక్రమ లేఔట్‌లపై చర్యలు తీసుకోవాలి

### చీఫ్‌సిటీ ప్లానర్‌కు బిజెపి కార్పొరేటర్ల ఫిర్యాదు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఎన్‌రెడ్డి నగర్‌లో లేఔట్ దరఖాస్తుదారులు నిబంధనలను అతిక్రమించారని బిజెపి కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ మేరకు జిహెచ్‌ఎంసి చీఫ్ సిటీప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్‌ను గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. బిజెపి కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, రంగ గుప్త మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లేఔట్‌లకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో 65 ఎకరాల ఒక భారీ లేఔట్‌లో నిబంధనలను అతిక్రమించారని తెలిపారు. జోనల్ పరిధిలో ఉన్న సిటీ ప్లానర్లు అక్రమ లేఔట్ ఏర్పాటు చేస్తున్న సంస్థలతో లాలూచీ పడటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. తక్షణం అక్రమ లౌఔట్‌లపై చర్యలు చేపట్టాలని కోరారు.

# నిబద్ధతతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** అధికారులు..పాలక వర్గం నిబద్ధతతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత పాలకులు, అధికారుల నిర్లక్ష్య వైఖరీ కారణంగానే చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం, పాత జాతీయ రహదారి నిర్మాణాల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుందని వివరించారు. వరదలు వస్తే నీరు వెళ్ళేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించలేదని, దాంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడమే కాకుండా చిన్నపాటి వర్షానికి ఇళ్ళల్లో నీరు చేరుతుందని తెలిపారు. పాత జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ప్లాన్ సక్రమంగా లేకపోవడం, రైల్వే బ్రిడ్జి నిర్మాణాల్లో ఆలస్యంగా వ్యవహరించడంతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మౌలిక సౌకర్యాల విషయంలో అధికారులు, పాలకులు కృతనిశ్చయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. జనాభాకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వాహనాల పార్కింగ్ విషయంలో మెయిన్ రోడ్డులో వ్యాపారాలు సైతం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు, భవన యజమానులు ముందుకు వస్తేనే సుందరీకరణ చేసే దిశగా తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యుడు పి.వెంకట్‌రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, ఆశన్న గౌడ్, చెంది తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు కలగొద్దు

### హెచ్‌ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వర్షాకాలంలో మెట్రో రైల్ సేవలలో ఎలాంటి అంతరాయం లేకుండా, ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ ఎం.డి. ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. బేగంపేట్‌లోని మెట్రో భవన్‌లో గురువారం వర్షాకాల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌విఎస్ రెడ్డి, కెవిబి రెడ్డి, ఎల్ అండ్ టి హెచ్‌ఎంఆర్‌ఎల్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, ఓ అండ్ ఎం కంపెనీ కియోలిస్, హెచ్‌ఎంఆర్, తదితర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో రైలు సేవలను నిరంతరాయంగా నడపడం, ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్‌విఎస్ రెడ్డి అన్నారు. సీనియర్ ఇంజనీర్లందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. మెట్రో రైలు కార్యకలాపాలను 24/7 పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో రైలు సేవలకు అంతరాయం కలగకుండా, ట్రాన్స్‌కో ఫీడర్ ట్రిప్ అయినట్లయితే, తక్షణమే ప్రత్యామ్నాయ ఎలక్ట్రిక్ ఫీడర్లకు మార్చడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విస్తరణ జాయింట్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం, సీలింగ్ చేయడం, వర్షపు నీటి స్పౌట్లు, పైపులను శుభ్రపరచడం, రెయిన్ వాటర్ గట్టర్ లీకేజీలను నివారించడానికి జాయింట్ల సీలింగ్, వయాడక్ట్స్‌పై చెట్లను తొలగించడం, శుభ్రపరచడం తదితర చర్యలు తీసుకోవాలన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/కేశంపేట:** కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ పాలమాకుల జిమ్స్ హోమియోపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణాన్ని రక్షించుకునేందుకు ప్రజలు ప్లాస్టిక్ వాడకూడదని, గోనె సంచులను వాడాలని, మొక్కలను నాటి పెంచాలని, శబ్ద కాలుష్యాన్ని నివారించాలని ఆసుపత్రి వైద్యులు ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పూనమ్ సుతర్, విరాజ్‌కుమార్, పంచాయితి కార్యదర్శి సత్యనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ బదిలీలు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖలో జరిగిన అక్రమ బదిలీలను రద్దు చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డికి సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ఉపాధ్యాయ ఖాళీలను అక్రమంగా ఇతర జిల్లాల ఉపాధ్యాయులతో నింపడం అన్యాయమని, వారిని వెనక్కి పంపించి, జిల్లాలోని అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు తమ వినతిపత్రం పేర్కొన్నారు. ఈ అంశంపై న్యాయం విచారణ సంబంధిత ప్రత్యేక దర్యాప్తు సంస్థల ద్వారా చేసి స్థానిక రంగారెడ్డి జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు. లేని యెడల రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులతో భారీ ఎత్తున్న ధర్నా నిర్వహిస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గోడుకొండ్ల ప్రవీణ్, గట్టు విజేందర్, పొట్టి మహేష్, రావుల లింగ స్వామి, బత్తుల సాయి కిరణ్ త పాల్గొన్నారు.

# అంతిమ విజయం ఎల్లప్పడూ ధర్మం వైపే

### ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి




**ప్రజాపక్షం/షాద్‌నగర్/కొత్తూరు:** ఎన్ని విమర్శలు చేసినా..ఎన్ని ఆరోపణలు చేసినా అంతియ విజయం ఎల్లప్పుడు ధర్మం వైపే ఉంటుందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తూరు మండలం తిమ్మాపూర్ బైపాస్ రహదారి నుండి కొత్తూరు, నందిగామ మీదుగా షాద్‌నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా వస్తున్న నేపధ్యంలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు భారీ గజమాలతో స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి నవీన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో తాను ఎమ్మెల్సీగా విజయం సాధించామంటే ఒక చరిత్ర అని చెప్పవచ్చునన్నారు. ఎన్నో అవమానాలు, కష్టాలను భరిస్తూ విజయం సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడుతానని, ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల సాధన కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు షాద్‌నగర్ కూడలిలో డాక్టర్ బిఆర్‌ఎస్ అంబ్కేదర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అక్కడి నుండి బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ ఎంఎల్‌ఎ వై.అంజయ్య యాదవ్‌తోపాటు ఎంఎల్‌సి నవీన్‌కుమార్‌రెడ్డి దంపతులను పార్టీ నేతలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాంబల్‌నాయక్, రాజా వరప్రసాద్, ఎంపిటిసి భీష్వ రామకృష్ణ, మున్సిపల్ చైర్మెన్ నరేందర్, కౌన్సిలర్లు వెంకట్ రాంరెడ్డి, జూపల్లి కౌసల్య శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నవీన్‌రెడ్డి దంపతులను సన్మానించిన మాజీ డైరెక్టర్లు

ఎమ్మెల్సీగా విజయం సాధించి మొదటి సారిగా పార్టీ కార్యాలయానికి వచ్చిన నవీన్‌కుమార్‌రెడ్డి దంపతులతోపాటు మాజీ శాసన సభ్యులు వై.అంజయ్య యాదవ్‌ను షాద్‌నగర్ గ్రేడ్1శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అందె జంగరాజు, ప్రధాన కార్యదర్శి అల్లాడ శేఖర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బిఆర్‌ఎస్ తరుపున ఎంఎల్‌సి విజయం సాధించడంతో పార్టీకి నూతనోత్సాహం వచ్చిందని పేర్కొన్నారు.

# చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక




**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** చెరువుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. గురువారం శేర్లింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో కమిషనర్ స్నేహా షబారీష్, అదనపు డిసిపిలతో కలిసి చెరువులు, నాలాల పరిరక్షణపై మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు, బఫర్ జోన్‌లోని అక్రమ నిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించడమే కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న ఆక్రమణలను తొలగించి కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల చుట్టూ ఫెన్సింగ్, చెరువుల హద్దు, సంరక్షణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. శేర్లింగంపల్లి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న 64 చెరువులను పరిరక్షించి, పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్, హెచ్‌ఎండిఎ, రెవెన్యూ శాఖలతో కలిసి నోటిఫైడ్ చేసిన చెరువు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత పత్రాలను పొందుపర్చాలన్నారు. ఎఫ్‌టీఎల్ హద్దు మ్యాప్‌ల అంతిమ నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి అధికారులను నోడల్ ఏజెన్సీగా నియమించుకొని చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల సంరక్షణకు ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, చెరువు భౌగోళిక స్వరూపం, సర్వే నంబర్లు, విస్తీర్ణం, ప్రాంతం, రెవెన్యూ మండలం వివరాలపై సమగ్ర స్థాయిలో సర్వే చేయాలన్నారు. కబ్జాలకు ఆస్కారం లేకుండా చెరువుల చుట్టూ ఫెన్సింగ్, పకడ్బందీ వివరాలతో చెరువు మ్యాపులను, సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ స్నేహా షబరీష్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి పరిధిలో ఉన్న చెరువులకు సరస్సు ఇన్‌ఛార్జ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అధికారులను కాకుండా సరస్సుల వద్ద సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సరస్సు ఇన్చార్జీలుగా నియమించబడిన అధికారులు ప్రతిరోజూ సరస్సుకు సంబంధించిన నిర్దిష్ట రిఫరెన్స్ పాయింట్‌ను సందర్శించి, లేక్ వైజ్ రిజిస్టర్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సరస్సులలో నీటి మట్టాలు గూర్చి సందర్శించిన వెంటనే ఆరోజును, సమయానికి సంబంధిత రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**ప్రజాపక్షం/నార్సింగి :** నార్సింగి మున్సిపల్ పరిధి లోని వట్టినాగులపల్లి విలేజ్ లో సాయి తులసి లేఔట్ ప్లాట్ నెంబర్ 12, శంకర్ హిల్స్ సర్వేనెంబర్ 96, 97 సాయి తులసి లేఅవుట్ సర్వేనెంబర్ 220ల అక్రమ నిర్మాణాలను హెచ్ ఎం డి ఏ, ఎన్ఫోర్స్మెంట్, డిస్టిక్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి గురువారం కూల్చివేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ మణిహారిక హెచ్‌ఎండి ఏ, ఎన్ఫోర్స్మెంట్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు

**ప్రజాపక్షం/హయత్ నగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ సయ్యద్ ఇస్మాయిల్ కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.తనను పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్‌కు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాపక్షం/నర్వ: నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అనంతరం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అన్ని రకాల వసతుల గురించి, డ్యూటి ఉన్న డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, శరనప్ప, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, బీరంరవి అయ్యపురెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

## ప్రాజెక్టుకు సాగునీరు విడుదల



మక్తల్ ఎమ్మెల్యే, దేవరకద్ర ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నర్వ: మక్తల్ నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం ఉంద్యాల పంప్ హౌస్ ఫేస్ 1 నుండి కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సాగు నీటిని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి , దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్‌రెడ్డి, విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహ బూబ్‌నగర్ జిల్లా జెడ్పి చైర్మన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, నర్వ చిన్న చింతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిఫ్ట్ మోటార్లకు మరమ్మతులు చేయాలి



ప్రజాపక్షం/కొత్తకోట కనాయిపల్లి రైట్ కెనాల్ లిఫ్టు మోటార్లకు మరమ్మతులు చేయాలని చిన్నచింతకుంట మండలం దమగ్నా పురం గ్రామంలో కనిమెట్ట, పాలెం, నిర్విన్ గ్రామాల రైతులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సిఎంను కలిసిన డా.కేతూరి వెంకటేష్



ప్రజాపక్షం/పాన్‌గల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జాతీయ ఓబీసీ కో– ఆర్డనేటర్, కేతేపల్లి గ్రామవాసి డా.కేతూరి వెంకటేష్ గురువారం కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గడచిన 23ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ యూఐ 2001 నుంచి ఉస్మానియా క్యాంపస్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు శ్రమిస్తూ కాంగ్రెస్‌నే నమ్ముకొని ఉన్నట్లు, అట్టడుగు వ ర్గాల స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో బలో పేతం కోసం క్రియాశీలక పాత్ర పోషిస్తూ తెలంగాణ ఉద్యమం మెదలు కొని ఎన్నో పో రాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని అలుపెరుగని పోరాట నాయకుడిగా తన బాధ్యత నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు ప్రభుత్వంలో కార్పొరేషన్ చైర్మన్ అవకాశం ఇవ్వా లని కోరినట్లు ఆయన తెలిపారు.

## కిడ్స్ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రారంభం



ప్రజాపక్షం/కొత్తకోట : కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రంలో హలోకిడ్స్ ఇంటర్ నేషనల్ స్కూల్‌ను దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాల యాజమాని ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజాపక్షం/వనపర్తిటౌన్: ప్రతి విద్యార్థిని సన్మార్గం లో నడిపేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులు శ్రద్ధాశక్తులతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ప్యూపిల్స్ స్కూలును ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాభోదన ఉండాలని, ప్రైవేట్ పాఠశాలల్లో బోధిం చే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహ మ్మద్ అజాం, పాఠశాల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా బొగ్గుబట్టీలు



ప్రజాపక్షం/వంగూర్ : మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో విచ్చలవిడిగా బొగ్గుబట్టిలను నిర్వహిస్తున్నారని, దీంతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వందమీటర్ల దూరంలోనే గత పది సంవత్సరాలనుండి బట్టిలు నిర్వహిస్తున్న సంబంధితశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ బట్టిల నుంచి వచ్చే పొగ గ్రామంలో కాలుష్యం ఏర్పడి గ్రామస్తులు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల పాలవుతున్నారని, ఇప్పటికైనా సంబంధితశాఖ అధికా రులు స్పందించి గ్రామానికి దూరంగా బొగ్గుబట్టిలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

# 'నీట్' లీకేజీపై సమగ్ర విచారణ

ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి
ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజేన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మే5న పరీక్షను నిర్వ హించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రక టించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థినిలు తల్లి దండ్రులు అను మానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరు గురు విద్యార్థులకు 720 మార్కులకు గాను 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలను బలాన్నిస్తుందని ఆయన తెలిపారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజేన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెసింగ్ ఏజేన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరిపించాలని డిమాండు చేశారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా సమితి డిమాండు చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మ ణ్, జిల్లా నాయకులు సురేష్, రాజశేఖర్, రమేశ్, మధు, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/వీపనగండ్లః అర్హత గల ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు బూజుల బాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గోపా ల్‌దిన్నె ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధా న్యతను ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినట్లు, పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, గుడ్డు అందిం చడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బాల్‌గౌడ్ , జయలక్ష్మి, నాగశేషి, శ్వేత, సిపిఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, నాయకులు సింగయ్యశెట్టి, కురుమయ్య తదితరులు ఉన్నారు.

## పదేళ్ల పాలనలో అంతా అస్తవ్యస్తం

ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుందాం



ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : గోపాల్‌పేట సర్వసభ్య సమావేశం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు, పల్లెలు, ప్రభుత్వ పాలన మొత్తంగా హస్తవ్యస్తంగా మారిందని, నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనందరం సమష్టి సహయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని వనపర్తి ఎమ్మెల్యే కూడి మేఘారెడ్డి అన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిం చిందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల విద్యార్థులకు దుస్తువులను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఎం పీటీసీలకు ప్రజా ప్రతినిధులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



ప్రజాపక్షం/కల్వకుర్తి : కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న ఉర్దుఘర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురు వారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలిం చారు. ఆయన వెంట వైస్ చైర్మన్ షయాద్, మైనార్టీ నాయకులు మన్సూర్ తదితరులు ఉన్నారు.

# విద్యా వ్యవస్థ పటిష్టపర్చుకుందాం

నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం
ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజాపక్షం/వనపర్తిటౌన్:వనపర్తి జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టపర్చుకుందామని జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహయ సహకారాలు అం దించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మె ల్యే క్యా ంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బీసీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓలు జిల్లా విద్యాధికారితో ఎమ్మెల్యే ప్ర త్యేకంగా సమావేశం అయ్యారు. ఆయన జిల్లా వ్యా ప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావాల్సిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలా మంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకొస్తున్నారని, అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యా వ్యవస్థను ప్రతిష్టపర్చేందుకు సహయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/కల్వకుర్తి : మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల అర్జున్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్‌ట్రస్టు చైర్మన్, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి రూ.3వేల సహాయంతోపాటు 50 కేజిల బియ్యాన్ని ఆగ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్‌గౌడ్ సహకారంతో అందజేశారు. బాధిత కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోనిగణేష్, మండల కోఆప్షన్ సభ్యులు రుక్మోద్దీన్, దేవయ్య, రత్నం, కృష్ణ, పరుష రాములు, రమేష్, భాను,రాంచంద్రయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : భూత్పూర్ మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠ శాలలో గురు వారం విద్యార్థులకు బుక్స్ , యూనిఫామ్స్‌లను ఎంపీపీ డా. కదిరే శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యా వరణా న్ని కాపాడాలని, దీని వల్ల వర్షాలు పడి మానవాళి మనుగడ కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎంపిపి ప్రధాన అనుచరులు వంగూరు రాంప్ర సాద్‌లు అన్నారు. మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని చెట్లను నాటారు. ఆయన మాట్లా డుతూ ఎక్సైజ్ టూరిజం శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలమేరకు ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ సారథ్యంలో ప్రభుత్వంచేపట్టిన చెట్లునాటే కార్యక్రమాన్ని వెన్నచర్ల గ్రామంలో చేపట్టామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరరవికుమార్, వంగూరి ఇద్దులయ్య, తలారివెంకటయ్య, వంగూరి రమణయ్య, మశన్న పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచర్ల గ్రామంలో మీసేవకేంద్రానికి నూతనభవనం ఉన్న మీసేవకేంద్రంలో కంప్యూటర్స్ ఆపరేటర్ లేకపోవడ ంతో గ్రామరైతులు, విద్యార్థులు ఇబ్బం దులకు గురవుతున్నారని వెంటనే మీసేవ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని వెన్నచర్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వంగూరు అశోక్ అన్నారు. విద్యాసంస్థలు ప్రారంభంకావడంతో కులం, ఆదాయం,స్థానికధృవీకరణ పత్రాలకోసం , రైతులు, ప్రజలు మండలకేంద్రంలోని మీసేవ కేంద్రాలకు వెళుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలోనే మీసేవకేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు.

# మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమేకాక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం ఉప్పునుంతల మండలకేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా బాలుర ప్రాథమిక పాఠశాలలో 4వతరగతి విద్యార్థులు గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినం దించారు. అమ్మ ఆదర్శపాఠశాల విడుదలైన నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. అదే విధంగా గతంలో మనఊరు–మనబడిద్వారా చేపట్టాల్సిన పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఉప్పునుంతల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికచేసిన 33 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు మరమ్మతులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించి, విద్యార్థులకు పా ఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం అచ్చంపేట ఆర్‌డిఓ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అచ్చంపేట మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక చేసిన 56 పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయలచొప్పున అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ మాధవి, ఎంపిడిఓ బాలచంద్రసుజన్, ఎంఈవో రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురికి జైలుశిక్ష ఖరారు

ప్రజాపక్షం/కల్వకుర్తి : దొంగతనంచేసిన మూడుకేసులలో నేరం నిరూపణకావడంతో ఏడుగురు నిందితులకు జైలుశిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. మొదటికేసులో నలుగురు వ్యక్తులకు నాలుగునెలల జైలుశిక్ష ఒక్కొక్కరికి వెయ్యిరూపాయల చొప్పున జరిమానా విధించారు. మూడోకేసులో ఒక్కరికి నాలుగునెలల జైలుశిక్ష, ఒకవెయ్యి రూపాయల జరిమానా విధించారు.

## సాయినగర్‌లో దొంగల అల్‌చల్

ప్రజాపక్షం/అచ్చంపేట : నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని సాయినగర్‌కాలనీలో ఒక ఇంట్లో బుధవారం అర్ధ రాత్రి దొంగతనం జరిగింది. ఈసంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సాయినగర్ కాలనీలో ఒక ఇంటికితాళం వేసి ఉండటంతో ఆఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారంరాత్రి తాళాలుపగులకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉన్నతీరును గమనించిన కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి యజమాని రాజు సుమారునాలుగునెలలుగా ఇంట్లో ఉండటంలేదని తనభార్య హైదరాబాద్‌కాన్పుకోసం వెళ్లగా తాను ఉండటంలేదని బాధితుడు తెలిపారు. బాధితుడి ఇంట్లో రూ.2లక్షలనగదు, టివి తీసుకెళ్లారన్నారు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాపక్షం/జడ్చర్ల : భారత ప్రధాని నరేంద్ర మోడీ జడ్చర్ల బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేసి నేతలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నెరవేరుస్తూ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ప్రధాని మోడీ సంతకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. కనివిని ఎరుగని రీతిలో రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండడం శుభసూచికమన్నారు. అదే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన ప్రతి హామీని తీర్చి భారతదేశాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తారని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసేందుకు కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని ప్రజలు వారి మాటలు లెక్కచేయకుండా బిజెపికి అత్యధిక మెజార్టీతో గర్వించదగిన విషయం అన్నారు. ప్రజలు ఎవరు నాయకులు చెప్పే మాటలు వినకుండా దేశ అభివృద్ధికి చేయగలిపి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాబోతుల శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ, నాగరాజు, నరసింహ , గౌరిశంకర్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన 'రెజుమ్ వాటర్ వేపర్ థెరపీ' చికిత్స



ప్రజపక్షం/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకితెచ్చి, ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూరాలజీ విభాగంలో తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి రెజుమ్ వాటర్ వేపర్ థెరపీని విజయవంతంగా నిర్వహించింది. గత కొన్ని వారాలుగా మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి, అసౌకర్యం మరియు ఇబ్బందులను భరిస్తున్న కామారెడ్డికి చెందినా 68ఏళ్ల రైతు, యస్. అంజా గౌడ్‌కు ఈ అత్యాధునిక వైద్య ప్రక్రియ మే 28న విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ యూరాలజిస్ట్ & రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్, డాక్టర్. వి. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... శస్త్రచికిత్స నిర్వహణను ఇష్టపడని యువ రోగులకు ఇది ఉత్తమ ప్రత్యామ్నాయమన్నారు. ఈ చికిత్స యొక్క మరొక ప్రయోజనం ఏమిటంటే, ఈ ప్రక్రియను అన్ని రిస్క్ కేటగిరీల రోగులలో కూడా నిర్వహించవచ్చునని, శస్త్రచికిత్స తర్వాత ఏలాంటి లైంగిక సంబంధిత సమస్యలు కూడా ఉండవని స్పష్టం చేశారు. మూత్రనాళంపై ఒత్తిడిని కలిగించే అదనపు ప్రోస్టేట్ కణజాలాన్ని సమర్థవంతంగా తొలగించడానికి రెజుమ్ వాటర్ వేపర్ థెరపీ ఒక ఉత్తమమైన చికిత్స. తేలికపాటి మత్తులో రెజుమ్ వాటర్ వేపర్ థెరపీ చికిత్స నిర్వహించడం జరుగుతుంది. నీటి ఆవిరిని అందించే ఎండోస్కోప్ ను మూత్రనాళంలోకి పంపించి, ప్రోస్టేట్లోకి ఎండోస్కోప్ ద్వారా సూది చొప్పించబడుతుంది దానిద్వారా అధిక ఉష్ణోగ్రత వద్ద నీటి ఆవిరిని 9 సెకన్ల పాటు ప్రోస్టేట్లోకి పంపిణీ చేయబడుతుందని, తరువాత ప్రోస్టేట్ పరిమాణాన్ని బట్టి మూడు నుండి నాలుగు సైట్లలో చికిత్స పుర్తవతుందన్నారు. పేషెంట్ చికిత్స తర్వాత అదే రోజు ఇంటికి వెళ్ళవచ్చని డాక్టర్. వి. సూర్య ప్రకాష్ తెలియజేసారు.

## రైస్‌మిల్లుల్లో ధాన్యం పరిశీలన

ప్రజాపక్షం/కల్వకుర్తి : మండలంలోని రైస్‌మిల్లులను ఆర్‌డిఓ శ్రీనునాయక్, తహసీల్దార్ అబ్రహంలు ఆకస్మికంగా తనిఖీచేసి ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా రైస్‌మిల్లులోసిఎంఆర్ ధాన్యం ఎంత అలాట్ అయింది అందులో ఎంతబియ్యం ప్రభుత్వానికి అప్పగించారు అని అడిగి తెలుసుకున్నారు. మిగతా బ్యాలెన్స్ బియ్యంకూడా వెంటనే అప్పగించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మిల్లులను నడపాలని నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా సన్మానం



ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ఎంపిగాగెలిచిన సం దర్భంగా పెద్దకొత్తపల్లి ఎస్సిసెల్ మండల అధ్యక్షులు సల్వా ది వెంకటయ్య ఆధ్వర్యంలో డాక్టర్ మల్లురవిని మర్యాద పూర్వకంగాకలిసి శాలువాతో సన్మానించి పూలమాలవేసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బోయరాజు, జంపయ్య, మేకవెంకటేష్, ఉమేష్, పోగులరామకృష్ణ, రాముడు పాల్గొన్నారు.

## హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాపక్షం/అచ్చంపేట : పట్టణంలోని పలుహోటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హోటళ్లను గురువారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ ఆకస్మికంగా తనిఖీచే శారు. అపరిశుభ్ర పరిసరాలలో ఆహారపదార్థాలు తయారు చేసి కల్తీపదార్థాలను ఉపయోగించిన సంబంధిత హోటళ్లను, రెస్టా రెంట్లను సీజ్‌చేసి యాజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమృత పాని ఆరేబియన్ రెస్టారెంట్, హోటల్ పరివార్, నేషనల్‌హోటల్‌తోపాటు హాజిపూర్‌చౌరస్తాలోని బట్టర్‌ఫ్లై హోటల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహరపదార్థాల్లో కల్తీ ఉత్పత్తులు కలర్లువాడరాదని, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారపదార్థాలు తయారు చేయరాదని , మాంసపు ఆహరంలో ఉపయోగించే చికెన్, మటన్, చేపమొదలైన వాటిని ఏరోజుకారోజు కొనుగోలు చేయాలని దుకాణాలనుండి రశీదులు తీసుకొని భద్రపర్చుకోవాలని సూచించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలోని నూతన భవనం సమావేశపు హాల్లో నిర్వహించనున్నట్లు ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, ఎంపిడిఓ దేవరకొండనాగేంద్రం గురువారం తెలిపారు. ఉదయం 10.30గంటలకు సర్వసభ్య సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ఎంపిటిసిలు గ్రామ పంచాయతీ పాలన అధికారులు హాజరు కావాలని, మండల ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు ప్రస్తుత ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

## బౌరంపేట్ ప్రభుత్వ భూములు కాపాడండి

**ప్రజాపక్షం/దుండిగల్:** అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలంటూ బౌరంపేట గ్రామస్తులు దుండిగల్ మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌరంపేట సర్వే నంబర్ 166 లో 449.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అప్పట్లో ప్రభుత్వం రైతులకు పట్టా పాస్ బుక్ లు మంజూరు చేసిందని ఇటీవల కొందరు వ్యక్తులు ఎక్స్ సర్వీస్ మెన్,పొలిటికల్ సఫర్స్ పేరిట నకిలీ ఎన్ఓసి లు సృష్టించి భూములను కబ్జాచేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. పకడ్బందీగా రక్షణ కల్పించాలన్నారు. అంతేగాక గ్రామంలోని పేద రైతులను గుర్తించాలని, వారికి పట్టా పాస్‌బుక్‌లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి ఉన్నతికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో ట్రైనీ ఐఎఎస్‌లు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రానికి కేటాయించిన 2023 బ్యాచ్‌కు చెందిన ఏడుగురు ట్రైనీ ఐఎఎస్ శిక్షణార్థులు తమ శిక్షణలో భాగంగా గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం కార్యాలయాల్లో కొనసాగుతున్న విధివిధానాలను వారికి సవివరంగా తెలియ చేస్తూ పలు సూచనలందించారు. ముందుగా ఐఎఎస్ శిక్షణార్థులు డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ శశాంక్ గోయల్ ఆదేశాల మేరకు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సెజ్ యూనిట్‌ను సందర్శించారు. అక్కడి సైంటిస్టులువ్యాక్సిన్ల తయారీ విధానాన్ని వివరించారు. ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన వ్యాక్సిన్లను అందచేస్తునందుకు అభినందించారు. మానవ వనరుల అభివృద్ధి ఇనిస్టిట్యూట్ నోడల్ అధికారి డా. శ్రీనివాస్, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ అధికారి వెంకట శేఖర్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యలు ఉన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి అరెస్టు తప్పదా?

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి భూకబ్జా చేసాడంటూ వచ్చిన ఆరోపణలు నిజమే అని రెవెన్యూ అధికారుల నివేదికను రాష్ట్ర హైకోర్టుకు పోలీసులు సమర్పించిన నేపథ్యంలో గురువారం హైకోర్టు బాధితులకు వెంటనే న్యాయం చేయటంతో పాటు రక్షణ కల్పించాలంటూ వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు తదుపరి పరిమాణాలు మాజీ మంత్రి అరెస్టుకు దారి తీయనుందని తెలుస్తోంది. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. వివరాల్లోకి వెళితే....కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల సర్వే నంబరు 82లో మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు 33 గుంటల భూమిని కబ్జా చేసారన్న ఫిర్యాదులు, పోలీసు కేసులు నమోదైన విషయం తెలిసిందే. వీటిపై విచారణ చేపట్టిన జిల్లా రెవెన్యూ విభాగం చివరికి మాజీ మంత్రి భూకబ్జా చేసింది వాస్తవమేనని నిర్ధారించి నివేదిక తయారు చేసారు. పోలీసులు ఈ నివేదికను హైకోర్టుకు సమర్పించిన నేపథ్యంలో కబ్జాకు గురైన భూమికి రక్షణ కల్పించాలంటూ రెవెన్యూ, పోలీసు అధికారులకు సూచించింది.

## ట్రాఫిక్ సమస్యపై ఆందోళన



**ప్రజాపక్షం/దుండిగల్ :** నగర శివారు ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుంగా రహదారులు విస్తరించడంలేదు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించేందు అధికారులు చర్యలు తీసుకోవడంలేదని మల్లంపేట కు చెందిన బిజెపి నాయకుడు ఎంబరి ఆంజనేయులు స్థానికులతో కలసి గురువారం మల్లంపేట గ్రామం లోని ప్రధాన రహదారిలో ఆందోళన చేపట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గ్రామంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతుందన్నారు. గ్రామంలో ఇరుకైన రహదారి కావడంతో ఉదయం పూట గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులతోపాటు,స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. బాచుపల్లిప్రణీత్ వెంచర్ నుండు 60 ఫీట్ల రోడ్డును విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శమీర్ పేట్ హన్మంత్ రావు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలపై ఆగ్రహం



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని డి.పోచంపల్లి శ్రీనివాస కాలనీలో రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుంది దుర్వాసన వెదజల్లడంతో రోడ్లపై నడవలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహన దారులకు పాదాచరులు నడవాలంటే ఇబందికరంగా ఉందనీ కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నరానీ వీష జ్వరాలు సోకుతునయని కాలనీ వాసులు తమ ఆవేదన వెలబోస్తున్నారు. నేటికైనా మున్సిపల్ అధికారులు సమస్యను పూర్తిగా పరిష్కరించలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఉన్నత విద్యకే ప్రాధాన్యం



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** గత 35 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్. ఎన్ ప్రభాకర్ రావు అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వెంకటేశ్వర్ నగర్ లోని బాపూజీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో స్కూల్స్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని నిరుపేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో కూడుకున్న విద్యను అందిస్తున్నామని విద్యార్థులను తమ సొంత బిడ్డలాగా చూసుకుంటామని మా స్కూల్లో అనుభవగులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. అలాగే స్కూల్లో బస్సు సౌకర్యం అతి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు అన్ని విధాలుగా మా స్కూల్ విద్యార్థులకు మంచి భవిష్యత్తును మంచి విద్యను అందిస్తున్నామని తెలిపారు.

## సమస్యలు పరిష్కరిస్తా



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం డివిజన్‌లోని సుధాకర్‌నగర్ ప్రాంతంలో జిహెచ్ఎంసి సిబ్బంది పూడిక తీత, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. డివిజన్ కార్యదర్శి వెంకటేష్ కార్పొరేటర్ వెంట ఉన్నారు.

## మల్కాజ్‌గిరి అభివృద్ధికి సహకారం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్‌రెడ్డిని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఢిల్లీలో కల్సి శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రిని కోరారు.

## ఉద్యమకారుడు సాయి మృతి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్‌గూడ ప్రాంతంలో నివసించే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు సాయి ముదిరాజ్ గురువారం గుండె పోటుతో మృతి చెందాడు. మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన సహచర ఉద్యమకారులు కృష్ణమూర్తి గౌడ్, శేఖర్‌గౌడ్, నిరంజన్, సాయియాదవ్ తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను కల్సి నివాళులు అర్పించిన అనంతరం ఆర్థిక సాయం అందచేసారు.

# సంకల్పం ఉంటే ఏదైనా సాధించొచ్చు

### సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి అన్నారు. శారీరకంగా వికలాంగులైన పిల్లల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్‌వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ గురించి పెద్దగా అవగాహన లేదన్నారు. మీలో ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. మీకు కావలసిందల్లా ఒక వేదిక అని ఆ వేదిక ఇలాంటిదన్నారు. మీలో ఉన్న ప్రతిభకు సాన పెట్టడానికి ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్‌లలో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మధ్య అనుబంధం పారాస్పోర్ట్స్ రంగంలో ఎనలేనిదన్నారు. దీనిని ప్రోత్సహించాలని కోరారు. సినీ నటి రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఆ సంకల్పంతోనే ఆదిత్యా మెహతా ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఇది పారా స్పోర్ట్స్, పారాఅథ్లెట్లను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, ఫౌండర్ ఆదిత్య మెహతా మాట్లాడుతూ పారాలింపిక్స్‌లో మన దేశానికి100కిపైగా పతకాలుసాధించడమే లక్ష్యమన్నారు. ఈ శిబిరం ద్వారా యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028 లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ రీజినల్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ టీ గోపాలకృష్ణ మాట్లాడుతూ నేషనల్ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్ అనేది భవిష్యత్ తారలను గుర్తించడానికి ఒక వేదిక మాత్రమే కాదన్నారు. ఇది దృఢత్వానికి, సంకల్పానికి ప్రతీక అన్నారు. ఈ ఈవెంట్ శారీరక సామర్థ్యాలతో సంబంధం లేకుండా ప్రతిభను నిరూపించుకునే వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ శిబిరం ఈనెల 18వ తేదీ వరకు ఉంటుందని, ఇది 8వ జాతీయ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్ అని తెలిపారు. షిల్లాంగ్, హైదరాబాద్, భోపాల్, పాట్నా, పూణే, చండీగఢ్, లక్నో, జైపూర్ తదితర ఎనిమిది ప్రాంతాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల పిల్లలు 400 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ పిల్లలు మొదటి రౌండ్‌లో 800 మందికి పైగా వైద్య పరీక్షలు చేసిన తర్వాత షార్ట్‌లిస్ట్ చేశారన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒకే పైకప్పు కింద ఈ చిన్న పిల్లలను పారాస్పోర్ట్స్ ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ భూమిని కాపాడాలని అలియాబాద్ ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్ అన్నారు. గురువారం శామీర్‌పేట మండల తహశీల్దార్ యాదగిరిరెడ్డికి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ అలియాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 509/1లో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమార్కుల నుంచి విడిపించి పేదల ఇండ్ల నిర్మాణానికి ఆ భూమిని మంజూరు చేయాలని అన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ భూమిని కాపాడాలని శామీర్‌పేట మండలానికి వచ్చిన ప్రతి ఒక్క తహశీల్దార్‌ను కలిసి రాత పూర్వకంగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో ఒక వ్యక్తి కబ్జాకు పాల్పడి దర్జాగా బ్రిడ్జ్ పిల్లర్ల దగ్గర జెసిబితో పెద్ద పెద్ద గుంతలు తీసి మట్టి తీస్తున్నాడని ఆరోపించారు. దీంతో బ్రిడ్జ్ కూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామంలో ఇండ్లు లేనివారికి కేటాయిస్తే సుమారుగా 900 కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్, కీసర ఆర్‌డివో, స్థానిక తహశీల్దార్‌లు దృష్టి సారించి ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకోవాలని కోరారు. కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కబ్జాదారుల ఆట కట్టించాలన్నారు.

## మెళకువ, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం

**ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్:** తెలంగాణ అటవీ అకాడమీ, దూలపల్లి, హైదరాబాదు యందు గురువారం 22వ బ్యాచ్ శిక్షణ అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణాకార్యక్రమ స్నాతకోత్సవం జరిగింది. డిసెంబర్ 14, 2023న ప్రారంభమైన ఈ (6) నెలల కార్యక్రమం నేటితో ముగిసింది. శిక్షణ పొందిన సెక్షన్ అధికారుల సంఖ్య (16) వీరిలో (05)మంది మహిళా అధికారులున్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు, ఎస్.జె.ఆషా, పాల్గొన్నారు. సెక్షన్ అధికారుల కోర్స్ డైరెక్టర్, ఎస్.ఎ.నాగినీ భాను, శిక్షణా కార్యక్రమం రిపోర్టును సమర్పించారు. పాసింగ్ ఔట్ పరేడ్‌ను తనిఖీ చేసిన అనంతరం జరిగిన స్నాతకోత్సవ సమావేశంలో శిక్షణార్థులకు ముఖ్య అతిథి, ధృవపత్రాలను, ఆయా విషయాలలో ప్రతిభను కనబరచిన అధికారులకు బంగారు పతకాలను,ప్రతిభాపత్రాలను ప్రదానం చేశారు. శిక్షణా కార్యక్రమం పరీక్షలలో సెక్షన్ అధికారులలో (5)మంది గౌరవశ్రేణిలో, (10)మంది ఉన్నత శ్రేణిలో, ఒకరు దిగువశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. శిక్షణా కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ అటవీ డివిజన్‌కు చెందిన టి.వినోద్ కుమార్ అత్యధికంగా (5)బంగారు పతకాలను సాధించారు. ఆదిలాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన వి.సరి(3) పతకాలను పొందారు. జి.శ్రీనివాస్(2) పతకాలను, ఎస్.కె.నహీదా పర్వీన్, కె. అరిస్టాటిల్, ఎస్.శ్రీకాంత్, పి.మమత ఒక్కొక్క బంగారు పతకాన్ని సాధించారు.అధికారులు మాట్లాడుతూ తాము తెలంగాణ అటవీ అకాడమీలో శిక్షణా కాలంలో వృత్తి సంబంధమైన జ్ఞానాన్ని, మెళకువలను నేర్చుకున్నామని, క్రమశిక్షణను అలవరచుకున్నామని, వాటిని క్షేత్ర స్థాయిలో వినియోగించి వృత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తామనిపేర్కొన్నారు. ముఖ్య అతిథి, ఎస్. జె.ఆషా శిక్షణ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. అటవీ అధికారులు అటవీ రక్షణ, అభివృద్ధి విధులతోపాటు ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహనను పెంపొందడానికి కృషి చేయాలని కోరారు. అతిథులుగా విశ్రాంత అటవీ అధికారులుఎ. కిషన్, జి.రవీందర్ ప్రసంగించారు. అటవీ అకాడమీ అదనపు సంచాలకులు ఎస్. రమేష్, సంయుక్త డైరెక్టర్ బి.ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్లు సి.హెచ్.గంగారెడ్డి, వి.ఆంజనేయులు, వి.రామ మోహన్, ఎన్.ఆర్. సంగీత పాల్గొన్నారు.రేంజ్అధికారులు, ఎం.వంశీ కృష్ణ, వై.సు భాష్ చంద్ర యాదవ్, స్వరూప రాణి, ఎం.రామ్ మోహన్, బాబా ఖాదర్ వలీ, డిప్యూటీ రేంజ్ అధికారులు ఉమారాణి, పద్మ, సెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులపాల్గొన్నారు.

# శ్రద్ధగా చదివి ప్రయోజకులవ్వాలి

### కిసాన్‌సెల్ అధ్యక్షులు శాకం నర్సింహులు



**ప్రజాపక్షం/బంట్వారం :** బస్వాపూర్ గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున 2024/ 25 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులక పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. సందర్భంగా మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శాకం నర్సిములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రుల ప్రోత్సహం ఏంతో అవసరమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. విద్యార్థుల భవిత్యం ఉపద్యాయుల చేతులో ఉందని ప్రతి విద్యార్థిని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపద్యాయులదేనని మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాలలో ఉతీర్ణత శాతం పెంచేందుకు ఉపద్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య భోదన అందించేదుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు నర్సమ్మ, మాజీ సర్పంచు నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు నర్సిములు, బిచ్చన్న, రాసప్ప, శివరాజు, క్రిష్ణయ్య, ఆనందం, రవీందర్,రాజు, పాఠశాల ఉపద్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా..



కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

**ప్రజాపక్షం/జవహర్‌నగర్:** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పనిచేద్దామని, పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల మాత్రలు ఎంతో ఉపయోగపడుతాయని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో మెడికల్ లెవల్ టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నట్టల నివారణ రహిత సమాజాన్ని నిర్మిద్ధామని, 119ఏళ్ళ పిల్లలు తప్పకుండా నులిపురుగుల మాత్రము వేసుకోవాలని సూచించారు. ఈ నెల 20న నిర్వహించనున్న నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ ప్రభాకర్‌యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, విద్యాశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితేనే ఉన్నతస్థితి



**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్ కొత్త హేమాలతశ్రీనివాస్ గౌడ్ అన్నారు.దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత దుస్తువులు,పాఠ్య పుస్తకాలను వారు అందజేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సుజాత, నాయకులు శ్యామ్‌కుమార్, విజయలక్ష్మి, వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రంగయ్య,రాజ్‌కుమార్, ప్రభావతి, లత,కత్తి రాజు,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే ఎదుగుదల



**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోనిబజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద ప్రోగిడిస్‌వరల్డ్‌ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌ను ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. విద్యార్థికి మొదటి దశలో ఈ ప్రీ స్కూల్‌లు ఉపయోడపడతాయని,పేదవారు చదివే విధంగా స్కూల్ ఫీజులు ఉండాలన్నారు. నాయకులు జహంగీర్‌పాషా,ప్రవీణ్‌ముదిరాజ్, మహేష్ గౌడ్, బాలరాజు, స్కూల్ నిర్వహకులు రాహులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నాలాల పరిశీలన



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తూంకుంట మున్సిపాలిటి దేవరయాంజాల్‌లో ప్రధాన రోడ్డుపై నిలుస్తున్న నీటిని మళ్లించుటకు కల్వర్టులను తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ గురువారం పరిశీలించారు. ప్రతియేటా వర్షాకాలంలో దేవరయాంజాల్ నుంచి కొంపల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో నీరు నిలువడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో నీటి మళ్లింపుపై వివిధ శాఖల అధికారులతో కలిసి కల్వర్టులను పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఉన్న వెంచర్‌లను గోదాముల వద్ద ఉన్న కల్వర్టులను పరిశీలించి నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ సునీత, ఇరిగేషన్ ఎఈ ప్రశాంత్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం దిశగా చర్యలు



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** గ్రామంలోని సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని శామీర్‌పేట ఎంపిపి ఎల్లుబాయిబాబు అన్నారు. గురువారం శామీర్‌పేట మండల కేంద్రంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రంలో మరమ్మత్తులకు భూమిపూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ శామీర్‌పేటలో రూ. 8.30 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దశల వారిగా గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సాయిబాబు, కోఆప్షన్ సభ్యుడు ముజుబుద్దిన్, ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, సోసైటి వైస్ చైర్మన్ ఐలయ్య, డైరక్టర్ భూమిరెడ్డి, పంచాయతి కార్యదర్శి మౌనిక, నాయకులు దాసరి బాబు, ఉప్పలయ్య, జ్యోతి, నిర్మల, శేఖర్, రవి, శ్రీను, చిన్నబాబు, పెద్ద బాబు, సాయి, డేవిడ్, రమేష్, కృష్ణ, ఉపాద్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికత, సాంకేతిక పరిజ్ఞానంతోనే మరింత వృద్ధి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అగ్ని ప్రమాదాల రూపంలో ఎదురవుతున్న ప్రతి సవాళ్లకు అనుగుణంగా అగ్నిమాపక శాఖను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర విపత్తుల సమయంలో తక్షణమే స్పందించడంతో పాటు వాటిని నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన పరికరాల వినియోగించుకునేందుకు వీలుగా రూ.190.14 కోట్లతో శాఖను బలోపేతానికి చర్యలు చేపట్టింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌విశ్వనగరంగా రూపాంతరం చెందుతున్న క్రమంలో 100 నుంచి 200 మీటర్లపై బడిన బహుళ అంతస్తుల భవనాలు (హైరైజ్) నిర్మాణాలు రూపుదిద్దుతుకుంటున్నాయి.దీంతో ఎతైనా భవనాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు సంప్రదాయ పద్ధతుల్లోని వాహనాలు, సామగ్రితో సహాయక చర్యలు చేపట్టడం కష్టంగా మారుతోంది.అదేవిధంగా పరిశ్రమలు, గ్రామీణ ప్రాం తాల్లో ప్రమాదాల సమయంలోనూ వేగంగా సహాయక చర్యలు చేపట్టేందుకు ఆధునిక యంత్రాలు అవసరం కావడం, వీటన్నింటిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖను బలోపేతానికి చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ శాఖపై ప్రత్యేకదృష్టిసారించారు.దేశ ఆర్థిక చోదక శక్తిగా ఉన్న 5 మెట్రో నగరాల్లో హైదరాబాద్ కూడ ఒకటి కావడంతో నగరం అవసరాలను వివరించడంతో పాటు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులను రాబట్టాలని శాఖ అధికారులను సిఎం దీశా నిర్దేశనం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వంలోని హోం శాఖ అధికారులతో సంప్రదింపుల ఫలితంగా రాష్ట్రంలో రూ.190.14 కోట్లతో రాష్ట్రంలో అగ్నిమాపక శాఖ బలోపేతానికి కేంద్ర హోం శాఖ, రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.142.61 కోట్లు విడుదల చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.47.53 కోట్లు అందజేయనుంది. త్వరలోనే విడుదల కానున్న ఈ నిధులతో 2026 నాటికి అగ్ని ప్రమాదాల నివరణకు అత్యాధునిక పరికరాలతో పాటు అవసరమైన అన్ని పనులను పూర్తి చేయనున్నారు.

# క్రీడ

ఫ్లోరిడాలో భారీ వర్షాలు

## పాకిస్థాన్ 'సూపర్ 8' ఆశలు ఆవిరి!



టీ20 వరల్ కప్ మ్యాచ్‌లకు యుఎస్‌లోని మూడు నగరాలు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే న్యూయార్క్‌లో మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇక ఫ్లోరిడా(ఫోర్ట్ లాడర్‌డేల్), డల్లాస్‌లో మ్యాచ్‌లు మిగిలున్నాయి. అయితే ఈ వారం కీలక మ్యాచ్‌లు జరగనున్న ఫ్లోరిడా, ఫోర్ట్ లాడర్‌డేల్‌లో భారీ వరదల కారణంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. దీంతో స్థానిక అధికారులు సౌత్ ఫ్లోరిడా విమానాశ్రయాలకు వందలాది విమానాలను నిలిపివేశారు. పాకిస్థాన్ ఆశలు ఆవిరి ఫ్లోరిడాలో ఎమర్జెన్సీ పాకిస్థాన్ సూపర్ 8 అవకాశాలకు గండికొట్టింది. ఇప్పటికే గ్రూప్ ఏ నుంచి సూపర్ 8కు భారత్ క్వాలిఫై అయింది. రెండో పొజిషన్ కోసం యూఎస్, పాకిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఫోర్ట్ లాడర్‌డేల్‌లోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజినల్ పార్క్‌లో జూన్ 14న ఐర్లాండ్‌తో అమెరికా ఆడుతుంది. 16న ఐర్లాండ్‌తోనే పాక్ తలపడుతుంది. యుఎస్, ఐర్లాండ్‌ను ఓడించినా లేదా వర్షంతో రద్దు అయినా, యుఎస్ సూపర్ 8కి క్వాలిఫై అవుతుంది. ఒకవేళ యుఎస్ఎ, ఐర్లాండ్ గేమ్ వర్షం కారణంగా రద్దు అయితే, ఆదివారం పాకిస్థాన్ గెలిచి కూడా ప్రయోజనం ఉండదు. ఓడిపోతే మాత్రం ఆదివారం పాకిస్థాన్‌కు అవకాశం ఉంటుంది. కాగా, యుఎస్ మూడు మ్యాచుల్లో రెండు గెలిచి నాలుగు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. కానీ వారి నెట్ రన్ రేట్ +0.127కి తగ్గింది. ఇది పాకిస్థాన్‌కు కలిసొచ్చే అవకాశం. ఎందుకంటే వారి నెట్ రన్‌రేట్ యుఎస్ఎ కంటే మెరుగ్గా ఉంది. అంటే పాక్, ఐర్లాండ్‌ను స్వల్ప తేడాతో ఓడించినా, సూపర్ 8 దశకు అర్హత సాధించగలదు. కానీ ఎమర్జెన్సీ ప్రకటనతో మ్యాచ్‌లు జరగడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే పాక్ ఎలిమినేట్ కాక తప్పదు.

**చిక్కుకుపోయిన లంక**

ఇకపోతే ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో పాల్గొంటున్న శ్రీలంక క్రికెట్ జట్టు ఫోర్ట్ లాడర్‌డేల్‌లో చిక్కుకుపోయింది. ఇప్పటికే ఇక్కడ జూన్ 12న జరగాల్సిన తొలి గేమ్ శ్రీలంక వర్సెస్ నేపాల్ భారీ వర్షం కారణంగా రద్దయింది. ఇక శ్రీలంక జట్టు బుధవారం ఫోర్ట్ లాడర్‌డేల్ నుంచి కరేబియన్ దీవులకు వెళ్లాల్సి ఉంది. కానీ భారీ వర్షం, వరదలతో అక్కడే చిక్కుకుపోయారు. శ్రీలంక తమ ఫైనల్ గ్రూప్ మ్యాచ్‌ను 17న సెయింట్ లూసియాలో నెదర్లాండ్స్‌తో ఆడుతుంది. ఇప్పటి వరకు ఆడిన మూడు గేమ్స్‌లో రెండు ఓడిపోయింది. ఒకటి వర్షంతో రద్దు అయింది. అయినా లంకకు సూపర్ 8 దశకు చేరుకునే అవకాశం ఉంది.

## పెరిగిన ఐపిఎల్ బ్రాండ్ విలువ



ఐపిఎల్ బ్రాండ్ విలువ గతేడాది కంటే 6.3 శాతం (రూ.28, 000 కోట్లు) పెరిగిందని హౌలిహాన్ లోకీ విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడైంది. గతేడాది ఈ మెగా టోర్నీ బ్రాండ్ విలువ 3.2 మిలియన్ డాలర్లు ఉండగా ఈ ఏడాది 3.4 మిలియన్ డాలర్లకు చేరింది. వ్యాపార పరంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ విలువ 6.5 శాతం పెరిగి రూ.1.3 లక్షల కోట్లకు (16.4 బిలియన్ డాలర్లు) చేరింది. ఐపిఎల్‌లో గత కొన్ని సీజన్ల నుంచి ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. ఈ ఏడాది ఘోరమైన ఆటతీరుతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఇకపోతే 2024 సీజన్ ప్రారంభానికి ముందు అత్యధిక బ్రాండ్ విలువ కలిగిఉన్న ముంబయి ఫ్రాంఛైజీ ఇప్పుడు ఏకంగా నాలుగో స్థానానికి పడిపోయింది. ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలవడమే ఇందుకు కారణం. అంతేకాకుండా రోహిత్ శర్మను కెప్టెన్‌గా తొలగించి హార్దిక్ పాండ్యను సారథిగా నియమించడం కూడా ప్రభావం చూపింది. తాజాగా హౌలిహాన్ లోకీ సంస్థ ఐపీఎల్ జట్ల బ్రాండ విలువలను ప్రకటించింది. చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) గతేడాది కంటే 9% వృద్ధిని సాధించింది. సిఎస్‌కె (231 మిలియన్ డాలర్లు) అత్యధిక బ్రాండ్ విలువ ఉన్న జట్టుగా నిలిచింది. 2024 సీజన్ చివర్లో సంచలన విజయాలు సాధించి ప్లేఆఫ్స్ చేరి న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) తన బ్రాండ్ విలువ తగ్గకుం డా కాపాడుకుంది. ప్రస్తుతం ఆర్‌సిబి (227 మిలియన్ డాలర్లు) రెండో స్థా నంలో ఉంది. ఈ సీజన్లో విజేతగా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ బ్రాండ్ విలువ ఏ కంగా 19.30% వృద్ధిని సాధించింది. కెకెఆర్ (216 మిలియన్ డాలర్లు) మూ డో స్థానంలో నిలిచింది. ముంబయి ఇండియన్స్ (204 మిలియన్ డా లర్లు), రాజస్థాన్ రాయల్స్ (133 మిలియన్ డాలర్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (132 మిలియన్ డాలర్లు), ఢిల్లీ క్యాపిటల్స్ (131 మిలియన్ డాలర్లు), గుజరాత్ టైటాన్స్ (124 మిలియన్ డాలర్లు), పంజాబ్ కింగ్స్ (101 మిలియన్ డాలర్లు), లక్నో సూపర్ జెయింట్స్ (91 మిలియన్ డాలర్లు) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## 'ఆ పదం వింటేనే చిరాకొస్తుంది' : ఫెదరర్

రోజర్ ఫెదరర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టెన్నిస్ చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు . తన 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో 20 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌ను దక్కించుకుని తిరుగులేని ఆటగాడిగా ఎదిగాడు. అయితే తాజాగా అతడు న్యూ హాంప్‌షైర్‌లోని డార్ట్‌మౌత్ కాలేజీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా తన జీవితంలో నేర్చుకున్న విలువైన మూడు పాఠాలను తెలిపాడు. తన కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు, అందుకున్న ప్రతీ విజయానికి ఎంతో కష్టపడినట్లు పేర్కొన్నాడు. 'మొదటిది ఎఫర్ట్‌లెస్. ఈ పదం వింటేనే చిరాకొస్తుంది. ఎందుకంటే శ్రమించకుండా ఏదీ అంత ఈజీగా దొరకదు. చాలా మంది నేనేదో అలవోకగా ఆడేస్తానని అంటుంటారు. కానీ అది నిజం కాదు. నేను ఈ స్థాయికి చేరుకోవడానికి చాలా కష్టపడ్డాను. ఎన్నో సార్లు నాకు నేనే తిట్టుకునేవాడిని. రాకెట్ విసిరి కొట్టేవాడిని. నేనే కాదు ప్రతి ఒక్కరు తాము అనుకున్నది సాధించేందుకు కచ్చితంగా కష్టడాల్సి ఉంటుంది. ఇక రెండో పాఠం ఏంటంటే వీలైనంతవరకు అనుకున్నదానికన్నా ఎక్కువ కష్టపడండి. అయినా కూడా ఓటమిని అందుకుంటే ఆఖరివరకు పోరాడుతూనే ఉండాలి. నా కెరీర్‌లో వింబుల్డన్‌లో ఓడిపోయాను. నంబర్ వన్ ర్యాంక్‌ను కోల్పోయాను. అయినా కూడా ఆ సమయంలో చాలా మంది ప్రశంసలతో ముంచెత్తారు. కానీ అప్పుడు వాటిని నేను పట్టించుకోలేదు. ఏమి చేయాలో నాకు తెలుసు. నా కష్టాన్ని నేను నమ్ముకున్నాను. మీరు కూడా ప్రశంసలను ఎప్పుడూ పట్టించుకోకండి. ఇక మూడో పాఠం టెన్నిస్ కోర్టు కన్నా జీవితం ఎంతో పెద్దది, విలువైనది. నేను చాలా కష్టపడ్డాను. చాలా విషయాలు నేర్చుకున్నాను. ఆ చిన్న స్థలంలో అనగా టెన్నిస్ కోర్టులో చాలా మైళ్ళు పరిగెత్తాను. ఆ తర్వాత టెన్నిస్ కోర్టు ప్రపంచం చాలా పెద్దది అని గ్రహించాను. అలానే జీవితం అనేది ఒకటి ఉండాలి. అది ఎంతో ముఖ్యం. ఈ జీవితంలో ట్రావెలింగ్, ఫ్రెండషిప్, ఫ్యామిలీ అన్ని ఉండాలి. నేనెప్పుడు ఎక్కడి నుంచి వచ్చానో మర్చిపోలేదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఫెదరర్ స్పీచ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# రీల్



## స్టార్ హీరో సినిమాను ఓకే చేసిన సమంత

స్టార్ బ్యూటీ సమంత లాస్ట్ మూవీ 'ఖుషి' తరువాత మళ్లీ ఇప్పటివరకు వెండితెరపై కనిపించలేదు. అయితే, ఆమె సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వెబ్ సిరీస్‌లు, యాడ్స్‌లలోనే సామ్ కనిపిస్తుండటంతో, ఆమె ఇప్పట్లో సినిమా చేస్తుందా.. లేదా.. అని అందరూ అనుకుంటున్నారు. తాజాగా మెగాస్టార్ సినిమాలో నటించేందుకు సామ్ ఒప్పుకున్నట్లుగా ఓ వార్త ఫిలిం సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించబోయే ఓ సినిమాలో సమంత కూడా యాక్ట్ చేయనుందట. ఈ సినిమాను గౌతమ్ మీనన్ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రంలో నటించేందుకు సామ్ ఒప్పుకున్నట్లుగా తెలుస్తోంది. ఆమె కెరీర్‌లో 'ఏ మాయ చేశావే' వంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన ఈ డైరెక్టర్‌తో ఇప్పుడు మరో సినిమా చేసేందుకు సామ్ రెడీ అయ్యింది.అయితే, ఈ సినిమాలో సామ్ ఎలాంటి పాత్రలో నటిస్తుందనే విషయంపై మాత్రం ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. సామ్ కు ఇది ఫస్ట్ మలయాళం సినిమా కావడం విశేషం.

వావ్ అనిపించేలా

## అఖిల్ లేటెస్ట్ మేకోవర్



టాలీవుడ్ నటుడు అఖిల్ అక్కినేని చివరిసారిగా స్పై యాక్షన్ ఎంటర్టైనర్ ఏజెంట్ లో కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఈ హీరో తదుపరి ప్రాజెక్ట్ ను ఇంకా ప్రకటించలేదు. అయితే తన 6 వ చిత్రం ను సాహో మరియు రాధే శ్యామ్ చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన అనిల్ కుమార్ దర్శకత్వం లో తెరకెక్కే అవకాశం ఉంది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. చాలా రోజుల తర్వాత అఖిల్ అక్కినేని బయట కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయం వద్ద గుబురు గడ్డం, పొడవాటి జుట్టు తో సూపర్ స్టైలిష్ గా కనిపిస్తున్నారు. లేటెస్ట్ మేకోవర్ ఆడియెన్స్ ను విశేషం గా ఆకట్టుకుంటుంది. ఇది కచ్చితంగా తన నెక్స్ట్ మూవీ కోసం అని అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. మరి అఖిల్ ఎలాంటి అప్డేట్ ను అందిస్తారో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

ఒకే రోజు 2 రిలీజ్‌లతో

## తెలుగు యంగ్ హీరోయిన్



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి హీరోయిన్స్ లో ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్స్ కి డీసెంట్ అవకాశాలు దొరుకుంటున్నాయి. మరి అలా ఉన్న యువ హీరోయిన్స్ లలో చాందిని చౌదరి కూడా ఒకరు. మరి తెలుగులో కలర్ ఫోటో తో మంచి బ్రేక్ ని అందుకున్న ఈమె రీసెంట్ గా గామి తో మరో హిట్ అందుకుంది. ఇక ఈ చిత్రం తర్వాత మరిన్ని సినిమాలు ఈమె ఇప్పుడు చేస్తుండగా లేటెస్ట్ గా ఈ ఫ్రైడే రిలీజ్ లలో రెండు సినిమాలు ఈమెవి వస్తుండడం విశేషం. చాందిని అలాగే నటుడు అజయ్ ఘోష్ కాంబినేషన్ లో నటించిన చిత్రం మ్యూజిక్ షాప్ మూర్తి ఒకటి కాగా మరో చిత్రం దర్శకుడు దంతులూరి తెరకెక్కించిన చిత్రం పోలీస్ థ్రిల్లర్ డ్రామా యేవం కూడా రేపే రాబోతుంది. దీనితో ఈమె ఒకే రోజు రెండు సినిమాలు ఆమె నుంచి వస్తున్నాయి అని చెప్పాలి. ఇక ఈ సిని మాలు తర్వాత తెలుగులో సంతాన ప్రాప్తి రస్తు అనే సినిమా ఆమె చేస్తుంది.

## ఎన్‌సిఎగా అజిత్ దోవల్ తిరిగి నియామకం



**న్యూఢిల్లీ :** జాతీయ భద్రతా సలహాదారు(ఎన్‌సిఎ)గా అజిత్ దోవల్‌ను తిరిగి నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వరుసగా మూడోసారి డోభాల్‌ను ఎన్‌సిఎగా కేంద్రం నియమించింది. ఆయనకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుందని స్పష్టం చేసింది. ఇక ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శిగా విశ్రాంత ఐఎఎస్ అధికారి పికె మిశ్రను మళ్లీ నియమించారు. ఈ మేరకు మిశ్ర పునర్నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. వీరిద్దరి పదవీకాలం ప్రధాని పదవీకాలంతో సమానంగా ఉంటుందని లేదా తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది. ఇదే సమయంలో ప్రధానమంత్రి సలహాదారులుగా అమిత్ ఖరే, తరుణ్ కపూర్‌ను రెండేళ్ల కాలానికి కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ కార్యదర్శి హోదా వీరికి ఉంటుందని ఆదేశాల్లో పేర్కొంది. జూన్ 10 నుంచే వీరందరి నియామకం అమల్లోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు..

### యడియూరప్పపై అరెస్ట్ వారెంట్



**బెంగళూరు :** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యడియూరప్ప... ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనపై పోక్సో కేసు కూడా నమోదైంది. తాజాగా బెంగళూరు కోర్టు గురువారం ఆయనపై నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తులో ప్రభుత్వం జాప్యం చేస్తుందంటూ, నిందితుడిని అరెస్ట్ చేయాలంటూ బాధితురాలి సోదరుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఈ విషయంపై విచారణ జరిపిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే ఆయనను అరెస్టు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే సిఐడి దర్యాప్తు అధికారి ముందు హాజరుకావడానికి తనకు కొంత సమయం కావాలని యడియూరప్ప కోరారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా ఉన్న యడియూరప్ప ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఆయన తిరికి వచ్చిన తరువాత విచారణకు హాజరయ్య అవకాశాలు ఉన్నట్లు వర్గాలు తెలిపాయి. కాగా, ఈ కేసులో అవసరమైతే యడియూరప్పను అరెస్టు చేస్తామని గురువారం ఉదయం రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కేసు విచారణ నిమిత్తం సిఐడి అధికారులు సమన్లు జారీ చేశారు. ఇదిలా ఉండగా, 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను బిజెపి నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసుపై సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఆరోపణలు చేసిన బాధితురాలి తల్లి ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోయారు. అయితే, అంతకంటే ముందే బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను సిఐడి రికార్డ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసిన తర్వాత యడియూరప్ప వాయిస్ శాంపిల్లను కూడా అధికారులు సేకరించారు. కాగా.. ఈ ఆరోపణలను మాజీ సిఎం ఖండించారు. తనపై కేసు కొట్టేయాలని కోర్టును ఆశ్రయించారు.



## 22న జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

**న్యూఢిల్లీ :** జిఎస్‌టి కౌన్సిల్ 53 వ సమావేశం జూన్ 22న న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షత వహిస్తారు. దాదాపు ఎనిమిది నెలల విరామం తర్వాత తిరిగి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరగనున్నది. ఆన్‌లైన్ గేమింగ్ సెక్టర్‌పై 28 శాతం జిఎస్‌టి విధించిన విషయాన్ని అమలు చేయడంపై ఈ సమావేశంలో సమీక్ష జరుగుతుందని భావిస్తున్నారు. ఈ సమావేశ సమాచారాన్ని జిఎస్‌టి కౌన్సిల్ సచివాలయం ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టింది. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆర్థికమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులతో 2023 అక్టోబరు 7వ తేదీన జరిగింది. ఐతే తాజాగా మరో తొమ్మిది రోజుల్లో జరగనున్న 53వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశానికి ఇంకా ఎజెండా నిర్ణయించలేదు. నిర్ణయించిన తర్వాత ఎజెండాను రాష్ట్రాలకు సర్క్యులేట్ చేస్తారు. ఆన్‌లైన్ గేమింగ్, కేసినో, హార్స్ రేసింగ్‌లను కూడా జిఎస్‌టి పన్నుల పరిధిలోకి తీసుకురావాలని పేర్కొంటూ సవరణలను జిఎస్‌టి కౌన్సిల్ గడచిన జులై, ఆగస్టు సమావేశాల్లో ఆమోదించింది. దీనిని అమలుచేసే విషయంపై ఆరు నెలల తర్వాత సమీక్ష చేస్తామని ఆనాడే పేర్కొంది. ఐతే ఎన్నికల కారణంగా ఈ సమావేశం జరగలేదు. రేట్ రేషనలైజేషన్ సమస్య కూడా సమీక్షకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉండిపోయింది. ప్రస్తుతం జిఎస్‌టి వ్యవస్థలో జీరో, 5,12,18,28 శాతాలుగా ఐదు దశల్లో పన్నుల శ్లాబులు ఉన్నాయి. లగ్జరీ, దుర్గుణాలు ప్రోత్సహించే వ్యాపారాలపై 28 శాతం కంటే ఎక్కువగా సుంకం విధించాలనీ ఆనాడు భావించారు. ఐతే ఈ భారం తగ్గించాలని ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు కోరుతున్నాయి. వీటితోపాటు విదేశీ దిగుమతి మిశ్రమ పదార్థాలు ఉపయోగించే వస్త్రపరిశ్రమ, ఎరువుల తయారీలో ఇన్వెర్టెడ్ డ్యూటీ విధించే విషయం కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

## 45 మంది భారతీయుల మృతదేహాలు గుర్తింపు



**దుబాయ్/కువైట్ సిటీ :** కువైట్ దక్షిణ ప్రాంత నగరం మంగాఫ్‌లోని ఏడు అంతస్తుల భవంతిలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన 45 మంది భారతీయుల మృతదేహాలను స్థానిక అధికారులు గుర్తించారు. వీరితోపాటు మరో ముగ్గురు ఫిలిప్పైన్స్ జాతీయుల మృతదేహాలను కూడా గుర్తించారు. ఈ అగ్ని ప్రమాదంలో 49 మంది విదేశీ కార్మికులు మరణించగా, మరో 50 మంది తీవ్రంగా గా యపడ్డారు. ఈ భవంతిలో మొత్తం 196 మంది విదేశీ కార్మికులు నివాసం ఉంటున్నారు. వీరిలో ఎక్కువమంది భారతీయులే ఉన్నారు. మొత్తం 48 మృతదేహాలను గుర్తించారని మొదటి ఉపప్రధానమంత్రి, దేశీయ, రక్షణశాఖలమంత్రి షేక్ ఫహద్ అల్ యూసుఫ్ అల్ సభా చెప్పారని 'అరబ్ టైమ్స్' ఆంగ్ల పత్రిక తెలియజేసింది. మరో మృతదేహం ఎవరిదో తెలుసుకునే ప్రయత్నం కొనసాగుతోంది. ఈ ఘటనలో మరణించి గుర్తుపట్టలేకుండా పోయన మృతదేహాలకు అధికారులు డిఎన్ఎ పరీక్షల ద్వారా నిర్ధారణలు చేశారు. ఐతే భారత్ నుండి విదేశాంగశాఖ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ హుటాహుటిన బయలుదేరి కువైట్ చేరుకుని అక్కడి పరిస్థితిని సమీక్షించారు. భారతీయుల మృతదేహాలను తరలించేందుకు సంబంధించిన సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. గాయపడిన భారతీయ కార్మికులను పరామర్శించి వారికి కావాల్సిన సహాయం అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మృతదేహాలను సజావుగా, ఆటంకాలు లేకుండా తరలించేందుకు కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా అలీ అల్ యాహ్యాతో కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్ చర్చలు జరిపారు. కువైట్ మంత్రి ఆయనకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పా రు. గాయపడిన వారికి భారత ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని మంత్రి వర్ధన్ సింగ్ భరోసా ఇచ్చారు. ప్రమాదం జరగడాకి గల కారణాలు ఉన్న లోపాలు వంటి విషయాలపై వర్ధన్ సింగ్ వెంట పబ్లిక్ వర్క్స్, మునిసిపాటిలీ మంత్రి డా.నోరా అల్ మషాన్‌లు తనిఖీలు చేస్తున్నారు. కువైట్‌కు చెందిన వివిధ విభాగాల మంత్రులు కూడా ఈ తనిఖీ చర్యల్లో పాల్గొంటున్నారు.

## ఇటలీలో జి–7 సదస్సు ప్రారంభం

**బారీ :** ఇటలీలోని బారీలో జి–7 దేశాల మూడు రోజుల సదస్సు గురువారంనాడు ప్రారంభమైంది. ఇటలీ దక్షిణ ప్రాంతం పుగ్లియాలోని బోర్గో ఎగ్నాజియా లగ్జరీ రిజార్ట్‌లో జరుగుతున్న ఈ సదస్సులో అమెరికా, బ్రిటన్, జర్మనీ, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఉక్రేన్ లో యుద్ధం, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, రష్యాకు యూరప్ లో ఉన్న ఆస్తులను స్తంభింపజేసి వాటిని ఉక్రేన్‌కు యుద్ధ అవసరాలకు, పునర్నిర్మాణానికి ఇవ్వడం వంటి విషయాలపై చర్చించడం ఎజెండాగా తీసుకున్నారు. అగ్రదేశాల నాయకులందరూ పాల్గొంటున్నారు. వీరితోపాటు ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పాల్గొంటున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని కూడా ఇటలీ దేశ ప్రధానమంత్రి జార్జియో మెలొనీ ఈ సదస్సుకు ఆహ్వానించారు. వీరితోపాటు యూరోపియన్ యూనియన్ కౌన్సిన్, యూ రోపియన్ యూనియన్ కమిషన్ అధినేతలు కూడా ఈ చర్చల్లో పాల్గొంటున్నారు. మె లోనీ ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నారు. మోదీతో పాటు పది దేశాల నాయకులను ఈ సదస్సు కు ఆహ్వానించారు. అరబ్ ఎమిరేట్స్, ఆల్జీరియా, జోర్డాన్, టర్కీ దేశాధిపతులు కూడా సదస్సులో పాల్గొంటున్నారు. కాగా ఈజిప్టు, సౌదీ అరేబియా దేశ నాయకులు ఈ సదస్సుకు పిలిచినా గానీ గైరుహాజరయ్యారు.

## నీటి సరఫరాపై చేతులెత్తేసిన హిమాచల్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ :** ఢిల్లీకి త్రాగు నీటి సరఫరా చేసే విషయంపై హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. తమ వద్ద మిగులు జలాలు లేవని, ఢిల్లీకి త్రాగునీరు సరఫరా చేయలేమనీ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు గురువారంనాడు తెలిజేసింది. దీంతో అప్పర్ యమునా రివర్ బోర్డ్ (యువైఆర్‌బి) ను ఆశ్రయించాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సలహా ఇచ్చింది. మానవతా దృక్పథం ప్రాతిపదికపై ఢిల్లీ నగరానికి త్రాగునీరు సరఫరా చేయాలని కోరుతూ ఒక దరఖాస్తు యువైఆర్‌బికి సాయంత్రం ఐదు లోపు సమర్పించాలని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర, జస్టిస్ ప్రసన్న బి.వరళేలతో కూడిన వేసవికాల ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి సలహా ఇచ్చింది. తమ వద్ద 136 క్యుసెక్కుల మిగులు జలాలు లేవనీ, అందువల్ల తొలుత తాము చేసిన ప్రకటనను వెనక్కు తీసుకుంటున్నామనీ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. యమునా జలాలను రెండు రాష్ట్రాల మధ్య వాటాలు వేసి పంపిణీ చేయడం అత్యంత సంక్లిష్టమైన విషయమనీ, ఈ సమస్యను పరిష్కరించడానికి సుప్రీంకోర్టు వద్ద తగినంత సాంకేతిక నైపుణ్యం లేదనీ అందువల్ల ఈ విషయంపై యువైఆర్‌బిని ఆశ్రయించాలని ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి సలహా ఇచ్చింది. 1994లో సంబంధిత పక్షాలమధ్య పరిష్కారానికి నెలకొల్పిన ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తూ చేసుకున్న అవగాహనా పత్రానికి అనుగుణంగా ఆ విభాగానికే ఈ సమస్యను వదిలిపెడుతున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

## అరుణాచల్ సిఎంగా పెమా ఖండూ ప్రమాణం

### వరుసగా మూడోసారి బాధ్యతలు



**ఈటానగర్ :** ఈశాన్య రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్‌లో బిజెపి సర్కార్ మరోసారి ఏర్పాటైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పెమా ఖండూ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కెటి పర్నాయక్ గురువారం ఖండూ చేత ప్రమాణం చేయించారు. రాజధాని ఈటానగర్‌లోని టికె స్టేట్ కన్వెన్షన్ సెంటర్ జరిగిన ఆ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు జెపి నడ్డా, కిరణ్ రిజిజు, అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమంగ్ హాజరయ్యారు. మరో 11 మంది ఎంఎల్‌ఎలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో డిప్యూటీ సిఎం చౌనా మెయిన్, అసెంబ్లీ మాజీ స్పీకర్ పిడి సోనా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బియూరామ్ వాఘ్, దసంగులు పుల్ ఉన్నారు. మంత్రివర్గంలో దసంగులు పుల్ ఒక్కరే మహిళా మంత్రి. 8 మంది కొత్త వారు. కాగా మంత్రులుగా శాఖలను కేటాయించనున్నారు. అనంతరం మంత్రి వర్గ సమావేశం జరగనుంది. ఇదిలా ఉండగా, అరుణాచల్ ప్రదేశ్ దివంగత మాజీ సిఎం దోర్జీ ఖండూ కుమారుడే పెమా ఖండూ. ఆయన 2000 సంవత్సరంలో హస్తం పార్టీలో చేరారు. 2011లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దోర్జీ ఖండూ మరణం తర్వాత పెమా రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించారు. తండ్రి నియోజకవర్గమైన ముక్తోలో జరిగిన ఉపఎన్నికల్లో పెమా ఖండూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తండ్రి మరణం తర్వాత రాజకీయాల్లో పెమా తనదైన ముద్ర వేశారు. నబమ్ తుకి కేబినెట్‌లో(కాంగ్రెస్)లో పెమా ఖండూ మంత్రిగా ఉన్నారు. 2016లో అరుణాచల్‌లో రాజ్యాంగ సంక్షోభం తలెత్తడం వల్ల రాష్ట్రపతి పాలన విధించారు. రాష్ట్రపతి పాలనను ఎత్తివేశాక బిజెపి మద్దతుతో ఏర్పాటైన కలిఖో పుల్ సర్కారులో పెమా మంత్రిగా ఉన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తుకి ప్రభుత్వాన్ని పునరుద్ధరించింది. కానీ తుకి రాజీనామాతో 2016 జులైలో పెమా ఖండూ తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నాటకీయ పరిస్థితుల్లో పిపిఎలో చేరిన ఆయన అంతర్గత అసమ్మతి కారణంగా పార్టీలో సస్పెండ అయ్యారు. తర్వాత పలువురు ఎమ్మెల్యేలతో కలిసి బిజెపిలో చేరి సిఎం సీటును కాపాడుకున్నారు. 2019లో మళ్లీ ముక్తో నుంచి గెలిచి, సులభంగానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మరోసారి గెలిచి ముచ్చటగా మూడోసారి సీఎం బాధ్యతలు చేపట్టారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సునేత్ర నామినేషన్



**ముంబయి :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ గురువారం రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బారామతి లోక్‌సభ స్థానం నుంచి సునేత్ర పవార్ బరిలో దిగారు. అయితే ఎన్‌సిపి అభ్యర్థి, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సులే చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో సునేత్ర.. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జూన్ 25వ తేదీన రాజ్యసభ ఉప ఎన్నిక జరగనుంది. అయితే ఈ రాజ్యసభ సీటును పలువురు ఆశించారని... అందులో తాను కూడా ఉన్నానని ఈ సందర్భంగా మహారాష్ట్ర మంత్రి చగన్ భుజ్‌బల్ వెల్లడించారు. కానీ సునేత్ర పవార్‌ను ఈ ఉప ఎన్నికలో బరిలో నిలపాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని తెలిపారు. మరోవైపు సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపి.. మోదీ కేబినెట్‌లో ఆమెకు మంత్రి పదవి కేటాయించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పుణే శాఖ ఇటీవల తీర్మానం చేసింది. ఆ తీర్మానానికి సంబంధించిన లేఖను ఎన్‌సిపి అధ్యక్షుడు, సునేత్రి పవార్ భర్త అజిత్ పవార్‌కు పంపారు. మోదీ కేబినెట్‌లో సునేత్ర పవార్‌కు సహాయ మంత్రి కేటాయిస్తే.. పార్టీకి మరింత బలోపేతమవుతుందని పుణే శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. ఇంకోవైపు ప్రధాని మోదీ తన కేబినెట్‌లోకి అజిత్ పవార్‌కు సహాయ మంత్రి పదవి కేటాయించాలని నిర్ణయించారు. కానీ ఈ నిర్ణయాన్ని ఆయన సున్నితంగా తిరస్కరించారు. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహారాష్ట్రంలో బిజెపితో కలిసి ఎన్‌సిపి బరిలో నిలిచింది. అందులో భాగంగా నాలుగు స్థానాల్లో ఎన్‌సిపి పోటీ చేసింది. అయితే ఒక్క స్థానంలోనే మాత్రమే ఆ పార్టీ అభ్యర్థి గెలుపొందారు.